ఆపస్తంబీయ పంచదశ

సంస్కార చిన్తామణిః

ప్రథమభాగః

గృహ్య ప్రయోగాత్మక పంచదశ సంస్కార క్రియా వివరణ సహితము

పరమ పూజ్య గురుదేవులు, వేదమూర్తులైన బ్రహ్మశ్రీ

రావూరి లక్ష్మీనారాయణ అవధాని గారి

కృపాలబ్ధమైన పంచదశ సంస్కారముల పాఠమునకు

పూజ్య గురుదేవులు, వేదమూర్తులైన బ్రహ్మశ్రీ

కళా సత్యనారాయణశర్మావధాని గారి

క్రియా వివరణ సహితముగా

బుధజన విధేయుడు వేదమూర్తులైన బ్రహ్మశ్రీ

ద్విభాష్యం వెంకటేశ్వర్లు గారి కుమారుడు

సుబ్రహ్మణ్య శాస్త్రిచే సంకలనము చేయబడి


సోదరుల సహకారముతో శ్రీలక్ష్మీగణపతిప్రింటింగ్ ప్రెస్,

కొవ్వూరు నందు ముద్రింపించి ప్రకటింపబడియె.

శ్రీ విరోధినామ సంవత్సర మాఘ పూర్ణిమ.

ప్రథమ ముద్రణము 1999 - ప్రతులు 2000
ద్వితీయ ముద్రణము 2006 - ప్రతులు 3000
తృతీయ ముద్రణము 2010 - ప్రతులు 3000

ప్రకాశకులు :
ద్విభాష్యం సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులు



డి.టి.పి. :
ద్విభాష్యం కుమార సుబ్రహ్మణ్య శర్మ

మూల్యము :
రూ. 220/-

వి.పి.పి. పద్ధతి లేదు.

పుస్తకములకు

గ్రంథములు కావలసిన వారు గ్రంథ మూల్యము మరియు పోస్టేజి లేక కొరియర్ ఛార్జీలతో కలపి మనియార్డర్ ద్వారా క్రింది చిరునామాకు మీ పేరు, తండ్రి పేరు, ఇంటి నెంబరు, వీధి, గ్రామము, జిల్లా పిన్‌కోడ్, మీ ఫోన్ నెంబరు వగైరాలతో వివరముగా పంపవలెను.

గ్రంథములు కావలసినవారు ఈక్రింది చిరునామాలో సంప్రదించండి :
సెల్ : 92474 13912, 92960 58090,
ఫోన్ : 08869 - 250 529, 250528,
ద్విభాష్యం సోదరులు
[illegible] 8-1-104 & 105,
[illegible] 533 450. (తూ॥గో॥జిల్లా, ఆంధ్ర)

ఓం నమశ్శివాయ ॥

వాగర్థావివ సంపృక్తౌ వాగర్థః ప్రతిపత్తయే ।
జగతః పితరౌ వన్దే పార్వతీ పరమేశ్వరౌ ॥

నమస్సుమాంజలి

మహనీయులైన యాజ్ఞికవిద్వద్వరేణ్యులకు మరియూ ఉపాధ్యాయులకు మీద్విభాష్యం సుబ్రహ్మణ్య సోదరుల నమస్సుమాంజలి.

అయ్యా! మాచేప్రచురింపబడిన 1) సంస్కార చిన్తామణిః ప్రథమభాగమ్ 2) తైత్తిరీయ పంచకాఠకః పంచోపనిషదః, 3) భవిష్యోత్తర పురాణోక్త సూర్యనమస్కారకల్పః, 4) వాయుపురాణోక్త శ్రీలక్షవర్త్రీవ్రతకల్పః, 5) ఆర్షవివాహ వైభవమ్, 6) సంస్కార చిన్తామణిః ద్వితీయభాగమ్, అనుగ్రంథములను మీరందరూ విశేషముగా ఆదరించుచున్నారు.

ముఖ్యముగా మాగ్రంథములను ఆందరించుచున్న వైదికసోదరుల అభిమానము, స్మార్తపాఠశాలల ఉపాధ్యాయులు, పుస్తకవిక్రేతలు మాకిచ్చుప్రోత్సాహముమరువలేనిది. వారికి మా కృతజ్ఞతాపూర్వక ప్రత్యేక ధన్యవాదములు.

మామిత్రులు, శ్రేయోభిలాషులైన వైదిక సోదరులు, చిరంజీవులు స్మార్తము నేర్చుకొను విద్యార్థుల సౌలభ్యముకొరకు ఈముద్రణలో క్రియావివరణ మరింత విపులముగా వ్రాసియున్నాము. అగ్నిముఖము, వపనకర్మలు, పాహిత్రయోదశ హోమములు వగైరాలు ఆయా సందర్భములలో అవసరమును బట్టి మరల మరల ఇచ్చియున్నాము.

ప్రతీమానవుడూ జీవితకాలములో తప్పక ఆచరించవలసిన కర్మలు 16. మరి ఈ షోడశకర్మలు అనగా ....

శ్లో॥ గర్భాధానం పుంసవనం సీమంతోన్నయనం తథా।
జాత నామాఽన్న చౌలాని మౌంజీ వ్రతచతుష్టయమ్।
గోదానాఖ్యం స్నాతకంచ వివాహం పైతృమేధికమ్।
షోడశైతాని కర్మాణి సమంత్రం కారయేత్తతః॥

తల్లిగర్భమునప్రవేశించినది(గర్భాధానము) మొదలు వివాహము వరకు జన్మించినప్రతిమానవునకూ వారి జీవితకాలములో జరుగు శుభకరమైన సంస్కారములు 15. (16. పితృకార్యము ఉత్తరక్రియలు)

మరి శుభకరమైన సంస్కారములు 15 ఏమిటనగా...

1. ధర్మపద్ధతిలో సంతానము పొందుటకు చేయు కర్మయే **గర్భాధానము.**
2. గర్భవతియైన స్త్రీకిమగసంతానముకలుగుటకు చేయుకర్మయే **పుంసువనము.**
3. గర్భవతియైనభార్యకుపాపిటనువిగదువ్వుకర్మయే **సీమంతోన్నయనము.**
4. శిశువు జన్మించగనేచేయు మొట్టమొదటికర్మయే **జాతకర్మ.**
5. శిశువునకు పేరుపెట్టుట అను కర్మయే **నామకరణము.**
6. శిశువునకు అన్నము ముట్టించుకర్మయే **అన్నప్రాశనము.**
7. శిశువుకు పుట్టుజుత్తు తీయుకర్మయే **చౌలకర్మ.**
8. ద్విజత్వ సిద్ధికొరకు చేయు కర్మయే **ఉపనయనము.**
9. ప్రజాపతిదేవతాక మంత్రాధ్యయనమునకై చేయుకర్మయే **ప్రాజాపత్యవ్రతము.**
10. సోమదేవతాక మంత్రాధ్యయనమునకై చేయుకర్మయే **సౌమ్యవ్రతము.**
11. అగ్నిదేవతాక మంత్రాధ్యయనమునకై చేయు కర్మయే **ఆగ్నేయ వ్రతము.**
12. విశ్వేదేవదేవతాక మంత్రాధ్యయనమునకైచేయు కర్మయే **వైశ్వదేవవ్రతము.**
13. వేదాధ్యయనముపూర్తిఅయిన పిమ్మట చేయుకర్మయే **గోదానవ్రతము.**
14. బ్రహ్మచారి గృహస్థాశ్రమముస్వీకరించుకర్మయే **స్నాతక వ్రతము.**
15. అగ్నిసాక్షిగా వధువుహస్తమును గ్రహించుకర్మయే **పాణిగ్రహణము.**

మా పరమపూజ్యగురుదేవులు వేదమూర్తులైన బ్రహ్మశ్రీ **రావూరి లక్ష్మీనారాయణ అవధానులు**గారి కృపాలబ్ధమై, విద్వాంసులచేతనూ, వైదికాభిమానుల చేతనూ విశేషముగా ఆదరింపబడుచున్న **శ్రీమదాపస్తమ్బీయ పంచదశ సంస్కార చిన్తామణిః** ప్రథమభాగము అను గ్రంథరాజమును పరమపూజ్యగురుదేవులు వేదమూర్తులైన బ్రహ్మశ్రీ **ఈలా సత్యనారాయణశర్మ**గారి అనుగ్రహలబ్ధమైన క్రియావివరణను మరింత విపులీకరించి, సుస్వరముగాముద్రించి, తమకు

సవినయముగా సమర్పించుచున్నాము. పూజ్యగురుదేవులకు అనేక శతసహస్ర నమోవాకములు .

శ్రీలక్ష్మీగణపతి ప్రింటింగ్‌ప్రెస్ అధినేతలు కొవ్వూరువాస్తవ్యులు శ్రీ మన్యం వీరభద్రరావుగార్కి మాప్రత్యేక కృతజ్ఞతాపూర్వక ధన్యవాదములు.

డి.టి.పి నందుఎంతో శ్రమకు ఓర్చి, మేమే స్వయముగాడి.టి.పి చేసి సాధ్యమైనంతవరకూ తప్పులను సరిచేయుట జరిగినది. ఐనప్పటికీ ఇంకా ఏమైనా స్వరదోషములు, అక్షర మార్పులు, చేర్పులుఉన్నచో మాకు తెలియపరచిన చో వచ్చే ముద్రణయందు చేర్చగలవారము.


పేపరుఖరీదు, ప్రింటింగ్‌ఖర్చులువగైరాలు పెరినప్పటికీ పేపరువిషయము లోగాని, ప్రింటింగ్ విషయములోకాని రాజీపడకుండా ముద్రించినందున మూల్యము పెంచుట తప్పలేదు. సోదరులు సహకరించ ప్రార్థన.

మీ

ద్విభాష్యం సుబ్రహ్మణ్య సోదరులు



పూజ్య గురుదేవులు శ్రీ మేడిచర్ల పాపావధానులు వారితో
ద్విభాష్యం సుబ్రహ్మణ్య శాస్త్రి, సుబ్రహ్మణ్యశర్మ సోదరులు



విషయ సూచిక

సామగ్రి జాబితా

అన్ని కర్మలయందును కావలసిన ముఖ్యసామగ్రి

1) పసుపు, 2) కుంకుమ, 3) తమలపాకులు, 4) పోకచెక్కలు, 5) అగరవత్తులు, 6) హారతికర్పూరము, 7) గంధము, 8) పండ్లు, 9) బెల్లము, 10) బియ్యము, 11) కొబ్బరిబొండములు, 12) దూర్వలు,13) పీటలమీదకు తువ్వాలు, 14) విడిరూపాయలు, 15) మామిడికొమ్మలు, 16) దీపారాధన సామగ్రి, 17) అగ్గిపెట్టె, 18) ఉద్ధరిణి, 19) పంచపాత్ర, 20) హరివేణము, 21) పెళ్ళిపీట-పీటలు, 22) పళ్ళెములు 23) చెంబులు, 24) నీళ్ళబిందె. ఇవి ప్రతికార్యక్రమమునకు సాధారణముగా కావలసిన ముఖ్యసామగ్రి.

-: ఋతుసంధానమునకు సామగ్రి :-

1) మట్టి లేక ఇసుక, 2) బియ్యపుపిండి, 3) నెయ్యి, 4) సమిధలు, 5) బర్హిస్సు, 6) ఆసాదనకుపాత్రలు-3, 7) దంపతులకు నూతనవస్త్రములు మరియు ముఖ్యసామగ్రి.

-: గర్భాధానమునకు సామగ్రి :-

1) అంచుగలతెల్లచీర, 2) తెల్లనిరవిక, 3) తెల్లనిపంచె, 4) కండువా, 5) కర్జూరపు కాయలు మరియు ముఖ్యసామగ్రి.

-: పుంసువనమునకు సామగ్రి :-

1) ఖల్వము, 2) పొత్తరము, 3) చిగుళ్ళతో కూడిన మర్రిపళ్ళ గుత్తి,4) వడపోతకు వస్త్రము, 5) ఆసాదనకుపాత్రలు-3) 6) సమిధలు, 7) నెయ్యి,8) బియ్యపుపిండి, 9) మట్టిలేకఇసుక, 10) బర్హిస్సు మరియు ముఖ్యసామాగ్రి.

-: సీమన్తమునకు సామగ్రి :-

1) బ్రహ్మమేడికాయలగుత్తి, 2) దారపుబంతి, 3) యేదుపందిముల్లు,4) బియ్యపుపిండి, 5) ఆవునెయ్యి, 6) సమిధలు, 7) ఇసుకలేకమట్టి, 8) బరిహస్సు కట్టలు-3, 9) మొలకవెత్తినవడ్లు (ధాన్యం), 10)ఆసాదనమునకు

పాత్రలు మరియు ముఖ్యసామగ్రి.

-: అనుపనీత ప్రాయశ్చిత్తమునకు సామగ్రి :-

1) బియ్యపుపిండి,2) నెయ్యి, 3) సమిధలు, 4) బరిహస్సు, 5) ఆసాదనకు పాత్రలు, 6) ఇసుక లేక మట్టి మరియు ముఖ్యసామగ్రి.

-: అన్నప్రాశనకు సామగ్రి :-

1) పెరుగు, 2) తేనె, 3) నెయ్యి, 4) క్షీరాన్నము లేక అన్నము (కంకణము) 5) జీవికా పరీక్షకు వస్తువులు (పుస్తకము, కలము, కత్తి, బంగారము, విడిరూపాయలు వగైరా) మరియు ముఖ్యసామగ్రి.

-: చౌలమునకు సామగ్రి :-

1) బరిహస్సు కట్టలు, 2) మేడికాయల గుత్తి, 3) ఎద్దు పేడతో చేసిన రెండు పాత్రలు, 4) ఏదుపందిముల్లు, 5) కంకణము, 6) ధాన్యము, 7) కత్తి, 8) పాత్రలతో వేడి నీళ్ళు, 9) చన్నీళ్ళు, 10) సమిధలు, 11) బియ్యపుపిండి,12) ఇసుక లేక మట్టి, 13) నెయ్యి మరియు ముఖ్యసామగ్రి.

-: అంకురారోపణకు సామగ్రి :-

1) కంకణము, 2) ఆవుపాలు, 3) అన్నిరకముల ధాన్యములు, 4) కంచుపాత్ర, 5)పాలికలు, 6) పుట్టమట్టి, 7) వ్యంజనము (పెసరపప్పు, అప్పడములు, ఒడియములు, దుంపకూర మరియు కాయగూర) 8) దారపు రీలు మరియు ముఖ్యసామగ్రి.

-: ఉపనయనమునకు సామగ్రి :-

1) జీలకర్రబెల్లము నూరినముద్ద, 2) కృష్ణాజినము, 3) ముంజ (దర్భ) త్రాడు 4)యజ్ఞోపవీతము, 5) కంకణము, 6) సమిధలు, 7) కూర్చ, 8) రాయి, 9) పసుపులోముంచి ఆరవేసినబట్టలు (వటువునకు), 10) బ్రహ్మోపదేశమునకు పంచెలచాపు, 11) గాయత్రీఉపదేశముకు పంచెలచాపు, 12) పీటలమీదకండువా (నాందీబ్రాహ్మణసమారాధనకు ప్రత్యేకవంట, నాందీముఖమునందు బ్రాహ్మణులకిచ్చుబట్టలు, దక్షిణలు), 13) మోదుగ దండము, 14)

బరిహస్సు, 15) బియ్యపుపిండి,16) ఇసుకలేకమట్టి, 17) భిక్షకు వెండిగిన్నె, 18) దక్షిణ, 19) బంగారు పలకల ఉంగరము, 20) అరిసెలు, చక్కిలములు, అప్పడములు. మరియు ముఖ్యసామగ్రి.

పాలాశకర్మకు సామగ్రి

1) వస్త్రములు, 2) మూడురెమ్మలుగల మోదుగకొమ్మ, హోమసామగ్రి, నివేదనకు బూరెలు, పులగము, కుశలాన్నము. మరియు ముఖ్యసామగ్రి.

-: స్నాతకమునకు సామగ్రి :-

1) పూలదండలు, 2) వస్త్రములు, 3) మణులు, 4) నలుగుపిండి, 5) తుంగచాప, 6) మోదుగసమిధ, 7) సమిధలు, 8) బరిహస్సు, 9) మేడిపుల్ల, 10) ఎద్దుపేడ, 11) కంకణము, 12) ఉదక పాత్రలు-2, 13) కత్తి, 14) ధాన్యం, 15) చిల్లర,16) కాటుక, 17) గొడుగు, 18) అద్దము, 19) చేతికర్ర, 20) చెప్పులజత,21) బరిహస్సుచే చుట్టబడిన చెవిపోగులు, 22) ఉదకపాత్రలు (వేడినీళ్ళు, చన్నీళ్ళు-2), 23) బియ్యపుపిండి, 24) కాశీప్రయాణములో వరునకుఇచ్చుబట్టలు (ఆడపెళ్లివారుఇచ్చేవి), 25) కాశీప్రయాణములో బావమరిదికి ఇచ్చేబట్టలు (మగపెళ్ళివారుఇచ్చేవి) మరియు ముఖ్యసామగ్రి.

-: ఆడపెళ్ళివారికి పాణిగ్రహణమునకు సామగ్రి :-

ఎదురుసన్నాహముకు 1) పసుపు, 2) కుంకుమ, 3) తమలపాకులు, 4) పోకచెక్కలు, 5) మంచిగంధము, 6) అరటిపండ్ల గెల, 7) విడిపూవులు, 8) సెంటు, 9) పన్నీరు, 10) శుభలేఖ, 11) పూలదండ లేక చమికీదండ (పెండ్లికుమారునికి), 12) పానకంబిందెలు-2, 13) గ్లాసు-1, 14) పెండ్లి కుమారునికి ఇచ్చేబట్టలు,15) వియ్యంకులదంపతులకు ఇచ్చేబట్టలు, 16) పాలికలు-6, 17) ప్రమిదలు-6,

విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంజిల్లాలలో ఎదురుసన్నాహముకు బదులుగా తోటసంబరముఅని చేయుదురు. అందుకు 1) బుక్కా 2) భర్గుండ, 3) పటికిబెల్లం, 4) కర్పూరం పేర్లు(చిన్న కర్పూరపు దండలు.)కూడాకావలెను.

లగ్నమునకు సామగ్రి 1) కంకణము, 2) ఆవుపాలు, 3) అన్నిరకముల ధాన్యములు, 4) కంచుపాత్ర, 5) పుట్టమట్టి, 6) వ్యంజనము, 7) దారపురీలు 8) కట్టులేనివెదురుపేళ్ళబుట్ట, 9) కాళ్ళుకడుగుపళ్ళెము, 10) చెంబు, 11) గుమ్మిడి పండు,12) గంధంచెక్క, 13) పెండ్లికుమారునికిఇచ్చు బంగారుఉంగరము, 14) వెండిజందెము, 15) యజ్ఞోపవీతము, 16) తెరకు పంచెలచాపు17) జీలకర్రబెల్లంనూరినముద్ద, 18) దుక్కి (కాడి),19)కొబ్బరికురిడీచిప్పలు-2, 20) కర్జూరపుకాయలు, 21) దర్భేణ్వము, 22) బరిహస్సు, 23) మట్టెలు, 24) మంగళసూత్రము, 25) పాలు, 26) పెరుగు, 27) తేనె, 28) బియ్యపు పిండితోచేసినజ్యోతులు, 29) తలంబ్రాలుబియ్యము,30) మధు పర్కములు, 31) పేలాలు,32) సన్నికల్లు, 33) స్థాలీపాకముగిన్నె, 34) సదస్యములోవరునకు ఇచ్చుబట్టలు,35) నాకబలిలోవరునకుఇచ్చు (పట్టు) బట్టలు, 36) అలకపాన్పుపై దుప్పటి, 37) ఉయ్యాలచీర,38) బొమ్మ, 39) వడికట్టుచీర (సామగ్రి: బియ్యము 5తవ్వలు, కందదుంప, చిన్నగిన్నె, 40) పీటలమీదకు కండువాలు-2, 41) అప్పగింత బట్టలు (వరునికుటుంబ మువారికి ఇచ్చేవి), 42) వరిపిండి, 43) సమిధలు, 44)ఇసుకలేక మట్టి, 45) బరిహస్సు, 46)పేలాలు, 47) చేద, తాడు,48) పాకెన్నబూరెలపళ్ళెము, 49)చతుర్థతగువ, 50) అలంకార సామాగ్రితో విడిదిలో మంగళ స్నానమునకు ఇచ్చుపళ్ళెము, 51) నాకబలివద్దకు ముంత సామగ్రి-33 (ప్రమిదలు దీపారాధనకు), 52) పురోహితునకుకట్నం (పంచెల చాపు, చీర, జాకట్టు, దక్షిణ) 53) పూజలకు బియ్యము, 54) పాలికలు (మట్టి మూకుళ్ళు)-6, ప్రమిదలు-6. మరియు ముఖ్యసామగ్రి.

విశాఖప్రాంతంలో పెండ్లి కుమార్తెకు అలంకారము వస్తువు పెట్టినప్పుడు వస్తువుపెట్టినవార్కి (అత్తగారికి) చీర,జాకెట్టు.

-: మగపెళ్ళివారికి పాణిగ్రహమునకు సామగ్రి :-

1) ముఖ్యసామగ్రి, 2) తెరకు పంచెలచాపు, 3) పెండ్లికుమార్తె మేనమామకు ఇచ్చేబట్టలు (బుట్ట తీసుకువచ్చినప్పుడు), 4) కొబ్బరికురిడీ చిప్పలు- 2,

5) మంగళ సూత్రము-1, 6) చుట్లు-2, 7) నానుకోదు పూస-1, 8) నల్లపూసల దండ,9) తలంబ్రాల బియ్యము, 10) కర్పూరపు దండలు, 11) పూలదండలు, 12) జీలకర్రబెల్లం నూరినముద్ద, 13) మిరియాలు, 14) పెండ్లికుమార్తెతల్లికి కంథలోఇచ్చు చీర,రవికె, 15) లాజహోమములో బావమరిదికి ఇచ్చుబట్టలు, 16) పీటలమీదకు కండువాలు-2, 17) బ్రహ్మకట్నము (పురోహితునకు పంచెలచాపు, చీర,జాకెట్టు, దక్షిణ), 18) నాకబలివద్ద పెళ్ళికుమార్తెకుఇచ్చు పట్టుచీర, రవిక, బంగారువస్తువులు, 19) సదస్యములో పెండ్లికుమార్తెకుఇచ్చు చీర,జాకట్టు. 20) దంపతీ తాంబూలములకు కొబ్బరి బొండములు (మిథున విడియములు).

<u>మగపెళ్ళివారు ఈక్రిందివిధముగా కట్నములుఇచ్చుట ఆచారము.</u>

1) స్నాతకములో మంగలికి కత్తెరకట్నము, 2) ఎదురుసన్నాహంలో శుభలేఖచదివినవారికి కట్నము, 3) పానకముకావిడ తెచ్చినవార్కి కట్నము, 4) పెండ్లికుమార్తెమేనమామకు గంపకట్నము (బట్టలు), 5) పెండ్లికుమారుని బావమరిదికి లాజహోమకట్నము (బట్టలు), 6) మరదలుమాడకట్నము (పెండ్లి కుమార్తెను దాచినందుకు బావగార్కి), 7) ఫలహారపుసామాన్లు తెచ్చిన బ్రాహ్మణునకుకట్నము, 8) విడిది కట్నము (విడిదిచేసిన ఇంటివారికి), 9) స్నాతకములో వరునిబావమరిదికి కట్నము(బట్టలు), 10) మంగళవాయిద్యములవారికి చాకలి, మంగలివారికి కట్నము, సంభావనలు.

-: <u>అక్షరస్వీకారముకు సామగ్రి</u> :-

1) పలకలు, 2) బలపములు, 3) పుస్తకములు, 4) పప్పు,బెల్లము, అటుకులు కలిసిన మిశ్రమము మరియు <u>ముఖ్యసామగ్రి</u>.

-: <u>దత్తతస్వీకారముకు సామగ్రి</u> :-

1) శిశువుకునూతనవస్త్రములు, 2) దాతలకుమరియు ప్రతిగ్రహీతలకు నూతనవస్త్రములు, 3) శిశువుకు దాతలు మరియుప్రతిగ్రహీతలు ఇచ్చు బంగారు వస్తువులు,4) బియ్యపుపిండి,5) సమిధలు,6) ఆవునెయ్యి, మరియు<u>ముఖ్యసామగ్రి</u>.





<u>ఆపస్తంబీయ పంచదశ</u>

సంస్కార చిన్తామణిః

<u>శుభారమ్భమ్</u> ప్రథమభాగః

అన్ని శుభకర్మలయందూ ప్రారంభమున యజమానులు ఫల, దక్షిణ, తాంబూలములు చేతపుచ్చుకొని క్రిందిఅనువాకమును పఠించిన పిమ్మట ఆసనములపై కూర్చుండవలెను...

ఓం శ్రీగురుభ్యోనమః హరిఃఓం

మమాగ్నేవర్చో విహవేష్వస్తు వయన్త్వేన్ధానా స్తనువం పుషేమ । మహ్యంనమన్తాం ప్రదిశశ్చతస్ర స్త్వయాఽధ్యక్షేణ పృతనాజయేమ । మమ దేవా విహవేసన్తు సర్వఇన్ద్రావన్తో మరుతో విష్ణురగ్నిః । మమాన్తరిక్ష మురు

గోపమస్తు మహ్యంవాతః పవతాంకామే అస్మిన్న్ । మయి దేవాద్రవిణ మాయజన్తాం మయ్యా శీరస్తు మయి దేవహూతిః । దైవ్యా హోతారా వని షన్త పూర్వేరిష్టాస్స్యామ తనువా సువీరాః । మహ్యంయజన్తు మమయాని హవ్యాఽఽకూతిస్సత్యా మనసోమే అస్తు । ఏనోమానిగాం కతమచ్చనాహం విశ్వే దేవాసో అధివోచతా మే । దేవీష్షడుర్వీ రురుణః కృణోత విశ్వేదేవాస ఇహవీరయధ్వమ్ । మాహాస్మహి ప్రజయా మాతనూభిర్మా రథామ ద్విషతే సోమరాజన్న్ । అగ్నిర్మన్యుం ప్రతినుదన్పురాస్తా దదబ్ధో గోపాః పరిపాహి నస్త్వమ్ । ప్రత్యఞ్చోయన్తు నిగుతః పునస్తే ఽమైషాం చిత్తం ప్రబుధావి నేశత్ । ధాతాధాతౄణాం భువనస్య యస్పతిర్దేవగ్ం సవితార మభిమాతి షాహమ్ । ఇమం యజ్ఞమశ్వినోభా బృహస్పతిర్ దేవాఃపాస్తు యజమానం న్యర్థాత్ । ఉరువ్యచానో మహిషశ్శర్మయగ్ం సదస్మిన్ హవే పురుహూతః పురుక్షు । సనఃప్రజాయై హర్యశ్వ మృడయేన్ద్ర మానోరీరిషో మాపరాదాః । యేన స్సపత్నా అపతే భవన్త్విన్ద్రాగ్నిభ్యా మవబాధా మహేతాన్ । వసవో రుద్రా ఆదిత్యా ఉపరి స్పృశం మోగ్రం చేత్తారమధిరాజమక్రన్న్ । అర్వాఞ్చ మిన్ద్ర మముతో హవామహే యోగోజిద్ధన జిదశ్వజిద్యః । ఇమంనోయజ్ఞం విహవే జుషస్వాస్య కుర్మో హరివో మేదినన్త్వా ॥

ఓం దేవీంవాచమజనయన్త దేవాస్తాం విశ్వరూపాః పశవో వదన్తి ।
సానోమన్ద్రేష మూర్జం దుహానా ధేనుర్వా గస్మానుపసుష్టుతైతు॥

యజమానులు కూర్చున్నతరువాత సభాసదులు క్రిందివాక్యము పలికి యజమానుల శిరస్సులపై అక్షతలు వేయవలెను.

అయంముహూర్త స్సుముహూర్తోఽస్తు ॥

క్రింది మంత్ర, శ్లోకములను పఠించిన పిమ్మట యజమానులు చేతనున్న ఫల దక్షిణ తాంబూలములు బ్రహ్మగారికి ఈయవలెను.

యాఃఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చ పుష్పిణీః ।
బృహస్పతి ప్రసూతా స్తానో ముఞ్చన్త్వగ్ం హసః ॥

శ్లో ॥ ఫలం మనోరథ ఫలం పుత్రపౌత్ర ప్రవర్ధనమ్ ।
యస్మా త్తస్మా చ్ఛివం మేస్యాదత శ్శాంతిం ప్రయచ్ఛమే ॥

బ్రహ్మగారు : ఫలదాన కల్పోక్త సమ్పూర్ణ సకల ఫలావాప్తిరస్తు ॥

యజమానులు సభకు నమస్కరించి క్రింది నామమంత్రములు చెప్పుచూ ఆచమనము చేయవలెను.

శ్రీమహాగణాధిపతయేనమః । సభాయైనమః । ఆచమ్య ॥

ఓం కేశవాయస్వాహా । ఓం నారాయణాయ స్వాహా । ఓం మాధవాయ స్వాహా । ఓం గోవిందాయనమః । విష్ణో, మధుసూదన, త్రివిక్రమ, వామన, శ్రీధర, హృషీకేశ, పద్మనాభ, దామోదర, సంకర్షణ, వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, పురుషోత్తమ, అధోక్షజ, నారసింహ, అచ్యుత, జనార్దన, ఉపేన్ద్ర, హరే, శ్రీకృష్ణాయనమః ॥

తరువాత పుష్పాక్షతలు పసుపుతోచేసినగణపతిపైవేసి నమస్కరించి, దిగువ శ్లోకములు చదువవలెను.



ఏకార్యమైననూ నిర్విఘ్నముగా పూర్తిఅగుటకు చేయు మొట్టమొదటి పూజయే

విఘ్నేశ్వర పూజ

శ్లో॥ ఓం యశ్శివోనామ రూపాభ్యాం యాదేవీ సర్వమఙ్గళా ।
తయో స్సంస్మరణాత్పుంసాం సర్వతో జయమఙ్గళమ్ ॥
లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః ।
ఏషామిన్దీ వరశ్యామో హృదయస్థో జనార్దనః ॥
ఆపదా మపహర్తారం దాతారం సర్వసమ్పదామ్ ।
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్ ॥
సర్వమఙ్గళ మాఙ్గళ్యే శివే సర్వార్థ సాధకే ।
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే ॥

క్రింది నామమంత్రములు చెప్పుచూ యజమానులు హరిద్రగణపతిని పుష్పాక్షతలతో పూజించవలెను.

శ్రీలక్ష్మీనారాయణాభ్యాం నమః । ఉమామహేశ్వరాభ్యాం నమః । వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః । శచీ పురన్దరాభ్యాం నమః । అరున్ధతీ వసిష్ఠాభ్యాం నమః । శ్రీసీతారామాభ్యాం నమః ॥

క్రిందివాక్యముచెప్పి యజమానులు సభాసదులపై అక్షతలు చల్లవలెను.

సర్వేభ్యో మహాజనేభ్యో నమః ॥

ప్రాణాయామమ్

క్రిందివాక్యముచెప్పి సభాసదులు యజమానులపై అక్షతలు వేయవలెను.

అయంముహూర్తస్సుముహూర్తోఽస్తు ॥

యజమానులు అక్షతలు భార్యఎడమచేతివైపు వెనుకకువేసి, ప్రాణాయామముచేసి, దేశకాలములను, గోత్ర, నామములను ఉచ్చరించిన పిమ్మట కరిష్యే అనునపుడు అక్షతలు,ఉదకము హరివేణమునందువిడువవలెను.

ప్రాణానాయమ్య । ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః। ఏతేభూమి భారకాః। ఏతేషా మవిరోధేన। బ్రహ్మకర్మ సమారభే ॥

ఓంభూః । ఓంభువః । ఓగ్ంసువః । ఓంమహః । ఓంజనః । ఓం తపః । ఓగ్ంసత్యం । ఓంతథ్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి। ధియో యోనః ప్రచోదయాత్ । ఓమాపో జ్యోతీరసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్ ।మమోపాత్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థమ్ ॥

సంకల్ప వివరణమ్

క్రింది సంకల్పమందు దేశకాలములను ఉచ్చరించునపుడు ఆయా వివరముల కొరకు పంచాంగము చూడవలెను. ౬ఋతువులు, ౧౨మాసములు, ౩౦ తిథులు, ౭ వారములు క్రమముగా క్రింది పట్టికలను చూచి, గ్రహించవలెను. పట్టికలు విద్యార్థులసౌకర్యముకొరకు దిగువనఇచ్చుచున్నాము.

ఋతువులు - ౬, మాసములు - ౧౨ :

౧. వసంతఋతౌ - చైత్ర / వైశాఖ మాసే.
౨. గ్రీష్మఋతౌ - జ్యేష్ఠ / ఆషాఢ మాసే.
౩. వర్షఋతౌ - శ్రావణ / భాద్రపద మాసే.
౪. శరదృతౌ - ఆశ్వయుజ / కార్తీక మాసే.

౫. హేమంతఋుతౌ - మార్గశీర్ష / పౌష మాసే.

౬. శిశిరఋుతౌ - మాఘ / ఫాల్గుణ మాసే.

తిథులు : శుక్లపక్షము ౧౫, కృష్ణపక్షము ౧౫. వెరశి ౩౦.

౧.ప్రతిపద్యాం. ౨.ద్వితీయాయాం. ౩. తృతీయాయాం. ౪. చతుర్థ్యాం. ౫. పంచమ్యాం. ౬. షష్ఠ్యాం. ౭. సప్తమ్యాం. ౮. అష్టమ్యాం. ౯. నవమ్యాం. ౧౦. దశమ్యాం. ౧౧. ఏకాదశ్యాం. ౧౨. ద్వాదశ్యాం. ౧౩. త్రయోదశ్యాం. ౧౪. చతుర్దశ్యాం. ౧౫. పౌర్ణమాస్యాం/౩౦. అమాయాం.

వారములు : ౭.

౧. ఆదివారము : భానువాసరే. ౨. సోమవారము : ఇందువాసరే.

౩. మంగళవారము : భౌమవాసరే. ౪. బుధవారము : సౌమ్యవాసరే.

౫. గురువారము : గురువాసరే. ౬. శుక్రవారము : భృగువాసరే.

౭. శనివారము : స్థిరవాసరే.

సంకల్పః

శుభే శోభనే ముహూర్తే శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్యాద్య బ్రహ్మణః। ద్వితీయపరార్థే, శ్వేతవరాహకల్పే, వైవస్వతమన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖణ్డే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాన్ద్రమానేన శ్రీ.....నామసంవత్సరే దక్షిణా/ ఉత్తరా యనే. ..... ఋతౌ .....మాసే.....శుక్ల / కృష్ణ పక్షే.....తిథౌ.....వాసరే శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవఙ్గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ .....గోత్రః.....నామధేయః ధర్మపత్నీ సమేతోహం శ్రీమతః..... గోత్రస్య..... నామధేయస్య ధర్మపత్నీసమేతస్య మమఉపాత్త దురితక్షయద్వారా శ్రీపర

మేశ్వరప్రీత్యర్థం మమ...(గర్భాధానా/ పుగ్ంసువనా/ సీమన్తోన్నయనా/ జాతకర్మా/ నామకరణా/ అన్నప్రాశనా/ చౌలకర్మా/ ఉపనయనా/ ప్రాజాపత్య వ్రతా/ సౌమ్యవ్రతా/ ఆగ్నేయవ్రతా/ వైశ్వదేవవ్రతా/ గోదానవ్రతా/ స్నాతక వ్రతా/ పాణిగ్రహణా).....ఖ్యం కర్మకరిష్యమాణ స్తదఙ్గత్వేన తదాదౌ శుద్ధ్యర్థం వృద్ధ్యర్థం శాన్త్యర్థ మభ్యుదయార్థఞ్చ మహాజనైస్సహ స్వస్తి పుణ్యాహవాచనం కరిష్యే। ఆదౌనిర్విఘ్న పరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతి పూజాంకరిష్యే। తదఙ్గ కలశారాధనం కరిష్యే ॥

విశేష కలశపూజ

క్రింది మంత్ర,వాక్యములను చెప్పుచూ కలశమునుగంధ పుష్పాక్షతలతో అలంకరించి, క్రింది విధముగా పూజించవలెను.

క్రిందిమంత్రముచెప్పి కలశముఖమునందు విష్ణువును ఆవాహనచేయవలెను.

కలశముఖే : ఓం ఇదంవిష్ణుర్విచక్రమే త్రేధానిదధేపదమ్ ।
సమూఢమస్య పాగ్ంసురే॥ కలశముఖే విష్ణుమావాహయామి ॥

క్రిందిమంత్రముచెప్పి కలశకంఠమునందు రుద్రుని ఆవాహనచేయవలెను.

కలశకంఠే : ఓం కద్రుద్రాయప్రచేతసే మీఢుష్టమాయతవ్యసే ।
.వోచేమ శన్తమగ్ంహృదే॥ కలశకంఠే రుద్రమావాహయామి ॥

క్రిందిమంత్రముచెప్పి కలశమూలమునందు బ్రహ్మను ఆవాహనచేయవలెను.

కలశమూలే : ఓంబ్రహ్మజజ్ఞానం ప్రథమం పురస్తాద్విసీమతస్సురుచో వేనఆవః। సబుధ్నియా ఉపమాఅస్య విష్ఠాస్సతశ్చయోని మసతశ్చవివః ॥
కలశమూలే బ్రహ్మాణమావాహయామి ॥

క్రిందివాక్యములుచెప్పుచూ కలశమధ్యనఅష్టమాతృకలను ఆవాహనచేయవలెను.

కలశమధ్యే :

౧. ఓంభూర్భువస్సువః ఆంబ్రాహ్మ్యైనమః । బ్రాహ్మీమావాహయామి॥

౨. ,, ఈంమాహేశ్వర్యైనమః । మాహేశ్వరీమావాహయామి ॥

౩. ,, ఊంకౌమార్యైనమః । కౌమారీమావాహయామి ॥

౪. ,, ఋూంవైష్ణవ్యైనమః । వైష్ణవీమావాహయామి॥

౫. ,, ౠంవారాహ్యైనమః । వారాహీమావాహయామి ॥

౬. ,, ఐం ఇంద్రాణ్యైనమః । ఇంద్రాణీ మావాహయామి ॥

౭. ,, ఔం చాముండాయైనమః । చాముండామావాహయామి ॥

౮. ,, అః మహాలక్ష్మ్యై నమః । మహాలక్ష్మీమావాహయామి ॥

కలశమధ్యే అష్టమాతృకానావాహయామి ॥

క్రిందిమంత్రముచెప్పి కలశకుక్షియందు సర్వసాగరములను, సప్త ద్వీపములను, భూదేవతను, చతుర్వేదములను షడంగసహితముగా ఆవాహనచేయవలెను.

కలశకుక్షౌ : ఓం సముద్రాయ వయునాయ సిన్ధూనాం పతయేనమః । నదీనాగ్ం సర్వాసాం పిత్రేజుహుతా విశ్వకర్మణే విశ్వాఽహాఽమర్త్యగ్ం హవిః । కలశ కుక్షౌ సర్వసాగరానావాహయామి ॥

౧. ఓం భూర్భువస్సువః ఓం జంబూద్వీపాయనమః ।

౨. ” ఓం ప్లక్ష ద్వీపాయనమః । ౩. ” ఓం శాల్మలద్వీపాయనమః ।

౪. ” ఓం కుశద్వీపాయనమః । ౫. ” ఓం క్రౌఞ్చద్వీపాయనమః ।

౬. ” ఓం శాకద్వీపాయనమః । ౭. ” ఓం పుష్కరద్వీపాయనమః ।

ఓం స్యోనా పృథివిభవా నృక్షరానివేశనీ । యచ్ఛానశ్శర్మసప్రథాః ॥

తత్ర సప్తద్వీప సహిత వసున్ధరామావాహయామి॥

ఓం అగ్నిమీళే పురోహితం యజ్ఞస్య దేవ మృత్విజమ్ । హోతారం రత్న ధాతమమ్॥ ఋగ్వేదమావాహయామి॥

ఓం ఇషేత్వోర్జేత్వా వాయవస్థో పాయవస్థ దేవోవస్సవితా ప్రార్పయ తు శ్రేష్ఠతమాయ కర్మణ ఆప్యాయధ్వమఘ్నియా దేవభాగ మూర్జస్వతీః పయస్వతీః ప్రజావతీ రనమీవా అయక్ష్మా మావస్తేన ఈశత మాఽఘశగ్ం సో రుద్రస్యహేతిః పరివోవృణక్తు ధ్రువా అస్మిన్‌గోపతౌస్యాత బహ్వీర్యజ మానస్య పశూన్పాహి ॥ యజుర్వేదమావాహయామి॥

ఓం అగ్న ఆయాహివీతయే గృణానో హవ్యదాతయే ।

నిహోతా సత్సిబర్హిషి ॥ సామవేదమావాహయామి ॥

ఓం శంనోదేవీ రభిష్టయ ఆపోభవన్తు పీతయే ।

శంయోరభి స్రవన్తునః ॥ అథర్వవేదమావాహయామి ॥

శీక్షా, వ్యాకరణ, నిరుక్త, ఛన్ద, జ్యోతిష, కల్పాది షడఙ్గానావాహయామి ॥

క్రింది మంత్రముచెప్పి కలశయందు వరుణుని ఆవాహన చేయవలెను.

ఓం ఇమంమే వరుణశ్రుధీ హవమద్యాచ మృడయ । త్వామవస్యు రాచకే ॥ కలశే వరుణం సాఙ్గం సాయుధం సవాహనం సశక్తి పత్నీపుత్ర పరివారసమేతం వరుణమావాహయామి ॥

ఇతి విశేషకలశపూజ ॥

సాధారణ కలశపూజ

కలశమును గంధ, పుష్ప అక్షతలచే అలంకరించి, గన్ధపుష్పాక్షతలను కలశలోఉంచి, యజమానులు ఆకలశపై తమ కుడిచేతులుఉంచి, క్రింది శ్లోక, మంత్రములు పూర్తిఅగునంతవరకు అభిమంత్రించవలెను.

కలశం గన్ధ పుష్పాక్షతై రభ్యర్చ్య ॥

శ్లో॥ కలశస్య ముఖేవిష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః ।
మూలేతత్ర స్థితోబ్రహ్మా మధ్యే మాతృగణాః స్మృతాః ।
కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసున్ధరా ।
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః ।
అఙ్గైశ్చసహితా స్సర్వే కలశామ్బు సమాశ్రితాః ।
కలశే గన్ధ పుష్పాక్షతాన్ నిక్షిప్య । హస్తే నాచ్ఛాద్య ॥

ఓంఆకలశేషుధావతి పవిత్రే పరిషిచ్యతే । ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే ॥
ఓం ఆకలశేషుధావతి శ్యేనోవర్మ విగాహతే । అభిద్రోణా కనిక్రదతు ॥

ఓంఆపోవా ఇదగ్ంసర్వం విశ్వాభూతాన్యాపః ప్రాణావాఆపః పశవ ఆపోన్నమాపోఽమృత మాపస్సమ్రాడాపో విరాడాపస్స్వరాడాప శ్ఛన్దాగ్ శ్యాపో జ్యోతీగ్ష్యాపో యజూగ్ష్యాప స్సత్యమాప స్సర్వాదేవతా ఆపోభూర్భు వస్సువరాప ఓమ్॥

శ్లో॥ గఙ్గేచ యమునే చైవ గోదావరి సరస్వతీ ।
నర్మదే సిన్ధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు ॥

క్రిందివాక్యముపలికి, యజమానులు కలశోదకమును పుష్పముతో దేవుని పైన, తమశిరస్సులపైన, పూజాద్రవ్యములపైననూ చల్లవలెను.

ఆయాన్తు శ్రీమహాగణాధిపతి పూజార్థం దురితక్షయ కారకాః । కలశోదకేన దేవం, ఆత్మానం, పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య ॥

ధ్యానమ్

యజమానులు పుష్పాక్షతలుచేతపట్టి క్రిందిమంత్రముచెప్పి హరిద్ర బింబమునందు గణపతిని ఆవాహనముచేయవలెను.

ఓంగణానాంత్వా గణపతిగ్ం హవామహే కవింకవీనా ముపమశ్రవస్తమమ్। జ్యేష్ఠరాజంబ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృ ణ్వ న్నూతిభిస్సీద సాదనమ్ ॥ శ్రీమహాగణాధిపతిం సాఙ్గంసాయుధం సవాహనం సశక్తి పత్నీపుత్ర పరివారసమేతం శ్రీమహాగణాధిపతిమావాహయామిస్థాపయామి పూజయామి॥

యజమానులు తమచేతనున్నపుష్పాక్షతలు గణపతిపైవేసి, క్రిందిమంత్రముచెప్పి అభిమంత్రణముచేయుచూ, ప్రాణప్రతిష్ఠగావించవలెను.

ఓంఅసునీతే పునరస్మాసుచక్షుః పునః ప్రాణమిహనో ధేహిభోగమ్।
జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరన్త మనుమతే మృళయానస్వస్తి ।
అమృతంవై ప్రాణా అమృతమాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వయతే॥

శ్రీ మహాగణాధిపతి ప్రాణప్రతిష్ఠాపన ముహూర్తస్సుముహూర్తోఽస్తు ॥ స్థిరోభవ । వరదోభవ । మమ ఇష్టకామ్యార్థ ఫలసిద్ధితో భవ । స్థిరాసనం కురు ॥ పిమ్మటగణపతిపై పుష్పాక్షతలుఉంచవలెను.

షోడశోపచారాః

క్రింది ౧౬ ఉపచారములు షోడశోపచారములుఅనబడును.

శ్లో॥ ఆవాహనాసనే పాద్యే అర్ఘ్యమాచమనీయకమ్ ।
స్నానం వస్త్రోపవీతఞ్చ గన్ధంచైవచపుష్పకమ్ ।
ధూపం దీపఞ్చ నైవేద్యం తామ్బూలఞ్చ ప్రదక్షిణమ్ ।
నమస్కృతోద్వాసనఞ్చ ఉపచారాణి షోడశ ॥

౧) ఆవాహనము ౨) ఆసనము 3) పాద్యము
౪) అర్ఘ్యము ౫) ఆచమనము ౬) స్నానము
౭) వస్త్రము ౮) యజ్ఞోపవీతము ౯) గంధము
౧౦) పుష్పము ౧౧)ధూపము ౧౨)దీపము
౧౩) నైవేద్యము ౧౪)తాంబూలము ౧౫)ప్రదక్షిణము
౧౬) నమస్కారము, ఉద్వాసనము.

క్రిందివాక్యములు పలుకుచూగణపతిని పుష్పాక్షతలచేపూజించవలెను.

శ్రీమహాగణాధిపతయేనమః । ఆవాహయామి । రత్నసింహాసనం సమర్పయామి ॥

క్రిందివాక్య,మంత్రములనుచెప్పుచూ గణపతిపైపుష్పముతో ఉదకము చల్లవలెను.

పాదయోః పాద్యం సమర్పయామి । హస్తయోః అర్ఘ్యం సమర్పయామి। ముఖే ఆచమనీయం సమర్పయామి । స్నపయామి ॥

స్నానమ్

ఓంఆపోహిష్ఠామ యోభువస్తాన ఊర్జేదధాతన । మహేరణాయచ

క్షసే । యోవ శ్శివత మోరస స్తస్య భాజయతే హనః। ఉశతీరివ మాతరః ।
తస్మా అరఙ్గ మామవో యస్యక్షయాయ జిన్వథ । ఆపో జనయ థాచనః ॥

శ్రీ మహాగణాధిపతయేనమః స్నపయామి ।
స్నానానన్తరం ఆచమనీయం సమర్పయామి ॥

వస్త్రమ్

క్రింది మంత్రముచెప్పి గణపతికి వస్త్రములుసమర్పించవలెను.
తరువాత ఆచమనార్థము ఉదకమునుసమర్పించవలెను.

ఓంఅభివస్త్రా సువసనాన్యర్షాఽభి ధేనూస్సుదుఘాఃపూయమానః।
అభిచన్ద్రా భర్తవేనో హిరణ్యా ఽభ్యశ్వాన్ రథినో దేవసోమ ॥

శ్రీమహాగణాధిపతయేనమః వస్త్రయుగ్మం సమర్పయామి ।
వస్త్రధారణానంతరం ఆచమనీయం సమర్పయామి ॥

యజ్ఞోపవీతమ్

క్రిందిమంత్రముచెప్పి, గణపతికియజ్ఞోపవీతముసమర్పించవలెను.
తరువాత ఆచమనార్థము ఉదకమునుసమర్పించవలెను.

ఓంయజ్ఞోపవీతం పరమంపవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్।
ఆయుష్యమగ్ర్యం ప్రతిముఞ్చ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥

శ్రీమహాగణాధిపతయేనమః యజ్ఞోపవీతం సమర్పయామి ।
యజ్ఞోపవీత ధారణానన్తరం ఆచమనీయం సమర్పయామి ॥

గన్ధమ్

క్రిందిమంత్రముచెప్పి, గణపతికి గంధముసమర్పించవలెను.

ఓంగన్ధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్ ।

ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయేశ్రియమ్ ॥

శ్రీమహాగణాధిపతయేనమః దివ్యశ్రీచందనం సమర్పయామి॥

పుష్పమ్

క్రిందిమంత్రముచెప్పి గణపతిని పుష్పాక్షత, దూర్వాదులచేపూజించవలెను.

ఓంఆయనేతే పరాయణే దూర్వారోహన్తు పుష్పిణీః ।

హ్రదాశ్చ పుణ్డరీకాణి సముద్రస్య గృహా ఇమే ॥

శ్రీమహాగణాధిపతయేనమః దూర్వాక్షతైః పూజయామి ॥

౧) ఓం సుముఖాయనమః । ౨) ఓం ఏకదన్తాయనమః ।
౩) ఓం కపిలాయనమః ౪) ఓం గజకర్ణకాయనమః ।
౫) ఓం లమ్బోదరాయనమః । ౬) ఓం వికటాయనమః ।
౭) ఓం విఘ్నరాజాయ నమః । ౮) ఓం గణాధిపాయనమః ।
౯) ఓం ధూమకేతవేనమః । ౧౦) ఓం గణాధ్యక్షాయనమః ।
౧౧) ఓం ఫాలచన్ద్రాయనమః । ౧౨) ఓం గజాననాయనమః ।
౧౩) ఓం వక్రతుణ్డాయనమః । ౧౪) ఓం శూర్పకర్ణాయనమః ।
౧౫) ఓం హేరమ్బాయనమః । ౧౬) ఓం స్కన్దపూర్వజాయనమః ।

ఓం సర్వసిద్ధి ప్రదాయకాయనమః । శ్రీమహాగణాధిపతయేనమః నానావిధ పరిమళ పుష్ప, దూర్వాక్షతపూజాం సమర్పయామి॥

ధూపమ్

క్రిందిశ్లోకముచెప్పి, గణపతికి ధూపముసమర్పించవలెను.

శ్లో ॥ వనస్పత్యు ద్భవైర్దివ్యై ర్నానాగన్ధై స్సుసంయుతః ।

ఆఘ్రేయ స్సర్వదేవానాం ధూపోయం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ మహాగణాధిపతయేనమః ధూపమాఘ్రాపయామి ।

దీపమ్

క్రిందిశ్లోకముచెప్పి, గణపతికి దీపముదర్శింపచేయవలెను.

తరువాతఆచమనార్థము ఉదకమునుసమర్పించవలెను.

శ్లో ॥ సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాయోజితం ప్రియమ్ ।

గృహాణ మఙ్గళందీపం త్రైలోక్య తిమిరాపహమ్ ॥

భక్త్యాదీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే ।

త్రాహిమాం నరకాద్ఘోరా ద్దివ్యజ్యోతి ర్నమోస్తుతే ॥

శ్రీమహాగణాధిపతయేనమః దీపందర్శయామి ।

ధూప దీపానన్తరం ఆచమనీయం సమర్పయామి ॥

నైవేద్యమ్

క్రిందిమంత్రములుచెప్పుచూ గణపతికి నివేదనచేయు పదార్థములపై ఉదకముచల్లవలెను.

ఓం భూర్భువస్సువః । తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి । ధియోయోనః ప్రచోదయాత్ ॥

క్రిందిమంత్రమునుచెప్పి నివేదనచేయు పదార్థములచుట్టూ ఉదకము త్రిప్పవలెను. (పగటివేళ నివేదనచేయునపుడు "సత్యంత్వర్తేన"అనియూ, సాయం

త్ర, రాత్రులందు నివేదనచేయునపుడు"ఋతంత్వా సత్యేన "అనియూ చెప్పవలెను.)

సత్యంత్వ ర్తేన/ ఋతంత్వాసత్యేన పరిషిఞ్చామి॥

క్రిందిమంత్రముచెప్పిగణపతికి ఉదకమునుసమర్పించవలెను.

అమృతమస్తు । అమృతోపస్తరణమసి ॥

శ్రీమహాగణాధిపతయేనమః గుడోపహార నైవేద్యంసమర్పయామి॥

క్రిందిమంత్రములు చెప్పచూ పుష్పమునుచేతితో పట్టుకొని నివేదనచేయు పదార్థములను గణపతికి ఆరగింపుచేయవలెను.

ఓం ప్రాణాయస్వాహా । ఓం అపానాయస్వాహా । ఓం వ్యానాయ స్వాహా । ఓం ఉదానాయస్వాహా । ఓం సమానాయస్వాహా ॥

తరువాత క్రిందివాక్యములుచెప్పుచూ గణపతికి ఉదకమునుసమర్పించవలెను.

మధ్యేమధ్యే పానీయం సమర్పయామి ।

అమృతాపిధానమసి । ఉత్తరాపోశనం సమర్పయామి ।

హస్తౌ ప్రక్షాళయామి । పాదౌ ప్రక్షాళయామి ॥

ఆచమనీయం సమర్పయామి ॥

తామ్బూలమ్

క్రిందిశ్లోకముచెప్పి, గణపతికి ఫలదక్షిణ తాంబూలములనుసమర్పించవలెను.

శ్లో॥ పూగీఫలై స్సకర్పూరై ర్నాగవల్లీ దళైర్యుతమ్ ।

ముక్తాచూర్ణేన సంయుక్తం తామ్బూలం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీమహాగణాధిపతయేనమః తామ్బూలం సమర్పయామి ।

నీరాజనమ్

క్రిందిమంత్రముచెప్పి, గణపతికి నీరాజనముదర్శింపచేసి, తరువాత ఉదకమును సమర్పించవలెను.

ఓంసమ్రాజఞ్చ విరాజఞ్చాఽభి శ్రీర్యాచనో గృహే ।

లక్ష్మీరాష్ట్రస్యయా ముఖేతయామా సగ్ంసృజామసి ॥ సన్తతఃశ్రీరస్తు। సమస్త మఙ్గళాని భవన్తు। నిత్యశ్రీరస్తు। నిత్యమఙ్గళాని భవన్తు ॥ శ్రీమహా గణాధిపతయేనమః కర్పూరనీరాజనం దర్శయామి । నీరాజనానన్తరం ఆచమనీయం సమర్పయామి॥

మన్త్రపుష్పమ్

యజమానులు పుష్పాక్షత దక్షిణలు చేతపట్టి క్రిందిమంత్ర, శ్లోకములను చెప్పి గణపతికి మంత్రపుష్పము సమర్పించవలెను.

ఓంగ్గణానాంత్వా గణపతిగ్ం హవామహే కవింకవీనా ముపమశ్రవస్తమమ్।
జ్యేష్ఠరాజంబ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వన్నూతిభిస్సీదసాదనమ్॥

శ్లో॥ సుముఖశ్చైక దన్తశ్చ కపిలో గజకర్ణకః ।

లమ్బోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ।

ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచన్ద్రో గజాననః ।

వక్రతుణ్డ శ్శూర్పకర్ణో హేరమ్బ స్స్కన్దపూర్వజః ।

షోడశైతాని నామాని యఃపఠే చ్ఛృణుయాదపి ।

విద్యారమ్భే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా ।

సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే॥

శ్రీమహాగణాధిపతయేనమః సువర్ణమన్త్రపుష్పం సమర్పయామి॥

ప్రదక్షిణమ్

క్రింది శ్లోకములనుచెప్పుచూ గణపతికి ప్రదక్షిణనమస్కారములు చేయవలెను.

శ్లో॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ ।
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః ।
త్రాహిమాం కృపయాదేవ శరణాగతవత్సల ॥
అన్యధా శరణంనాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్ కారుణ్యభావేన రక్షరక్ష గణాధిప॥

శ్రీమహాగణాధిపతయేనమః ఆత్మప్రదక్షిణ నమస్కారం సమర్పయామి॥

ప్రార్థన

క్రిందిశ్లోకములనుచెప్పుచూ గణపతినిప్రార్థించవలెను.

శ్లో॥ ఆయుర్దేహి యశోదేహి శ్రియందేహిచ సౌఖ్యకమ్ ।
పుత్రాన్ పౌత్రాన్ ప్రపౌత్రాంశ్చ దేహిమే గణనాయక ॥

శ్లో॥ వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ ।
నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా ॥

శ్రీమహాగణాధిపతయేనమః ప్రార్థన నమస్కారంసమర్పయామి ।

క్రింది శ్లోక,వాక్యములనుచెప్పి అక్షతోదకములను హరివేణమునందు విడువవలెను.

శ్లో॥ మన్త్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప ।

యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥

అనయాధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ సర్వాత్మకః శ్రీమహాగణాధిపతి స్సుప్రీతస్సుప్రసన్నో వరదోభవతు । ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్త్వితి భవన్తోబ్రువన్తు । ఉత్తరే శుభకర్మణ్యవిఘ్నమస్తు ॥

క్రిందిమంత్రముచెప్పి, గణపతినిపూజించిన పుష్పాక్షతలుశిరమున ధరించవలెను.

ఓంసహస్ర పరమాదేవీ శతమూలా శతాఙ్కురా ।
సర్వగ్ం హరతుమే పాపం దూర్వాదుస్వప్న నాశనీ ॥
శ్రీమహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్ణామి ।

క్రిందిమంత్రముచెప్పి గణపతిని ఉద్వాసనచేయవలెను.

ఓంయజ్ఞేన యజ్ఞమయజన్త దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ ।
తేహనాకం మహిమానస్సచన్తే యత్ర పూర్వే సాధ్యాస్సన్తి దేవాః ॥
శ్రీమహాగణాధిపతిం యథాస్థాన ముద్వాసయామి ॥

శోభనార్థే పునరాగమనాయచ ॥

విఘ్నేశ్వరపూజ సమాప్తమ్.



ప్రాణాయామ లక్షణమ్

శ్లో॥ ప్రాణాయామస్త్రయః ప్రోక్తా రేచపూరక కుమ్భకాః ।
వామనాసా పుటేచైవ పూరయేత్పూరకః స్మృతః ॥

ప్రాణాయామము రేచకము, పూరకము, కుమ్భకమని మూడు విధములు. ఎడమముక్కు రంధ్రమునుండి గాలినిపూరించుట **పూరకము.**

కుమ్భకో నిశ్చలా శ్వాస స్తావత్కాలం సమన్త్రకమ్ ।
దక్షనాసా పుటేనైవ రేచయే ద్రేచకః స్మృతః ॥

మంత్రమును ఉచ్చరించుచున్నంత కాలము గాలినిబంధించుట **కుంభకము.** కుడిముక్కు రంధ్రమునుండి శ్వాసనువిడుచుట **రేచకము.**

సవ్యాహృతీం సప్రణవాం గాయత్రీం శిరసాసహ।
త్రిఃపఠేదాయత ప్రాణః ప్రాణాయామ స్సఉచ్యతే ॥


ప్రాణాయామము చేయునపుడు ఓంకార వ్యాహృతి గాయత్రీ శిరోమంత్ర సహితముగా జపించునంతకాలము ప్రాణవాయువును బంధించిఉంచిన ఎడల **ప్రాణాయామము** అనబడును.

పఞ్చాఙ్గులీభిర్నాసాగ్ర పీడనం ప్రణవాభిధా ।
ముద్రేయం సర్వపాపఘ్నీ వానప్రస్థ గృహస్థయోః ॥

ఐదు వ్రేళ్ళచేతను ముక్కుకొనను బంధించుట **ప్రణవముద్ర**అనబడును. ఈముద్ర గృహస్థులకు, వానప్రస్థులకు విహితమైనది.

కనిష్ఠానామి కాఙ్గుష్ఠై ర్నాసాగ్రస్యచ పీడనమ్ ।
ఓంకారముద్రా సాప్రోక్తా యతేశ్చ బ్రహ్మచారిణః ॥

బ్రొటనవ్రేలు, చిటికెనవ్రేలు, ఉంగరపువ్రేళ్ళతో ముక్కునుపట్టుకొని బ్రహ్మచారులును, యతులును ప్రాణాయామము చేయవలెను. ఇది **ఓంకారముద్ర** అనబడును.



ప్రతీకర్మయందూ శుద్ధి, వృద్ధి, అభ్యుదయములకైచేయు ప్రక్రియయే

పుణ్యాహవాచనమ్

శ్లో॥ ప్రాక్కుంభ ఆదౌవరుణఞ్చ యామ్య కుమ్భేతథావాస్తు పుమాంస ముత్తరే।
బ్రహ్మాణ మావాహ్య తథార్చయిత్వా తతస్తు పుణ్యాహ ముపాచరే ద్బుధః॥

ధాన్యరాశియందు పైపటమునందుచూపిన విధముగా తూర్పుదిశయందు ఒకకలశ, దక్షిణ, ఉత్తరములయందు ఉదకముతోకూడిన రెండుకలశలనుఉంచి క్రిందిమంత్రములు చెప్పుచూ తూర్పుకలశయందు వరుణుని, దక్షిణ కలశయందు వాస్తుపురుషుని, ఉత్తర కలశయందు బ్రహ్మను ఆవాహనచేసి పుణ్యాహవాచనము చేయవలెను.

సూ॥ ధాన్యరాశౌ ప్రాగ్దక్షిణోత్తరదిక్షు స్వలంకృతం జలసహితం కలశ త్రయం ప్రతిష్ఠాప్య ॥

ప్రాక్కలశే

ఓంఇమంమేవరుణ శ్రుధీ హవమద్యాచ మృడయ । త్వామ వస్యురాచకే॥

ఓంభూర్భువస్సువఃవరుణమావాహయామిస్థాపయామిపూజయామి॥

దక్షిణ కలశే

ఓంవాస్తోష్పతే ప్రతిజానీహ్యస్మాన్త్స్వావేశోఅనమీవో భవానః

యత్త్వేమహే ప్రతితన్నో జుషస్వ శంన ఏధిద్విపదే శఞ్చతుష్పదే ॥

ఓంభూర్భువస్సువః వాస్తోష్పతి మావాహయామిస్థాపయామి పూజయామి॥

ఉత్తర కలశే

ఓంబ్రహ్మాజజ్ఞానం ప్రథమం పురస్తాద్విసీమత స్సురుచోవేనఆవః

సబుధ్నియా ఉపమా అస్యవిష్ఠాస్సతశ్చయోనిమసతశ్చవివః ॥

ఓం భూర్భువస్సువః । బ్రహ్మాణమావాహయామి స్థాపయామి పూజ యామి ॥ ఇత్యావాహ్య ॥

పైవిధముగా ఆవాహనచేసిన పిమ్మట మూడుకలశలనూ సర్వోపచారము లచే పూజించవలెను.

వరుణ వాస్తోష్పతి బ్రహ్మణేభ్యోనమః సర్వోపచారై స్సంపూజ్య ॥

ఉపచారపూజాదికమైన తరువాత క్రిందివాక్యములను యజమాని సభను ఉద్దేశించి పలుకవలెను. సభాసదులు ప్రతివాక్యములను పలుకవలెను.

యజమానః - సర్వేషాం మహాజనానాం శ్రీ మహావిష్ణు స్వరూపా ణాం బ్రాహ్మణానాం సర్వత్ర ఇమాన్యాసనాని !

సభాసదః - సుఖాసనాని !!

యజమానః - సర్వైర్దైవేక్షణః క్రియతామ్ !

సభాసదః - ఓం తథా !!

యజమానః - ప్రాప్నువన్తు భవన్తః !

సభాసదః - ప్రాప్నువామ !!

యజమాని తనకుడిచేతితో తనశిరస్సును అభిమంత్రించుకొనవలెను.

ఓం పుణ్యాహం దీర్ఘమాయురస్తు ॥ (శిరస్యభిమన్త్ర్య)

యజమాని తనకుడిచేతితో కలశములను అభిమంత్రణముచేయవలెను.

శివాఆపస్సన్తు । (కలశేష్వభిమన్త్ర్య)

యజమాని తనకుడిచేతితో తనహృదయమును అభిమంత్రించుకొని ఉదకమును ముట్టుకొనవలెను.

సౌమనస్యమస్తు । (హృదయేభిమన్త్ర్య) అపఉపస్పృశ్య ॥

అక్షతఞ్చారిష్టంచాస్తు ॥

యజమాని క్రిందిమూడుమంత్రములనుచెప్పి గంధపుష్పాక్షతలను కలశల యందు వేయవలెను.

ఓంఅర్చత ప్రార్చత ప్రియమేధాసో అర్చత ।

అర్చన్తు పుత్రకా ఉతపురంన ధృష్ణ్వర్చత । అర్చత ప్రార్చత ॥

ఓంగన్ధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్ ।

ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయేశ్రియమ్ ॥

ఓంఆయనేతే పరాయణే దూర్వారోహన్తు పుష్పిణీః ।

హ్రదాశ్చ పుణ్డరీకాణి సముద్రస్య గృహాఇమే ॥

గన్ధాఃపాన్తు । పుష్పాణిపాన్తు । సౌమఙ్గల్యఞ్చాస్తు । స్వశ్రేయసమస్తు । ప్రజాపతిఃప్రీయతాం శాన్తిరస్తు । యజ్కృత్వా సర్వవేద యజ్ఞక్రియాకరణకర్మారమ్భా శ్శుభాశ్శోభనాః ప్రవర్తన్తే తమహమోఙ్కారమాదిం కృత్వా॥

యజమాని క్రిందివాక్యముపలికి అక్షతోదకములను హరివేణమునందు విడువవలెను.

యజమానః : భవద్భిరనుజ్ఞాతః పుణ్యం పుణ్యాహంవాచయిష్యే॥

బ్రాహ్మణులు క్రిందివాక్యముపలికి పుణ్యాహమంత్రములు పఠించవలెను.

బ్రాహ్మణాః - వాచ్యతామ్ ॥

పుణ్యాహ మన్త్రాః

ఓం భద్రంకర్ణేభిః శృణుయామ దేవాః । భద్రంపశ్యే మాక్షభిర్యజత్రాః। స్థిరైరఙ్గై స్తుష్టువాగ్ంసస్తనూభిః । వ్యశేమ దేవహితంయదాయుః॥

ద్రవిణోదా ద్రవిణసస్తురస్య ద్రవిణోదాస్సనరస్య ప్రయంసత్ ।
ద్రవిణోదా వీరవతీ మిషన్నోద్రవిణోదా రాసతేదీర్ఘమాయుః ॥

సవితాపశ్చాతా త్సవితాపురస్తా త్సవితోత్తరాత్తా త్సవితాధరాత్తాత్।
సవితానస్సువతు సర్వతాతింసవితానో రాసతాందీర్ఘమాయుః॥

నవోనవో భవతి జాయమానోహ్నాం కేతురుషసా మేత్యగ్రే ।
భాగందేవేభ్యో విదధాత్యాయన్ప్ర చన్ద్రమాస్తిరతి దీర్ఘ మాయుః ॥

అపేతయక్ష్మస్తు జీవసే దీర్ఘాయుత్వాయ వర్చసే ।
యస్త్వా హృదా కీరిణా మన్యమానో మర్త్యం మర్త్యోజోహవీమి ॥

జాతవేదోయశో అస్మాసుధేహి ప్రజాభిరగ్నే అమృతత్వ మస్యామ్ ।
యస్మైత్వగ్ం సుకృతే జాతవేద ఉలోకమగ్నే కృణవస్యోనమ్।
అశ్వినగ్ం సపుత్రిణం వీరవన్తం గోమన్తగ్ం రయింనశతేస్వస్తి ॥
సన్యాసిఞ్చామి యజుషా ప్రజామాయుర్ధనఞ్చ॥

యజమాని తనకుడిచేతితో దక్షిణకలశను ఎత్తి, ఆకలశక్రింద తనఎడమ చేతినిఉంచి, క్రిందివాక్యములుపలుకుచూ ఆవాక్యములుమొత్తము పూర్తిఅగునంత వరకు కొంచెము, కొంచెముగా తూర్పుకలశయందు ఉదకమును విడుచుచుండ వలెను.

దక్షిణ కలశమాదాయ ప్రాక్కలశే కిఞ్చిత్కిఞ్చి దుదకం నినయతి।
దీర్ఘమాయురస్తు ॥

యజమాని, సభాసదులు క్రిందివాక్యోపవాక్యములు పలుకవలెను.

యజమానః - మనస్సమాధీయతామ్ !
సభాసదః - సమాహితమనసస్మః !!
యజమానః - ప్రసీదన్తు భవన్తః !
సభాసదః - ప్రసన్నాస్మః !!

ఉదక నినయనమ్

శాన్తిరస్తు । పుష్టిరస్తు । తుష్టిరస్తు । వృద్ధిరస్తు । అవిఘ్నమస్తు। ఆయుష్యమస్తు । ఆరోగ్యమస్తు । స్వస్త్యస్తు । శివంకర్మాస్తు । కర్మసమృద్ధిరస్తు । పుత్రసమృద్ధిరస్తు । వేద సమృద్ధిరస్తు । శాస్త్రసమృద్ధిరస్తు । ధనధాన్యసమృద్ధిరస్తు ॥

క్రిందిరెండువాక్యములనుచెప్పి దక్షిణకలశలోని ఉదకమును ఈశాన్య

భాగమందు రెండుమార్లువిడువవలెను.

ఈశాన్యాం బహిర్దేశే (ఉదకం సిఞ్చేత్)

అరిష్ట నిరసనమస్తు । యత్పాపం తత్ప్రతిహతమస్తు ॥

మరల తూర్పుకలశయందు వెనుకటివలెనే ఉదకమును విడుచుచుండవలెను.

పునః ప్రాక్కలశే ఉదకంసిఞ్చేత్ ।

యచ్ఛ్రేయస్తదస్తు । శుక్రాఙ్గారక బుధ బృహస్పతి శనైశ్చర రాహు కేతు సోమసహిత ఆదిత్య పురోగాః సర్వేగ్రహాః ప్రియన్తామ్। తిథికరణ ముహూర్త జన్మనక్షత్ర దిగ్దేవతాః ప్రియన్తామ్ ॥

నైర్ఋతి దేశే అపస్సిఞ్చేత్ ।

క్రిందిమూడువాక్యములు చెప్పుచూ దక్షిణకలశలోని ఉదకమును నిర్ఋతి దిశయందు మూడుమార్లు విడువవలెను.

శామ్యన్తు ఘోరాణి । శామ్యన్తు పాపాని । శామ్యన్తు ఈతయః ।

పునఃప్రథమ కలశే ఉదకం సిఞ్చేత్ ॥

మరల తూర్పుకలశలో పూర్వమువలెనే ఉదకమును విడుచుచుండవలెను.

శుభానివర్ధన్తామ్। శివాఋతవస్సన్తు। శివాఓషధయస్సన్తు। శివా వనస్పతయస్సన్తు। అహోరాత్రే శివేస్యాతామ్ । ఉత్తరే శుభకర్మణ్యవిఘ్న మస్తు । ఉత్తరోత్తర మహరహరభివృద్ధిరస్తు । ఉత్తరోత్తరాశ్శుభాః క్రియా స్సమ్పద్యన్తామ్। అగ్నిపురోగా విశ్వేదేవాః ప్రియన్తామ్। మాహేశ్వరీ పురోగా మాతరఃప్రియన్తామ్। ఇన్ద్ర పురోగామరుద్గణాః ప్రియన్తామ్। వశిష్ఠ పురోగా ఋషిగణాః ప్రియన్తామ్। శ్రీవిష్ణుపురోగా స్సర్వేదేవాః ప్రియన్తామ్। ఆదిత్య పురోగాస్సర్వే గ్రహాః ప్రియన్తామ్। ఋషయశ్ఛన్దాగ్ స్యాచార్యా వేదాయజ్ఞా

దక్షిణాశ్చ ప్రియన్తామ్ । బ్రహ్మచబ్రాహ్మణాశ్చ ప్రియన్తామ్। బ్రహ్మవిష్ణు మహేశ్వరాశ్చ ప్రియన్తామ్। శ్రద్ధామేధే ప్రియేతామ్ । ప్రియతాం భగవా న్నారాయణః । ప్రియతాం భగవాన్స్వామి మహాసేనః । ప్రియతాం భగవా న్పితామహః ॥

ఓంసత్యాఏతా ఆశిషస్సన్తు । పుణ్యాహకాలా వాచ్యన్తామ్ ॥

దక్షిణ కలశను యథాస్థానమున ఉంచవలెను.

కలశం యథాస్థానం సంస్థాప్య ॥

ఓం ఉద్గాతేవ శకునే సామ గాయసి బ్రహ్మపుత్ర ఇవ సవనేషు శంససి । వృషేవ వాజీ శిశుమతీరపీత్యా సర్వతో నశ్శకునే భద్రమా వద విశ్వతోనశ్శకునే పుణ్యమా వద ॥

యాజ్యయా యజతి ప్రత్తిర్వైయాజ్యా పుణ్యేవలక్ష్మీః పుణ్యా మేవ తల్లక్ష్మీం సమ్భావయతి । పుణ్యాం లక్ష్మీం సంస్కురుతే ॥

ఓంయత్పుణ్యం నక్షత్రమ్ । తద్బట్కుర్వీతోపవ్యుషమ్ । యదావై సూర్య ఉదేతి । అథ నక్షత్రంనైతి । యావతి తత్ర సూర్యో గచ్ఛేత్। యత్ర జఘన్యం పశ్యేత్। తావతి కుర్వీత యత్కారీస్యాత్। పుణ్యాహ ఏవకురుతే॥

ఓంతానివా ఏతాని యమనక్షత్రాణి । యాన్యేవదేవ నక్షత్రాణి । తేషుకుర్వీత యత్కారీస్యాత్ । పుణ్యాహ ఏవకురుతే ॥

యజమాని, సభాసదులు క్రిందివాక్యోపవాక్యములు పలుకవలెను.

యజమానః– ఓం పుణ్యాహం భవన్తో బ్రువన్తు ॥

బ్రాహ్మణాః - ఓం పుణ్యాహమ్ ॥

స్వస్తి వాచనమ్

ఓంస్వస్తయేవాయు ముపబ్రవామహై సోమంస్వస్తి భువనస్య య
స్పతిః । బృహస్పతిం సర్వగణంస్వస్తయే స్వస్తయ ఆదిత్యాసో భవన్తునః॥

ఆదిత్య ఉదయనీయః పథ్యైవేతః స్వస్త్యాప్రయన్తిపథ్యాం స్వస్తిమభ్యు
ద్యన్తి స్వస్త్యైవేతః ప్రయన్తి స్వస్త్యుద్యన్తి స్వస్త్యుద్యన్తి ॥

ఓంస్వస్తిన ఇన్ద్రో వృద్ధశ్రవాః । స్వస్తినఃపూషావిశ్వవేదాః । స్వస్తిన
స్తార్క్ష్యో అరిష్టనేమిః । స్వస్తినో బృహస్పతిర్దధాతు ॥

అష్టౌదేవా వసవస్సోమ్యాసః । చతస్రోదేవీ రజరాశ్శ్రవిష్ఠాః । తేయజ్ఞం
పాన్తు రజసఃపరస్తాత్ । సంవథ్సరీణ మమృతగ్గ్ స్వస్తి ॥

యజమాని క్రిందివాక్యములుచెప్పి సభాసదులపైఅక్షతలు చల్లవలెను.

మహ్యాం, సహకుటుమ్బాయ, శుద్ధి, వృద్ధి, అభ్యుదయ, కర్మణే,
మహాజనాన్, నమస్కుర్వాణాయ, ఆశీర్వచన మపేక్ష మాణాయ, ఆయుష్మతే
స్వస్తి భవన్తో బ్రువన్తు॥

బ్రాహ్మణులు క్రిందివాక్యముచెప్పి యజమానులపై అక్షతలు వేయవలెను.

బ్రాహ్మణాః - ఆయుష్మతేస్వస్తి ॥

ఇట్లుమూడుసార్లు చేసినపిమ్మట క్రిందివాక్యోపవాక్యములను యజమాని,
సభాసదులు పలికి, యజమానిబ్రాహ్మణుల ఆశీస్సులనుపొందవలెను.

యజమానః - ఓగ్ స్వస్తి భవన్తోబ్రువన్తు !

బ్రాహ్మణాః - ఓగ్ స్వస్తి !! ఏవం త్రిః ॥

ఋద్ధివాచనమ్

ఓం ఋధ్యామ స్తోమం సనుయామ వాజమానో మన్త్రం సరథేహోప యాతమ్।
యశోనపక్వం మధుగోష్వన్తరా భూతాంశో అశ్వినోఃకామమప్రాః ॥

సర్వామృద్ధి మృధ్నుయామితి తంవై తేజసైవ పురస్తాత్పర్య భవ
చ్ఛన్దోభి ర్మధ్యతోక్షరై రుపరిష్టాద్గాయత్ర్యా సర్వతో ద్వాదశాహం పరిభూయ
సర్వామృద్ధి మార్ఘ్నోత్సర్వామృద్ధి మృధ్నోతి య ఏవంవేద ॥

ఓంఋధ్యాస్మ హవ్యైర్నమసోపసద్య । మిత్రందేవం మిత్రధేయన్నో
అస్తు। అనూరాధాన్ హవిషావర్ధయన్తః। శతంజీవేమ శరదస్సవీరాః॥

త్రీణి త్రీణివై దేవానామృద్ధాని । త్రీణిఛన్దాగ్ంసి । త్రీణి సవనాని ।
త్రయ ఇమేలోకాః । ఋధ్యా మేవతద్వీర్య ఏషు లోకేషు ప్రతితిష్ఠతి ॥

క్రింది వాక్యోపవాక్యములను యజమాని, సభాసదులు పలుకవలెను.

యజమానః - ఓం ఋద్ధిం భవన్తో బ్రువన్తు ।

బ్రాహ్మణాః- ఓంఋధ్యతామృద్ధిస్సమృద్ధిః ॥

ప్రాక్కలశే ఉదక నినయనమ్

తరువాత యజమాని ఎడమచేతితో దక్షిణకలశను దానిమీదనుండి కుడి
చేతితో ఉత్తర కలశను వ్యత్యస్తముగాపట్టుకొని, సమముగామార్చి, ముఖమువరకు
సమానముగాఎత్తి అచ్చటనుండి క్రిందివాక్యములుచెప్పుచూ రెండుధారలూ ఒక్కటి
గా తూర్పు కలశయందు పడునట్లు ఉదకమును విడుచుచుండవలెను.

వామదక్షిణహస్తాభ్యాం దక్షిణోత్తరకలశౌ యుగపద్గృహీత్వా। ముఖ
సమముద్ధృత్య । తాభ్యాం సన్తతం ధారాద్వయం ప్రాక్కలశే నిషిఞ్చతి॥

స్వస్తి పుణ్యాహ సమృద్ధిరస్తు । వర్షశత సమ్పూర్ణమస్తు । గోత్రాభి

వృద్ధిరస్తు । శాన్తిః పుష్టిశ్చాస్తు । శుభగ్ం శుభమస్తు ।పునరపి గోబ్రాహ్మ
ణేభ్యశ్శుభం భవతు । సర్వసమ్పదస్తు ॥

పిమ్మట ఆకలశలను పూర్వమువలెనే యథాస్థానమందు ఉంచవలెను.

కలశౌ యథాస్థానే సంస్థాప్య॥

శుద్ధి మన్త్రాః

క్రిందిమంత్రములు చెప్పుచూకలశలను అభిమంత్రణముచేయవలెను.

ఓంశుచీవోహవ్యా మరుతశ్శుచీనాగ్ం శుచిగ్ంహినో మ్యధ్వరగ్ం
శుచిభ్యః ఋతేనసత్యమృతసాప ఆయఇచ్ఛుచిజన్మాన శ్శుచయఃపావకాః॥
అగ్నిశ్శుచి వ్రతతమ శ్శుచిర్విప్ర శ్శుచిఃకవిః । శుచీరోచత ఆహుతః ।
ఉదగ్నే శుచయస్తవ శుక్రాభ్రాజన్త ఈరతే । తవజ్యోతీగ్‌ష్యర్చయః ॥

ఏతోన్విన్ద్రగ్ంస్తవామ శుద్ధంశుద్ధేనసామ్నా । శుద్ధైరుక్థైర్వా వృధ్వాంసం
శుద్ధ ఆశీర్వాన్‌మమత్తు । ఇన్ద్రశుద్ధోనఆగహి శుద్ధశ్శుద్ధాభిరూతిభిః శుద్ధో
రయింనిధారయ శుద్ధోమమద్ధిసోమ్యః ॥ ఇన్ద్ర శుద్ధోహినోరయిం శుద్ధోరత్నా
ని దాశుషే । శుద్ధో వృతాణి జిఘ్నసే శుద్ధోవాజం సిషాససి ॥

బ్రాహ్మణేష్వమృతగ్ం హితమ్ ॥

మార్జనమ్

బ్రహ్మగారు క్రిందిమంత్రములుచెప్పుచూ మామిడిచిగుళ్ళచే తూర్పుకలశ
యందలి ఉదకమును యజమానదంపతులపైచల్లవలెను.

ఓంయేనదేవాః పవిత్రేణ । ఆత్మానం పునతేసదా । తేనసహస్ర

ధారేణ । పావమాన్యః పునన్తుమా । ప్రాజాపత్యం పవిత్రమ్ । శతోద్యామగ్ం
హిరణ్మయమ్ । తేనబ్రహ్మ విదోవయమ్ । పూతం బ్రహ్మపునీమహే ।
ఇన్ద్రస్సునీతీ సహమాపునాతు । సోమస్స్వస్త్యా వరుణస్సమీచ్యా । యమోరాజా
ప్రమృణాభిః పునాతుమా । జాతవేదా మోర్జయన్త్యాపునాతు ॥

దిఙ్మార్జనమ్

పిమ్మట తూర్పుకలశయందలి ఉదకమును క్రిందిమంత్రములు చెప్పుచూ
తూర్పుమొదలుకొని ఐదుదిక్కులకూ మామిడిచిగుళ్ళచేచల్లవలెను.

ఓంప్రాచ్యాం దిశిదేవా ఋత్విజోమార్జయన్తామ్ ।
దక్షిణాయాం దిశిమాసాః పితరోమార్జయన్తామ్ ।
ప్రతీచ్యాం దిశిగృహాః పశవో మార్జయన్తామ్ ।
ఉదీచ్యాం దిశ్యాప ఓషధయో వనస్పతయో మార్జయన్తామ్ ।
ఊర్ధ్వాయాందిశి యజ్ఞస్సంవత్సరో యజ్ఞపతి ర్మార్జయన్తామ్ ॥

యజమాని క్రిందివాక్యముచెప్పి సభాసదులకు దక్షిణఈయవలెను.

ఏతేభ్యో బ్రాహ్మణేభ్యో నానాగోత్రేభ్యో నానానామభ్యః శ్రీలక్ష్మీనారా
యణ ఉమామహేశ్వర ఆదిత్యాదినవగ్రహస్వరూపేభ్యః స్వస్తిపుణ్యాహవాచ
న మన్త్రజపదక్షిణాం మనసోత్సాహ పరిమితహిరణ్యం సంప్రదదేనమమ॥

యజమాని క్రిందిమంత్రములు పూర్తిఅగునంతవరకు తూర్పుకలశను
అభిమంత్రించవలెను.

ఓంవాస్తోష్పతే ప్రతిజానీ హ్యస్మాన్త్స్వావేశో అనమీవో భవానః

యత్వేమహే ప్రతితన్నో జుషస్వ శంనఏధిద్విపదే శంచతుష్పదే ॥

వాస్తోష్పతే శగ్మయా సగ్ంసదాతే సక్షీమహి రణ్వయా గాతుమత్యా।

అవఃక్షేమ ఉతయోగే వరన్నో యూయంపాత స్వస్తి భిస్సదానః॥

వాస్తోష్పతే ప్రతరణోన ఏధి గోభిరశ్వేభిరిన్దో।

అజరాసస్తే సఖ్యే స్యామ పితేవ పుత్రాన్ప్రతినో జుషస్వ ॥

అమీవహా వాస్తోష్పతే విశ్వా రూపాణ్యా విశన్న్।

సఖా సుశేవ ఏధినః ॥ శుభగ్ం శుభమ్ ॥

స్వస్త్యయనన్తార్క్ష్య మరిష్టనేమిం మహద్భూతం వాయసందేవతా

నామ్। అసురఘ్న మిన్ద్రసఖం సమత్సు బృహద్యశోనావ మివారుహేమ ॥

అంహోముచమాఙ్గిర సజ్ఞయఋచ్ఛస్వస్త్యాత్రేయం మనసాచతార్క్ష్యమ్ ।


ప్రయతపాణి శ్శరణం ప్రపద్యే స్వస్తి సమ్బాధేష్వ భయంనో అస్తు ॥ శుభగ్ం

శుభమ్ ॥

శ్లో॥ అరిష్ట నిరసనేశాన్యే శామ్యాని త్రీణినైర్ఋతౌ ।
అన్యదేశే జలం దద్యాత్పుత్రదారా ధనక్షయమ్ ॥

అరిష్టనిరసనమస్తు। యత్పాపం తత్ప్రతిహతమస్తు। అను రెండు వాక్యములచే ఈశాన్యమునను, శామ్యన్తు ఘోరాణి। శామ్యన్తు పాపాని। శామ్యన్తు ఈతయః అనుమూడు వాక్యములచే నిర్ఋతి దిక్కుననూ ఉదకమును విడవవలెను. లేనిచో యజమానియొక్క పుత్ర,భార్య,ధనాదులు నశించును.

పుణ్యాహవాచనం సమాప్తమ్.



అగ్నిముఖప్రకరణమ్

ప్రతిహోమమునకూ ముందు,వెనుకలయందు చేయుప్రక్రియయే

అగ్నిముఖమ్

అగ్నిముఖములో ముఖ్యవిషయముల వివరణ, అగ్నిముఖ కారికలు, పాత్రాసాదనపటములకు పరిశిష్టములో *379*పేజినుండి చూడుడు.

సూ ॥ అథకర్మాణ్యాచారాద్యాని గృహ్యన్తే ॥

ఆచమ్య...ప్రాణానాయమ్య శ్రీపరమేశ్వరప్రీత్యర్థం (**అముకం**) కర్మకరిష్యే॥

(అముకం) = ఏకర్మకొరకై సంకల్పించుచున్నారో ఆకర్మపేరు చెప్పవలెను

స్థణ్డిలకరణమ్

అగ్నిస్థాపనచేయుచోట బియ్యపుపిండితో ప్రాదేశమాత్రముగా సమచతురస్రముగా స్థండిలముచేయవలెను.

ప్రాదేశముఅనగా బ్రొటనవ్రేలు, చూపుడువ్రేళ్ళయొక్క మధ్యకొలత.

సూ॥ యత్రాగ్నిస్థాప్యతేతత్ర శ్వేతతన్డులచూర్ణేన ప్రాదేశమాత్రం చతురస్రమం స్థణ్డిలం కల్పయిత్వా ॥

ఉల్లేఖనమ్

పైవిధముగాచేసిన స్థండిలముపై రెండుదర్భలతో (ఆరు) రేఖలుగీయవలెను.

ఉల్లేఖనపఠము

6 5 4

3 2 1

తూర్పుసమాప్తిగాగీయు మూడురేఖలలో మొదటి రేఖ దక్షిణముననూ,రెండవరేఖమధ్యను, మూడవరేఖఉత్తరముననూ, పడమటఆరంభించి, తూర్పుసమాప్తిగా గీయవలెను.

ఉత్తరసమాప్తిగాగీయు మూడురేఖలలో మొదటిరేఖ పశ్చిమముననూ,రెండవరేఖమధ్యను, మూడవరేఖతూర్పుననూ దక్షిణమునఆరంభించి ఉత్తరసమాప్తిగాగీయవలెను.

పిమ్మట ఉల్లేఖనచేసినదర్భలను, అక్షతలనూచేతితోపట్టుకొని, ఉదకము వేసుకొని, ఆఅక్షతోదకములలోకొంచెము బోర్లించినచేతితో స్థండిలముపైచల్లి, మిగిలినఉదకమును వేరుగాఒకచోటఉంచవలెను.

ఉల్లేఖనచేసినదర్భలను మధ్యకు నిలువుగచీల్చి నిరుఋతిదిక్కునపార వేసిఉదకమును ముట్టుకొనుటఆచారము.

సూ ॥ ద్వాభ్యాం దర్భాభ్యాముల్లిఖ్య। ప్రాచీః పూర్వముదక్సంస్థం దక్షిణా రమ్భమాలిఖేత్। అథోదీచీః పురస్సంస్థంపశ్చిమారమ్భ మాలిఖేత్। అవా క్కరోభ్యుక్ష్య ॥

అగ్ని నిధానమ్

అగ్నినితెచ్చునపుడు ఒకపాత్రయందు అగ్నినిఉంచి దానిపైమరియొక పాత్రనుబోర్లించితెచ్చి స్థండిలసమీపమునఉంచవలెను. అట్లుతెచ్చినఅగ్నిపై ఉంచినమూతనుతిరుగదీసి, పిమ్మటఅగ్నిని తనకుఅభిముఖముగా స్థండిలము పై ప్రతిష్ఠించి, అగ్నినితీసుకువచ్చిన పాత్రలపై ఇదివరలో స్థండిలముపై చల్లగా మిగిలినఉదకమును చేతులుపైకిఉండునట్లుగాపైకి ఎగజిమ్మిపాత్రలుచల్లారు నట్లుచేయవలెను.

సూ ॥ నిధాయవహ్నిమ్ । ఉత్సిచ్యతేవోక్షణ తోయశేషమ్ ॥

ఉదకపాత్ర నినయనమ్

పరిస్తరణలకువెలుపల ఒకఉదకపాత్రను తూర్పుదిక్కున లేదా ఉత్తర దిక్కునఉంచవలెను. దీనినే ప్రాక్తోయము అందురు.

సూ॥ప్రాక్తోయమన్యంనిదధాత్యుదగ్వా యథాబహిస్స్యాచ్చపరిస్తరాణామ్॥

జ్వాలాకరణమ్

స్థండిలముపైప్రతిష్ఠించిన అగ్నినిసమిధలచేప్రజ్వలింపజేసి క్రింది మంత్రముచెప్పి ఒకసమిధను అగ్నియందువేయవలెను.

సూ॥ అగ్నిమిధ్వా ॥ ఓం భూర్భువస్సువరోమ్ ॥

అగ్ని ప్రార్థన

క్రిందిమంత్ర, శ్లోకములనుచెప్పుచూ అగ్నిని ప్రార్థించవలెను.

ఓంచత్వారిశృఙ్గాత్రయో అస్యపాదా ద్వేశీర్షే సప్తహస్తాసో అస్య త్రిధాబద్ధో వృషభోరోరవీతి మహోదేవో మర్త్యాగ్ం ఆవివేశ॥

శ్లో ॥ సప్తహస్త శ్చతుశ్శృఙ్గ స్సప్తజిహ్వా ద్విశీర్షకః ।
త్రిపాత్ప్రసన్నవదనః సుఖాసీన శ్శుచిస్మితః ॥
స్వాహాన్తు దక్షిణేపార్శ్వే దేవీంవామే స్వధాం తథా ।
బిభ్రద్దక్షిణ హస్తైస్తు శక్తిమన్నం స్రుచం స్రువమ్ ॥
తోమరం వ్యజనం వామై ర్ఘృతపాత్రన్తు ధారయన్ ।
మేషారూఢం జటాబద్ధం గౌరవర్ణం మహౌజసమ్ ॥
ధూమధ్వజం లోహితాక్షం సప్తార్చి స్సర్వకామదమ్ ।
ఆత్మాభిముఖ మాసీనం ఏవం ధ్యాయేద్ధుతాశనమ్ ॥

అక్షతోదక నినయనమ్

అక్షతోదకములనుపట్టుకొని క్రిందిమంత్రముచదివి అగ్నికితూర్పువైపు న విడువవలెను.

ఓంఏషహి దేవఃప్రదిశోఽనుసర్వాఃపూర్వోహి జాతస్సఉగర్భే అన్తః

సవిజాయమానస్స జనిష్యమాణః ప్రత్యఙ్ముఖాస్తిష్ఠతి విశ్వతోముఖః ॥

పిమ్మట క్రిందివాక్యములుచెప్పుచూ తూర్పుముఖముగాఉన్న అగ్నిని తనవైపుకుతిరుగమని తనరెండుచేతులతోనూచూపవలెను.

వా ॥ ప్రాఙ్ముఖాగ్నే మమ అభిముఖోభవ । సుముఖోభవ ।
సుప్రసన్నోభవ । వరదోభవ ॥

సూ॥ యథోక్త జిహ్వయా హవిర్గృహాణ ॥

పరి సమూహనమ్

క్రిందిమంత్రముచెప్పి అగ్నికిఈశాన్యమునుండి ఈశాన్యమునసమాప్తి అగునట్లుఅక్షతోదకములను ప్రదక్షిణముగాచల్లవలెను.

ఓం భూర్భువస్సువః । తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి।
ధియోయోనః ప్రచోదయాత్ ॥

చేతియందు ఉదకమునుఉంచుకొని అగ్నిచుట్టూప్రదక్షిణముగా అలుకవలెను.

సూ॥ సోదకేనపాణినా ప్రదక్షిణమగ్నిం పరిసమూహ్య ॥

క్రింది నామమంత్రములుచెప్పుచూ అగ్నికితూర్పునుండి ఈశాన్యము వరకూ ఎనిమిదిదిక్కులయందూ అక్షతలతోఅలంకరించవలెను.

అలఙ్కృత్య॥౧. అగ్నయేనమః । ౨. హుతవహాయనమః ।
3. హుతాశినేనమః । ౪. కృష్ణవర్త్మనేనమః ।
౫. దేవముఖాయనమః । ౬. సప్తజిహ్వాయనమః ।
౭. వైశ్వానరాయనమః । ౮. జాతవేదసేనమః ॥

పరిస్తరణ విధిః

తూర్పుకొసలైనదర్భలను అగ్నిచుట్టూపరుచవలెను. అగ్నికిదక్షిణోత్తర

దిక్కులయందు పదహారేసిదర్భలను తూర్పుకొసలుగాపరుచవలెను. అగ్నికి తూర్పు, పడమరదిక్కులయందుదర్భలను ఉత్తరకొసలుగాపరుచవలెను. దక్షిణ పరిస్తరణలను తూర్పు పశ్చిమ పరిస్తరణలకు మీదుగాను, ఉత్తరపరిస్తరణలను తూర్పు పశ్చిమ పరిస్తరణలకు క్రిందుగాను శుభకర్మలయందు పరుచవలెను.

సూ॥ ప్రాగగ్రైర్ద ర్భైరగ్నిం పరిస్తృ ణాతి । ప్రాగుదగగ్రైర్వా । దక్షిణానుత్త రాన్కరోతి । ఉత్తరానధరాన్ ॥

పాత్రాసాదనమ్

అగ్నిపరిస్తరణలకుఉత్తరమున తూర్పునకుకొసలుఉండునట్లు పన్నెండు దర్భలను పాత్రాసాదన కొరకై పరుచవలెను.

సూ॥ ఉత్తరేణాగ్నిం ప్రాగగ్రాన్ దర్భాన్సగ్ స్తీర్య ॥

ఆదర్భలపైరెండేసి బోర్లించినపాత్రలను ఆసాదనచేయవలెను. దేవతా హవిర్ధానమందు ఉపయోగించెడు స్రుక్కు మొదలగునవిమాత్రమే రెండేసిగా ఆసాదన చేయవలెను.

సూ॥ ద్వన్ద్వన్యఞ్చిపాత్రాణిప్రయునక్తి । దేవసంయుక్తాని ॥

దేవపాత్రలకు ఉత్తరముగాకొన్నిదర్భలనుపరచి,వాటిపై ఆయాకర్మలలో చెప్పబడిన మనుష్యపాత్ర(మేఖలము,అజినము,దండమువగైరా)లను మొత్తము ఒక్కసారుగా ఆసాదనచేయవలెను.

సకృదేవ మనుష్య సంయుక్తాని ॥

ముందుగా స్రుక్కును, ఆజ్యపాత్రను, వీటికి తూర్పున ప్రోక్షణపాత్రను పూర్ణపాత్రను, వాటికి తూర్పున ఇధ్మమును స్రువమును, ఆసాదనచేయవలెను. (ఈపాత్రలను ఆసాదనచేసిన తరువాత వీటికి ఉత్తరముగా మనుష్యపాత్రలను ఆసాదనచేయవలెను.)

సూ॥ దర్వ్యాజ్యస్థాల్యౌ । ప్రోక్షణపూర్ణపాత్రే । ఇధ్మస్రువావితి ॥

పవిత్రకరణమ్

కొసలుకలవియు, బ్రద్దలుకాని, పొట్టలుకలరెండుదర్భలను ప్రాదేశ మాత్రముగాఉండునట్లు రెండుపవిత్రములు కట్టవలెను.

రెండునూ కలిపి ఒకటిగా కట్టుట ఆచారము.

సూ॥అప్రచ్ఛిన్నాగ్రా వనన్తరగర్భౌదర్భౌ। ప్రాదేశమాత్రౌ పవిత్రే కురుతే॥

ఆ పవిత్రమును, దర్భగాని, సమిధగాని చేతిలోఅడ్డము ఉంచుకొని, ప్రాదేశమాత్రముగా ఉండునట్లు తృంచవలెను. గోళ్ళతోతృంచరాదు. (కనుక చెంబుఅంచున తృంచుచున్నారు.) పిదపఉదకమును ముట్టుకొనవలెను.

సూ॥ తృణంకాష్ఠంవా అన్తర్ధాయ। ఛినత్తి। ననఖేన। అపఉపస్పృశ్య॥

ప్రోక్షణీ సంస్కారః

పవిత్రమును ఉదకములోముంచి, ప్రోక్షణీ పాత్రపై పవిత్రోదకమును చల్లి ఆప్రోక్షణీపాత్రను తిరుగదీసి దానియందు ఉత్తరాగ్రముగా పవిత్రమును ఉంచి ప్రోక్షణీ సంస్కారమును (పూర్వము ఆసాదన చేసిన చోటనే) చేయవలెను.

సూ॥ అద్భిరనుమృజ్య। ప్రోక్షణ్యామవదాయ। ప్రోక్ష్య ॥

ప్రోక్షణపాత్రయందు అక్షతోదకములనుఉంచి, రెండుచేతులను తిరుగ వేసి వాటిఉంగరపువ్రేళ్ళు, మధ్యవ్రేళ్ళు మరియూ బొటనవ్రేళ్ళతోను ఉత్తరాగ్ర ముగాఉన్న పవిత్రమును పట్టుకొని పడమటనుండి తూర్పునకు ప్రోక్షణీఉదకము ను మూడుమార్లు గెంటి, అమంత్రకముగా ప్రోక్షణపాత్రపై చేయివేయవలెను.

సూ ॥ తస్యామక్షతా నపఆనీయ। హస్తయో రఙ్గుష్ఠోప కనిష్ఠికాభ్యాం ఉత్తానాభ్యాం ఉదగగ్రేగృహీత్వా। ప్రాచీస్త్రిరుత్పూయ। అభిమన్త్ర్య ॥

ఆపవిత్రమును చేతితోపట్టుకొని, ఆచేతితో మిగిలినఐదుపాత్రలనూ ముట్టుకొని ఆపాత్రలనుఉత్తరమునకు బిలముకనబడునట్లుతిరుగలీసి పిమ్మట ఇధ్మమునకుకట్టిన త్రాడుముడినివిప్పవలెను.

సూ ॥ సపవిత్రేణపాణినాపాత్రాణిసంమృశ్య। పాత్రాణ్యుద క్ప్రవణముత్తా

నానికృత్వా। ఇధ్మఞ్చ విస్రస్య ॥

తూర్పుగాకొసలుండునట్లు పవిత్రము కుడిచేతితోపట్టుకొని ప్రోక్షణీ పాత్ర యందలిఉదకమును మిగిలినఐదుపాత్రలపై మూడుమార్లుచల్లవలెను. మిగిలిన ఉదకమునుపారబోసి మరలఉదకమునునింపి, ప్రోక్షణీపాత్రను పరిస్తరణ దర్భల కు వెలుపల అగ్నికిదక్షిణముగా ఉంచవలెను.

సూ॥ (పవిత్రేణ పాణినా) త్రిః ప్రోక్షతి। శేషముత్సిచ్య। పునః పూరయిత్వా। ప్రోక్షణీం దక్షిణతోనిధాయ ॥

పూర్ణపాత్ర సంస్కారః

పూర్ణపాత్రయందు పవిత్రమును ఉత్తరమునకు కొసలుఉండునట్లుగా ఉంచి, పూర్ణపాత్రను అగ్నికిపడమటకు తీసుకొనివచ్చి పరిస్తరణలకు వెలుపల పెట్టుకొని దానియందు అక్షతోదకములను ఉంచి, ఉత్తరాగ్రమైన పవిత్రముచేత (ప్రోక్షణీ పాత్రవలెనే) మూడుమార్లుగెంటి పవిత్రముతోసహితము పూర్ణపాత్రను తనముఖమువరకుఎత్తి అగ్నికిఉత్తరమున పాత్రాసాదనదర్భలకు దక్షిణమున పన్నెండుదర్భలనుపరచి వాటిపైపూర్ణపాత్రనుఉంచి, ఎనిమిదిదర్భలచే పూర్ణపాత్ర ను కప్పవలెను.

సూ॥ పూర్ణపాత్ర మాదాయాపరేణాగ్నిం పవిత్రాన్తర్హితే పాత్రేఅప ఆనీయ। ఉదగగ్రాభ్యాం పవిత్రాభ్యాం త్రిరుత్పూయ। ముఖసమముద్ధృత్య। సమం ప్రాణైర్భూత్వోత్త రేణాగ్నిందర్భేషు సాదయిత్వా। దర్భైఃప్రచ్ఛాద్య ॥

బ్రహ్మాసన విధిః

బ్రహ్మగారిని అగ్నికిదక్షిణమున మూడుదర్భలపై కూర్చుండచేయవలెను. (అస్మిన్ అనుచోట కర్మపేరు చెప్పవలెను.) బ్రహ్మగారు **సుఖాసనమ్** అని ప్రతి వచనము పలుకవలెను.

సూ॥ బ్రాహ్మణం దక్షిణతోదర్భేషునిషాద్య। (అస్మిన్)కర్మణి త్వంబ్రహ్మా భవ। బ్రహ్మణః ఇదమాసనమ్ ॥ సుఖాసనమ్ ॥ ఇతి ప్రతివచనమ్ ॥

ఆజ్యపాత్ర సంస్కారః

పిమ్మటపవిత్రమును ఆజ్యపాత్రయందుఉంచి, పవిత్రముతోసహా ఆజ్య పాత్రను అగ్నికిపడమటగాఉంచి, కరిగించినఆజ్యమును ఆపాత్రలో పోయ వలెను. ఆజ్యపాత్రకుఉత్తరమున అగ్నికణములనుఉంచి వాటి పైఆజ్యపాత్రను ఉంచవలెను. ఒకదర్భనుమండించి, ఆమంటనుఆజ్యమునందు ప్రకాశించు నట్లుచేయవలెను. పిదపఉదకముముట్టుకొనవలెను.

సూ॥ అపరేణాగ్నిం పవిత్రాన్తర్హితాయా మాజ్యస్థాల్యా మాజ్యం నిరూప్య। ఆజ్యంవిలాప్య । ఉదీచోఙ్గారాన్నిరూహ్య । తేష్వధిశ్రిత్య । జ్వలతా తృణే నాథోగామిన్యాదీప్య । ఆజ్యే ప్రతిఫలీకృత్య। అపఉపస్పృశ్య ॥

అరంగుళముపొడవుఉండునట్లు రెండుదర్భకొనలనుఒక్కమారుగా తృంచి, ఉదకముచేతడిపి, దులిపి, ఉదకముముట్టుకొని ఆదర్భకొనలను ఆజ్య మునందుఉంచవలెను. ఒకదర్భనుకాల్చి, మండుచున్నఆదర్భను (హోమము చేయుహవిస్సు/పేలాలువగైరాద్రవ్యములతోసహా) ఆజ్యపాత్రచుట్టూమూడు మార్లు త్రిప్పవలెను. పిమ్మటఉదకముముట్టుకొనవలెను.

సూ॥ ద్వేదర్భాగ్రే తృణమన్తర్ధాయ । సృకృత్రృచ్ఛిద్య । ప్రక్షాళ్య। ప్రత్యస్య। అపఉపస్పృశ్య । ఆజ్యేప్రాశ్య । (చరుణా/లాజైః సహ) త్రిః పర్యగ్ని కృత్వా ॥ అపఉపస్పృశ్య ॥

ఆజ్యపాత్రనుఉత్తరదిక్కునకుదింపి, అచ్చటిఅగ్నికణములనుమరలఅగ్ని యందువేయవలెను.

సూ॥ ఉదగుద్వాస్య । అఙ్గారాన్ప్రత్యూహ్య ॥

ఉత్తరాగ్రములైనపవిత్రదర్భలచేత ఆజ్యమునుమూడుమార్లుప్రవహింప చేయవలెను. (తూర్పునఆరంభించి పడమటకురానిచ్చి మరలతూర్పునసమాప్తి యగునట్లుచేయవలెను.) పవిత్రముముడినివిప్పి, ఆదర్భలనుతడిపి, దులిపి,

తూర్పుకొసలుగా, ముందుకొసలు, తరువాతపొట్టలు, తరువాతమొదళ్ళు క్రమ ముగామండునట్లు అగ్నిలోవేయవలెను.

సూ॥ ఉదగగ్రాభ్యాం పవిత్రాభ్యాం పునరాహారమాజ్యం త్రిరుత్పూయ। (ప్రాగారభ్య పశ్చాన్నీత్వా పునఃప్రాగేవ సమాప్తిః) పవిత్రగ్రన్థిం విస్రస్య। ప్రక్షాళ్య । ప్రత్యస్య । ప్రాగగ్రమగ్నౌ పవిత్రే అనుప్రహరతి ॥

స్రుక్స్రువ సంస్కారః

హోమముచేయుపాత్రలను (స్రుక్కు, స్రువము) అగ్నియందుకాచి మూడుదర్భకొసలచేతుడిచి మరలకాచి దర్భలతోవాటి పైఉదకముచల్లి స్రుక్కు నకుఉత్తరముగా స్రువమునుఉంచవలెను. ఈదర్భలనుఉదకముతోతడిపి, తుడి చి అగ్నిలోవేయవలెను.

సూ॥ యేనజుహోతితద(స్రుక్స్రువావ)గ్నౌ ప్రతితప్య । త్రిభిర్దర్భాగ్రై స్సంమృజ్య । పునఃప్రతితప్య । ప్రోక్ష్య । స్రువముత్తరతోనిధాయ । దర్భా నద్భిస్సగ్గ్ స్పృశ్యాగ్నౌప్రహరతి ॥

ఇధ్మ సంస్కారః

ఇధ్మమును ఎడమచేతియందుఉంచుకొని పరిధులను, ఆఘార సమిధ లను అగ్నికినాలుగుదిక్కులయందు దిగువచెప్పినవిధముగాఉంచవలెను.

సూ॥ ఇధ్మమాదాయ పరిధీన్ పరిదధాతి ॥

లావుగాఉండుసమిధ పడమటను, సన్నముగా పొడవుగలసమిధ దక్షిణ మున, కొంచెము సన్నము, పొట్టిగాయున్నసమిధ ఉత్తరమున, పడమట ఉంచు సమిధ ఉత్తరాగ్రముగాను, దక్షిణోత్తరములలోఉంచు సమిధలు తూర్పు కొసలుగా ఉండునట్లును, దక్షిణోత్తర పరిధులను పడమట పరిధికి తగులునట్లుగా పరుండు నట్లుగా ఉంచవలెను.

సూ॥ స్థవిష్ఠోమధ్యమః । అణీయాన్ద్రాఘీయాన్దక్షిణార్ధ్యః। అణిష్ఠో హ్రసిష్ఠ

ఉత్తరార్ధ్యః । ఉదగగ్రం మధ్యమమ్ । ప్రాగగ్రావితరౌ మధ్యమపరిధి

ముపస్పృశ్య ॥

తూర్పువైపున రెండు ఆఘారసమిధలను నిలచియుండునట్లు ఉంచవలెను.

సూ॥ పూరస్తాదూర్ధ్వే ఆఘార సమిధావా దధాతి ॥

పూర్వ పరిషేచనమ్

హోమముచేయువారు వారికుడిచేతియందు ఉదకముఉంచుకొని అగ్ని చుట్టూ ఉదకముపడునట్లు క్రిందివిధముగా పరిషేచనచేయవలెను.

సూ॥ అగ్నిం పరిషిఞ్చతి ॥

క్రిందివాక్యముచెప్పి అగ్నికిదక్షిణమున పడమటదిక్కునఆరంభించి తూర్పుసమాప్తిగాపడునట్లు ఉదకముచల్లవలెను.

అదితేఽనుమన్యస్వ (ఇతి దక్షిణతః ప్రాచీనమ్)

క్రిందివాక్యముచెప్పి అగ్నికిపడమటదిక్కున దక్షిణమునుంచిఉత్తరము వరకుపడునట్లు ఉదకముచల్లవలెను.

అనుమతేఽనుమన్యస్వ (ఇతి పశ్చాదుదీచీనమ్)

క్రిందివాక్యముచెప్పి అగ్నికిఉత్తరదిక్కున పడమటనుండితూర్పువరకు పడునట్లు ఉదకముచల్లవలెను.

సరస్వతేఽనుమన్యస్వ (ఇత్యుత్తరతః ప్రాచీనమ్)

క్రిందివాక్యముచెప్పి అగ్నికిఈశాన్యముమొదలు ఈశాన్యమువరకు ప్రదక్షిణముగాపడునట్లు ఉదకముత్రిప్పవలెను.

దేవసవితః ప్రసువ (ఇతి సమన్తమ్) పరిషిచ్య ॥

ఇధ్మాధానమ్

స్రువముచేఆజ్యమునుతీసుకొని, ఇధ్మముపైఅభిఘరించి, ఇధ్మముపై

అక్షతలువేసి, తానుశిరమునఅక్షతలుధరించి తనభార్యకుధరింపజేసి, బ్రహ్మ గారిశిరస్సుపై అక్షతలువేయవలెను.

సూ॥ స్రువేణేధ్మమభిఘార్య । ఇధ్మమలఙ్కృత్య । స్వయమలఙ్కృత్య । బ్రహ్మాణమలఙ్కృత్య ॥

క్రిందిమంత్రము, వాక్యములనుచెప్పి, (అముకఅనుచోట ఏకర్మచేయు చున్నారో ఆకర్మపేరుచెప్పి) **ఆధత్స్వ**అనిఅగ్నియందు ఇధ్మమునువేయవలెను. (ఇధ్మాధానముఅమంత్రకముగాచేయమని సూత్రమందుచెప్పబడినను) క్రింది విధముగాచేయుట (అభిఘారణాలంకారములు) ఆచారముగాఉన్నది.

ఓంచత్వారిశృఙ్గాత్రయో అస్యపాదా ద్వేశీర్షే సప్త హస్తాసో అస్య । త్రిధాబద్ధో వృషభోరోరవీతి మహోదేవో మర్త్యాగ్ం ఆవివేశ ॥

అస్మిన్ **(అముక)** హోమే బ్రహ్మన్ ఇధ్మమాధాస్యే । ఆధత్స్వ ॥

ఇధ్మమునకుకట్టినత్రాడును పూర్ణపాత్రయందుఉంచి, తదుపరి బ్రహ్మ గారు యజమానులశిరస్సులపై అక్షతలువేయవలెను.

సూ॥ ఇధ్మరజ్జుం పూర్ణపాత్రే నిధాయ ॥

ఇధ్మాధానముహూర్తస్సుముహూర్తో ఽస్తు ॥

ఆఘారములుఅను రెండుహోమములు దర్శపూర్ణ మాసములలోవలెనే అమంత్రకముగా చేయవలెను.

సూ॥ ఆఘారావాఘారయతి దర్శపూర్ణ మాసవత్తూష్ణీమ్ ॥

ఆఘార హోమమ్

స్రువముతోఆజ్యమును ఒకమారుస్రుక్కుయందుంచి మరలస్రువము తోఆజ్యమునుతీసుకొని ముందుగాస్రువమునందలిఆజ్యమును తరువాత స్రుక్కు యందలిఆజ్యమును దిగువచెప్పబడురీతిన హోమముచేయవలెను.

సూ॥స్రువేణాజ్యమాదాయస్రుచంపూరయిత్వాపునస్స్రువేణాజ్యమాదాయ॥

పశ్చిమ, ఉత్తరపరిధులమధ్యనుంచి (వాయవ్యమునుండి) ఆగ్నేయ మూలకు స్రువమునందలిఆజ్యము ఎడతెగనిధారగాహెూమముచేసి దిగువ త్యాగముమనస్సున పలుకవలెను.

సూ॥ ఉత్తరపరిధి సన్ధిమన్వవహృత్య దక్షిణతః ప్రాఞ్చమృజుగ్ం సన్తత మాఘారయతి ప్రాగవసానమ్ ॥ (వాయవ్యాది ఆగ్నేయాన్తమ్) ॥

త్యా :- **ప్రజాపతయఇదంనమమ** ॥

పశ్చిమ, దక్షిణ పరిధిమధ్యనుంచి (నైర్‌ఋతినుండి) తూర్పు, ఉత్తర మధ్యభాగము (ఈశాన్యము) వరకు స్రుక్కుయందలి ఆజ్యమును ఎడతెగని ధారగా హెూమము చేయవలెను. (సకృద్గృహీతమే ఆచారముగా ఉన్నది) పిదప త్యాగమును పలుకవలెను.

సూ॥ ఇతర పరిధిసన్ధి మన్వవహృత్యోత్తరతః ప్రాఞ్చమృజుగ్ం సన్తత మాఘారయతి ॥ (నైర్‌ఋత్యాదీశానాన్తమ్) ॥

త్యా॥ **ఇన్ద్రాయేదంనమమ** ॥ (ఆజ్యభాగౌ చక్షుషీవా)

<u>చక్షుషీ హోమాః</u>

క్రిందిరెండు హెూమములు స్రుక్కుయందుస్రువముతో నాలుగు (పంచా ఋషేయులు ఐదు)మార్లు ఆజ్యముగ్రహించి స్రుక్కుతోహెూమము చేయవలెను.)

అథాజ్యభాగౌ జుహెూతి ॥ ఏకమ్ । ద్వే । త్రీణి । చత్వారి । (పఞ్చ) ॥

క్రింది హెూమమును అగ్నిలోఈశాన్యభాగమున వృత్తాకారముగా త్రిప్పు చూచేసి, త్యాగముచెప్పవలెను.

ఓంఅగ్నయే స్వాహా ॥ **ఉత్తరార్ధపూర్వార్ధేఅగ్నయఇదంనమమ**॥

ఏకమ్ । ద్వే । త్రీణి । చత్వారి । (పఞ్చ) ॥

క్రింది హెూమమును అగ్నిలో ఆగ్నేయభాగమున వృత్తాకారముగా త్రిప్పు చూ వెనుకటిదానికి సమముగాఉండునట్లుచేసి, త్యాగముచెప్పవలెను.

ఓం సోమాయస్వాహా ॥ **దక్షిణార్ధపూర్వార్ధేసోమాయేదంనమమ**॥

<u>పై హెూమములతరువాత ఏకర్మచేయుచున్నారో ఆకర్మకుసంబంధించి న హెూమములు అచ్చటచెప్పబడిన రీతిలోచేయవలెను. ఆజ్యహోమమైనచో పైవిధముగానేఆజ్యమును నాలుగు(ఐదు)మార్లుగ్రహించి, హోమముచేయ వలెను. చరువుమొదలగు ద్రవ్యహోమములైనచో క్రిందివిధముగాఅవదానము చేసి, పిమ్మటహోమముచేయవలెను.</u>

సూ॥ సమం పూర్వేణయథోపదేశం ప్రధానాజ్యాహుతీర్ హుత్వా॥

స్రుక్కుయందుస్రువముతో ఆజ్యమునుఅభిఘరించి, హోమముచేయు ద్రవ్యములను రెండు(పంచాఋషేయులు మూడు)మార్లు స్రుక్కుయందు ఉంచి, మరలఅభిఘరించి, మంత్రమునుఉచ్చరించి, స్వాహాంతమునందు ఆద్రవ్యముల ను అగ్నిలోహోమముచేసి, పిమ్మటత్యాగముచెప్పవలెను.

సూ ॥ దర్వ్యాముపస్తీర్య । చరుమధ్యా ద్విరవదాయ । అభిఘార్య॥

అగ్నయే స్వాహా ॥ **అగ్నయఇదంనమమ** ॥

వెనుకటివలెనేస్రుక్కుయందు స్రువముతోఆజ్యమును అభిఘరించి, హోమముచేయు ద్రవ్యములను రెండు(పంచాఋషేయులుమూడు)మార్లు స్రుక్కు యందుఉంచి, మరలఅభిఘరించి, మంత్రమునుఉచ్చరించి, స్వాహాంతము నందు ఆద్రవ్యములను అగ్నిలోహోమముచేసి, పిమ్మటత్యాగముచెప్పవలెను.

<u>ఇట్లే ప్రధానమైన అన్నిహోమములూ చేయవలెను.</u>

దర్వ్యాముపస్తీర్య । చరుమధ్యాద్విరవదాయ । అభిఘార్య ॥

ఓంగణానాంత్వా .....సాదనగ్గ్స్వాహా ॥**గణపతయఇదంనమమ**॥

<u>చేయదలచిన అన్ని హోమములూ పూర్తి అయిన పిదప</u> స్రుక్కుయందు స్రువముతో ఆజ్యమునుఅభిఘరించి, హోమముచేయుద్రవ్యములను ఎక్కువగా ఒక్కమారు స్రుక్కుయందుఉంచి, మరలరెండుమార్లుఅభిఘరించి, క్రిందిమంత్ర మునుఉచ్చరించి, స్వాహాంతమునందుఆద్రవ్యములను అగ్నిలోహోమముచేసి, పిమ్మటత్యాగముచెప్పవలెను.

సూ ॥ దర్వ్యాముపస్తీర్య ఉత్తరార్ధాథ్సకృథ్స్విష్టకృదేవదాయ। ద్విరభిఘార్య।

హవ్యవాహ మభిమాతి షాహమ్ । రక్షోహణం పృతనాసు జిష్ణుమ్।
జ్యోతిష్మన్తం దీద్యతం పురన్ధిమ్ । అగ్నిగ్గ్స్విష్ట కృత మాహువేమ । స్విష్టమగ్నే అభితత్పృణాహి । విశ్వాదేవ పృతనా అభిష్య । ఉరున్నఃపన్థాం ప్రదిశన్విభాహి। జ్యోతిష్మద్ధే హ్యజరన్న ఆయుస్స్వాహా ॥ అగ్నయేస్విష్టకృతఇదంనమమ॥

చేయవలసినహోమములు అన్నియూపూర్తిఅయిన తరువాత (హవిస్సు మొదలగుద్రవ్యహోమమైనచో స్విష్టకృత్తునుచేసి), పిదపఇధ్మమునకుకట్టిన త్రాడు ను ఉదకమునందుతడిపి, దులిపి, అగ్నియందుఉంచి, త్యాగమునుచెప్పి, ఉదక మును ముట్టుకొని, పిమ్మట జయాదులు, రాష్ట్రభృతులు, ప్రజాపతి హోమము విరళముగా వ్యాహృతి హోమములు స్విష్టకృద్ధోమము స్రువముతోచేయవలెను.

సూ॥ (స్రువేణ) జయాభ్యాతానాన్ రాష్ట్రభృతః ప్రాజాపత్యామ్ । వ్యాహృ తీర్వ్యహృతా స్సావిష్టకృత మిత్యుపజుహోతి ॥ ఇధ్మ సన్నహనా న్యధ్భిస్సగ్గ్ స్పృశ్యాగ్నౌ ప్రహరతి ॥రుద్రాయతన్తిచరాయేదంనమమ ॥ అపఉపస్స్పృశ్య॥

క్రిందివాక్యమునుపలికి, ఉదకమునుముట్టుకొని, జయాదిహోమము లు స్రువముతోచేయవలెను.

కర్మసమృద్ధ్యర్థం వృద్ధికామః స్రువేణజయాది హోమం కరిష్యే॥

జయాదయః

<u>ఆదౌ జయాః</u>

౧) ఓం చిత్తఞ్చ స్వాహా ॥ చిత్తాయేదంనమమ ॥

౨) చిత్తిశ్చ స్వాహా ॥ చిత్త్యాఇదంనమమ ॥

౩) ఆకూతఞ్చ స్వాహా ॥ ఆకూతాయేదంనమమ ॥

౪) ఆకూతిశ్చ స్వాహా ॥ ఆకూత్యాఇదంనమమ ॥

౫) విజ్ఞాతఞ్చ స్వాహా ॥ విజ్ఞాతాయేదంనమమ ॥

౬) విజ్ఞానఞ్చ స్వాహా ॥ విజ్ఞానాయేదంనమమ ॥

౭) మనశ్చ స్వాహా ॥ మనసఇదంనమమ ॥

౮) శక్వరీశ్చ స్వాహా ॥ శక్వరీభ్యఇదంనమమ ॥

౯) దర్శశ్చ స్వాహా ॥ దర్శాయేదంనమమ ॥

౧౧) పూర్ణమాసశ్చ స్వాహా ॥ పూర్ణమాసాయేదంనమమ ॥

౧౨) బృహచ్చ స్వాహా ॥ బృహతఇదంనమమ ॥

౧౩) రథన్తరఞ్చ స్వాహా ॥ రథన్తరాయేదంనమమ ॥

౧౪) ప్రజాపతిర్జయానిన్ద్రాయ వృష్ణే ప్రాయచ్ఛదుగ్రః పృతనాజ్యేషు తస్మై విశస్సమనమన్త సర్వాస్సఉగ్ర స్సహిహవ్యో బభూవస్వాహా ॥

ప్రజాపతయఇదంనమమ ॥

అభ్యాతానాః

సుక్కుయందు

౧. అగ్నిర్భూతానా మధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

భూతానామధిపతయేఅగ్నయఇదంనమమ ॥

౨. ఇన్ద్రో జ్యేష్ఠానా మధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

జ్యేష్ఠానామధిపతయేఇన్ద్రాయేదంనమమ ॥

౩. యమః పృథివ్యా అధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

పృథివ్యాఅధిపతయేయమాయేదంనమమ ॥

౪. వాయురన్తరిక్షస్యాఽధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

అన్తరిక్షస్యాధిపతయేవాయవఇదంనమమ ॥

౫. సూర్యో దివోఽధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

దివోఽధిపతయేసూర్యాయేదంనమమ ॥

౬. చన్ద్రమా నక్షత్రాణామధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

నక్షత్రాణామధిపతయేచన్ద్రమసఇదంనమమ ॥

౭. బృహస్పతిర్బ్రహ్మణోఽధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

బ్రహ్మణోఽధిపతయేబృహస్పతఇదంనమమ ॥

౮. మిత్రస్సత్యానా మధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

సత్యానామధిపతయేమిత్రాయేదంనమమ ॥

౯. వరుణోఽపామధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యామాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

అపామధిపతయేవరుణాయేదంనమమ ॥

౧౦. సముద్రస్స్రోత్యానా మధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

స్రోత్యానామధిపతయేసముద్రాయేదంనమమ ॥

౧౧. అన్నగ్ం సామ్రాజ్యానా మధిపతి తన్మావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాం పురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్

స్వాహా ॥ సామ్రాజ్యానామధిపతినేఽన్నాయేదం న మమ

౧౨. సోమ ఓషధీనామధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా

మాశిష్యస్యాంపురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

ఓషధీనామధిపతయేసోమాయేదంనమమ ॥

౧౩. సవితాప్రసవానా మధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా

మాశిష్యస్యాంపురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

ప్రసవానామధిపతయేసవిత్రఇదంనమమ ॥

౧౪. రుద్రః పశూనా మధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా

మాశిష్యస్యాంపురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

పశూనామధిపతయేరుద్రాయేదంనమమ ॥

(ఉదకమును ముట్టుకొనవలెను) అపఉపస్పృశ్య ।

౧౫. త్వష్టారూపాణామధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా

మాశిష్యస్యాంపురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

రూపాణామధిపతయేత్వష్ట్రఇదంనమమ ॥

౧౬. విష్ణుః పర్వతానా మధిపతి స్సమావ త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా

మాశిష్యస్యాంపురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

పర్వతానామధిపతయేవిష్ణవఇదంనమమ ॥

౧౭. మరుతో గణానామధిపతయ స్తేమావన్త్వస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా

మాశిష్యస్యాంపురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

గణానామధిపతిభ్యోమరుద్భ్య ఇదంనమమ ॥

(యజమాని తండ్రిజీవించిలేనిచో క్రిందిహోమముచేయవలెను.)

౧౮. పితరః పితామహాః పరేవరేతతాస్తతామహా ఇహమావత । అస్మిన్

బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మాశిష్యస్యాంపురోధాయామస్మిన్ కర్మన్నస్యాం

దేవహూత్యాగ్ స్వాహా॥ పిత్రాదిభ్యోదేవతాభ్యఇదంనమమ ॥

(యజమాని తండ్రిజీవించియున్నచో క్రిందిహోమముచేయవలెను.)

జీవపితృకశ్చేత్ ॥

౧౯. పితామహా అపరే తతామహా ఇహమావత । అస్మిన్ బ్రహ్మన్నస్మిన్

క్షత్రేస్యా మాశిష్యస్యాంపురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్

స్వాహా॥ పితామహేభ్యోపరేభ్య స్తతామహేభ్యఇదంనమమ ॥

(యజమాని తండ్రిచనిపోయి తాతజీవించియున్నచోక్రింది హోమమును

చేయవలెను.) జీవపితామహశ్చేత్ ॥

౨౦. పితరః పరేతతా ఇహమావత । అస్మిన్ బ్రహ్మన్నస్మిన్ క్షత్రేస్యా మా

శిష్యస్యాంపురోధాయామస్మిన్ కర్మన్నస్యాం దేవహూత్యాగ్ స్వాహా॥

పితృభ్యఃపరేభ్యస్తతేభ్యఇదంనమమ ॥

(ఉదకమును ముట్టుకొనవలెను) అపఉపస్పృశ్య ॥

రాష్ట్ర భృతయః

౧. ఋతాషాడృతధామాగ్నిర్గన్ధర్వ స్తస్యౌషధయోఽప్సరస ఊర్జో నామ
సఇదంబ్రహ్మ క్షత్రంపాతు తాఇదంబ్రహ్మ క్షత్రంపాన్తు తస్మైస్వాహా॥
అగ్నయేగన్ధర్వాయేదంనమమ ॥

౨. తాభ్యస్స్వాహా ॥ ఓషధీభ్యో ఽప్సరోభ్యఊర్గ్భ్య ఇదంనమమ ॥

౩. సగ్ంహితో విశ్వసామా సూర్యో గన్ధర్వస్తస్య మరీచయోఽ ప్సరస
ఆయువో నామసఇదం బ్రహ్మ క్షత్రం పాతు తాఇదంబ్రహ్మ క్షత్రం
పాన్తు తస్మై స్వాహా ॥ సూర్యాయగన్ధర్వాయేదంనమమ ॥

౪. తాభ్యస్స్వాహా॥ మరీచిభ్యో ఽప్సరోభ్యఆయుభ్యఇదంనమమ ॥

౫. సుషుమ్న సూర్యరశ్మి శ్చన్ద్రమా గన్ధర్వస్తస్య నక్షత్రాణ్యప్సరసో
బేకురయోనామ సఇదం బ్రహ్మ క్షత్రంపాతు తా ఇదంబ్రహ్మ క్షత్రం
పాన్తుతస్మై స్వాహా॥ చన్ద్రమసేగన్ధర్వాయేదంనమమ ॥

౬. తాభ్యస్స్వాహా ॥ నక్షత్రేభ్యోప్సరోభ్యోబేకురుభ్యఇదంనమమ ॥

౭. భుజ్యు స్సుపర్ణో యజ్ఞో గన్ధర్వస్తస్య దక్షిణా అప్సరసస్తవానామ స
ఇదంబ్రహ్మ క్షత్రం పాతు తా ఇదంబ్రహ్మ క్షత్రం పాన్తు తస్మై
స్వాహా ॥ యజ్ఞాయగన్ధర్వాయేదంనమమ ॥

౮. తాభ్యస్స్వాహా ॥ దక్షిణాభ్యో ఽప్సరోభ్యస్తవాభ్యఇదంనమమ॥

౯. ప్రజాపతి ర్విశ్వకర్మా మనోగన్ధర్వస్తస్యర్క్సామాన్యప్సరసో వహ్నయో

నామ సఇదంబ్రహ్మ క్షత్రంపాతు తా ఇదంబ్రహ్మ క్షత్రం పాన్తు
తస్మై స్వాహా ॥ మనసేగన్ధర్వాయేదంనమమ ॥

౧౦. తాభ్యస్స్వాహా ॥ ఋక్సామేభ్యో ఽప్సరోభ్యోవహ్నిభ్యఇదంనమమ॥

౧౧. ఇషిరో విశ్వవ్యచావాతో గన్ధర్వ స్తస్యాపోఽ ప్సరసోముదా నామస
ఇదంబ్రహ్మ క్షత్రంపాతు తా ఇదంబ్రహ్మ క్షత్రంపాన్తుతస్మై స్వాహా॥
వాతాయగన్ధర్వాయేదంనమమ ॥

౧౨. తాభ్యస్స్వాహా ॥ అద్భ్యోఽప్సరోభ్యోముదాభ్యఇదంనమమ ॥

౧౩. భువనస్య పతే యస్యత ఉపరి గృహా ఇహచ। సనో రాస్వా జ్యానిగ్ం
రాయస్పోషగ్ం సువీర్యగ్ం సంవథ్సరీణాగ్ స్వస్తిగ్గ్ స్వాహా ॥
భువనస్యపతయఇదంనమమ ॥

౧౪. పరమేష్ఠధిపతి మృత్యు ర్గన్ధర్వస్తస్య విశ్వమప్సరసో భువోనామ స
ఇదంబ్రహ్మ క్షత్రంపాతు తా ఇదంబ్రహ్మ క్షత్రంపాన్తుతస్మై స్వాహా॥
మృత్యవేగన్ధర్వాయేదంనమమ ॥

౧౫. తాభ్యస్స్వాహా॥ విశ్వస్మాఽప్సరోభ్యోభూభ్యఇదంనమమ ॥

౧౬. సుక్షితి స్సుభూతిర్భద్రకృథ్సువర్వాన్ పర్జన్యో గన్ధర్వ స్తస్య విద్యుతో
ప్సరసో రుచోనామసఇదంబ్రహ్మ క్షత్రంపాతు తా ఇదంబ్రహ్మ క్షత్రం
పాన్తు తస్మై స్వాహా॥ పర్జన్యాయగన్ధర్వాయేదంనమమ ॥

౧౭. తాభ్యస్స్వాహా॥ విద్యుద్భ్యోఽప్సరోభ్యోరుగ్భ్యఇదంనమమ ॥

౧౮. దూరేహేతిరమృడయో మృత్యుర్గన్ధర్వస్తస్య ప్రజా అప్సరసో భీరువో నామసఇదంబ్రహ్మ క్షత్రంపాతు తా ఇదంబ్రహ్మ క్షత్రంపాన్తు తస్మై స్వాహా ॥

మృత్యవేగన్ధర్వాయేదంనమమ ॥

౧౯. తాభ్యస్స్వాహా ॥ ప్రజాభ్యో ఽప్సరోభ్యోభీరుభ్యఇదంనమమ ॥

౨౦. చారుః కృపణకాశీ కామోగన్ధర్వస్తస్యాధయో ప్సరసశ్శోచయన్తీ ర్నామ సఇదంబ్రహ్మ క్షత్రంపాతు తాఇదంబ్రహ్మ క్షత్రం పాన్తు తస్మై స్వాహా॥

కామాయగన్ధర్వాయేదంనమమ ॥

౨౧. తాభ్యస్స్వాహా ॥ ఆధిభ్యో ఽప్సరోభ్యశ్శోచయన్తీభ్యఇదంనమమ॥

౨౨. సనోభువనస్యపతే యస్యతఉపరి గృహాఇహచ । ఉరుబ్రహ్మణే ఽస్మై క్షత్రాయమహిశర్మ యచ్ఛస్వాహా ॥ భువనస్యపతయేబ్రహ్మణఇదంనమమ ॥

ప్రాజాపత్య ఋక్

క్రిందిమంత్రము మనసునఉచ్చరించి స్వాహాకారముమాత్రము పైకిచెప్పి హోమముచేసితరువాత మనసునత్యాగముచెప్పవలెను.

ప్రజాపతే నత్వదేతాన్యన్యో విశ్వా జాతాని పరితా బభూవ ।
యత్కామాస్తే జుహుమస్తన్నోఅస్తు వయగ్గ్‌స్యామపతయో రయీణాగ్‌స్వాహా॥

ప్రజాపతయఇదంనమమ ॥

వ్యాహృతయః

౧. ఓం భూస్స్వాహా ॥ అగ్నయఇదంనమమ ॥

౨. ఓం భువస్స్వాహా ॥ వాయవఇదంనమమ ॥

౩. ఓం సువస్స్వాహా ॥ సూర్యాయేదంనమమ ॥

స్విష్టకృత్

యదస్య కర్మణో త్యరీరిచం యద్వాన్యూన మిహాకరమ్ ।
అగ్నిష్టత్స్విష్ట కృద్విద్వాన్త్సర్వగ్గ్ స్విష్టగ్ం సుహుతం కరోతు స్వాహా॥

అగ్నయేస్విష్టకృతఇదంనమమ ॥

పిమ్మట పరిధులను, ఆఘారసమిధలనూ అగ్నియందువేసి, క్రింది వాక్య మునుపలికి, కరిష్యే అనునపుడు ఉదకమును ముట్టుకొనవలెను.

శమ్యఆపోహ్యబహిః పరిధయఃఆఘార సమిధౌప్రహరతి ॥

అనాజ్ఞాతాదయః

అస్మిన్(అముక)హోమాఖ్యేకర్మణి అవిజ్ఞాతాది ప్రాయశ్చిత్తానికరిష్యే॥

జ్ఞాతాజ్ఞాతాది సకలదోష నిర్హరణార్థ మనాజ్ఞాత త్రయం, కర్మాన్తరిత కర్మలోప కర్మవిపర్యాసప్రాయశ్చిత్తార్థం త్వన్నోఅగ్నే సత్వన్నోఅగ్నఇతి, స్వరాక్షర పదవృత్త వర్ణలోపప్రాయశ్చిత్తార్థ మాభిర్గీర్భిరితి, వాఙ్నియమలోప ప్రాయశ్చిత్తార్థ మిదంవిష్ణు స్త్రియంబకమితి, ఋత్విఙ్మౌఢ్య ప్రాయశ్చిత్తార్థం యద్విద్వాగ్ంస ఇతి, అగ్న్యుపఘాత ప్రాయశ్చిత్తార్థం పునస్త్వాదిత్యా ఇతి, సర్వప్రాయశ్చిత్తార్థం భూర్భువస్సువరితేతైర్మంత్రై రాజ్యాహుతీర్హోష్యామి॥

౧. అనాజ్ఞాతం యదాజ్ఞాతం యజ్ఞస్య క్రియతే మిథు । అగ్నే తదస్య కల్పయత్వగ్ంహివేత్థ యథాతథగ్గ్ స్వాహా ॥అగ్నయఇదంనమమ॥

౨. పురుషసమ్మితో యజ్ఞోయజ్ఞః పురుష సమ్మితః । అగ్నేతదస్య కల్పయా
త్వగ్ంహివేత్థ యథా తథగ్గ్ స్వాహా ॥ అగ్నయఇదంనమమ ॥

౩. యత్పాకత్రా మనసా దీనదక్షాన యజ్ఞస్య మన్వతే మర్తాసః
అగ్నిష్టద్ధోతా క్రతువిద్విజానన్ యజిష్ఠోదేవాగ్ం ఋతుశోయజాతి
స్వాహా॥ అగ్నయఇదంనమమ ॥

౪. త్వన్నోఅగ్నే వరుణస్య విద్వాన్ దేవస్య హేడోఽవయాసిసీష్ఠాః।యజిష్ఠో
వహ్నితమ శోశుచానోవిశ్వా ద్వేషాగ్ంసి ప్రముముగ్ధ్యస్మత్స్వాహా॥
అగ్నీవరుణాభ్యామిదంనమమ ॥

౫. సత్వన్నో అగ్నే ఽవమోభవోతీ నేదిష్ఠోఅస్యాఉషసో వ్యుష్టౌ। అవయక్ష్వ
నో వరుణగ్ంరరాణో వీహి మృడీకగ్ం సుహవోనఏధి స్వాహా॥
అగ్నీవరుణాభ్యామిదంనమమ ॥

౬. ఆభిర్గీర్భిర్యదతోన ఊనమాప్యాయయ హరివోవర్ధమానః। యదా
స్తోతృభ్యో మహిగోత్రారుజాసి భూయిష్ఠభాజో అధతేస్యామ స్వాహా॥
ఇన్ద్రాయహరివతఇదంనమమ ॥

౭. ఇదంవిష్ణుర్విచక్రమే త్రేధానిదధే పదమ్। సమూఢమస్య పాగ్ం
సురే స్వాహా ॥ శ్రీమహావిష్ణవఇదంనమమ ॥

౮. త్ర్యంబకం యజామహే సుగన్ధిం పుష్టివర్ధనమ్। ఉర్వారుకమివ
బన్ధనాన్మృత్యోర్ముక్షీ యమామృతాత్స్వాహా॥త్ర్యంబకాయేదంనమమ॥

౯. యద్విద్వాగ్ంసో యదవిద్వాగ్ంసో ముగ్ధాః కుర్వన్త్యృత్విజః। అగ్నిర్మా
తస్మా దేనసశ్రద్ధా దేవీచ ముఞ్చతాగ్గ్ స్వాహా ॥
అగ్నిశ్రద్ధాభ్యామిదంనమమ ॥

౧౦. పునస్త్వా దిత్యారుద్రా వసవ స్సమిన్ధతాం పునర్బ్రహ్మాణో వసునీథ
యజ్ఞైః। ఘృతేనత్వం తనువో వర్ధయస్వ సత్యాస్సన్తు యజమానస్య
కామా స్వాహా ॥ అగ్నయేవసునీథాయేదంనమమ ॥

౧౧. ఓం భూ స్వాహా ॥ అగ్నయఇదంనమమ ॥

౧౨. ఓం భువ స్వాహా ॥ వాయవఇదంనమమ ॥

౧౩. ఓం సువ స్వాహా ॥ సూర్యాయేదంనమమ ॥

౧౪. ఓం భూర్భువస్సువస్స్వాహా ॥ ప్రజాపతయఇదంనమమ ॥

చేయికడుగుకొని, కుడిచేతితోముక్కుపట్టుకొని, ఊపిరిబిగబట్టి విష్ణునామ స్మరణచేసి, కరిష్యేఅనునపుడు ఉదకముముట్టుకొనవలెను.

హస్తం ప్రక్షాళ్య । ఆతమితౌ ప్రాణాయామస్య ॥ విష్ణు ర్విష్ణు ర్విష్ణుః । ఏతావత్పర్యన్తం నానాప్రకారేణసంభావిత సకలదోష నిరహరణార్థం సర్వప్రాయశ్చిత్తం కరిష్యే ॥

తరువాత క్రిందిమంత్రముచెప్పి స్రువముతోఒక్కమారుహోమము చేయవలెను.

ఓం భూర్భువస్సువస్స్వాహా ॥ ప్రజాపతయఇదంనమమ ॥

పూర్ణాహుతిః

(శాంతి, యాగాదులలో చేయుటకొరకు పూర్ణాహుతి హోమమును క్రింద ఇచ్చుచున్నాము. అన్నికర్మలయందూ పూర్ణాహుతిహోమము అవసరము ఉండదు.)

(ఒకపళ్లెములో స్రుక్కునుఉంచి దానియందుపూర్ణాహుతి ద్రవ్యములు అనగా కొబ్బరికురిడీ, పట్టుబట్ట, గంధంచెక్క, యాలుకలు, లవంగములు, జాజి కాయలు, జాపత్రి, పచ్చకర్పూరము, వట్టివేళ్లు, వగైరా ద్రవ్యములుఉంచి)

స్రుక్కుయందు పన్నెండుమార్లుఆజ్యమును స్రువముచేతగ్రహించి, లేచినిలచి ఈక్రిందిమంత్రముచెప్పి, స్వాహాంతమందు హోమముచేసి, పిమ్మట కూర్చొని త్యాగముచెప్పవలెను.

ఏకం । ద్వే । త్రీణి । చత్వారి । పంచ । షట్ । సప్త । అష్టౌ । నవ । దశ । ఏకాదశ । ద్వాదశ ॥

ఓం సప్తతే అగ్నే సమిధ సప్తజిహ్వా సప్తఋషయ సప్తధామప్రియాణి। సప్తహోత్రా సప్తధాత్వా యజన్తి సప్తయోనీ రాపృణస్వా ఘృతేన స్వాహా॥

అగ్నయేసప్తవతఇదంనమమ ॥

మరల లేచినిలబడి, హోమముచేయగా మిగిలినఆజ్యమును క్రింది మంత్ర ములుచెప్పుచూ స్రుక్కునుండిఅగ్నియందు ఏకధారగాపడునట్లు వసోర్ధారహోమము చేయవలెను.

ఓం పూర్ణాహుతి ముత్తమాఞ్జుహోతి । సర్వంవై పూర్ణాహుతిః । సర్వ మేవాప్నోతి । అథో ఇయంవై పూర్ణాహుతిః । అస్యామేవ ప్రతితిష్ఠతి॥

ఓంవసోర్ధారాం జుహోతి వసోర్మేధారాఽసదితివా ఏషాహూయతే ఘృతస్యవా ఏనమేషాధారాఽముష్మి న్లోకేపిన్వమానోపతిష్ఠత ఆజ్యేనజుహోతి తేజోవా ఆజ్యం తేజో వసోర్ధారా తేజసైవాస్మై తేజోఽవరున్ధేఽథో కామావై వసోర్ధారా కామానేవా వరున్ధే యఙ్కామయేత ప్రాణానస్యాన్నాద్యమ్ ॥

గమనిక : విశేషహోమములు జరిపినపుడు యజమాని సర్వార్థములు సిద్ధించుటకు చమకము ౧౧ అనువాకములు ఇచ్చట చెప్పవలెను.

ఓంఅగ్నావిష్ణూ .... భువనశ్చా ఽధిపతిశ్చ ॥

పూర్ణాహుతిహోమమైన తరువాత యజమానికూర్చున్నపిమ్మట, బ్రాహ్మణు లు క్రిందివాక్యముపలికి యజమానులశిరస్సులపై అక్షతలువేయవలెను.

పూర్ణాహుతి ముహూర్తస్సుముహూర్తోస్తు ॥

ఉత్తర పరిషేచనమ్

క్రింది వాక్యములను పలుకుచూ పూర్వ పరిషేచనమువలెనే ఉత్తరపరిషేచ నముచేయవలెను.

అదితేఽన్వమగ్గ్‌స్థాః । అనుమతేఽన్వమగ్గ్‌స్థాః । సరస్వతేఽన్వ మగ్గ్‌స్థాః । దేవసవితః ప్రాసావీః ॥

పూర్ణపాత్రనుతీసుకొని సదసి అనుమంత్రముచెప్పుచూ ప్రాక్తోయమును మరియు ప్రోక్షణీఉదకమును పూర్ణపాత్రయందుఉంచుకొని, **యేనదేవాః** అను మంత్రముచెప్పుచూ మార్జనముచేసుకొనవలెను.

ప్రణీతా స్వపఆనీయ । సదసీతి పునః పూరయిత్వా ॥

ఓం సదసి సన్మేభూయాస్సర్వమసి సర్వంమేభూయాః పూర్ణమసి పూర్ణంమే భూయా అక్షితమసి మామేక్షేష్ఠాః ॥

మార్జనమ్

యేనదేవాః పవిత్రేణ । ఆత్మానం పునతే సదా । తేన సహస్ర ధారేణ । పావమాన్యః పునన్తుమా । ప్రాజాపత్యం పవిత్రమ్ । శతోద్యామగ్ం

హిరణ్మయమ్ । తేనబ్రహ్మ విదోవయమ్ । పూతంబ్రహ్మ పునీమహే । ఇన్ద్ర స్సునీతీ సహమాపునాతు । సోమస్స్వస్త్యా వరుణస్సమీచ్యా । యమోరాజా ప్రమృణాభిః పునాతుమా । జాతవేదా మోర్జయన్త్యా పునాతు ॥

దిఙ్మార్జనమ్

క్రిందిమంత్రములనుపలుకుచూ తూర్పుదిక్కుమొదలుకొని, ఐదుదిక్కుల యందు దర్భాగ్రములతోపూర్ణపాత్రయందలి ఉదకమునుచల్లవలెను.

ప్రాచ్యాం దిశిదేవా ఋత్విజో మార్జయన్తామ్ ॥ అని తూర్పు దిక్కునకునూ

దక్షిణాయాందిశిమాసాః పితరోమార్జయన్తామ్॥ అని దక్షిణ దిక్కునకునూ

ప్రతీచ్యాం దిశిగృహాః పశవో మార్జయన్తామ్ ॥ అని పడమట దిక్కునకునూ

ఉదీచ్యాందిశ్యాప ఓషధయోవనస్పతయో మార్జయన్తామ్॥ అని ఉత్తరమునకునూ

ఊర్ధ్వాయాం దిశియజ్ఞస్సంవథ్సరో యజ్ఞపతిర్మార్జయన్తామ్ ॥ అని ఆకాశము వైపునకునూ ఉదకముచల్లవలెను.

అఞ్జలౌ పూర్ణపాత్రోదక నినయనమ్

యజమాని క్రిందిమంత్రములుచెప్పి పూర్ణపాత్రయందలిఉదకమును తన భార్యదోసిలియందుఉంచవలెను. ఆమెఅక్షతలుమాత్రము తనచేతియందుఉంచు కొని ఉదకమునునేలపైవిడువవలెను. పిమ్మటనేలపైపడినఉదకమును దర్భాగ్రము లచే యజమానులుతమశిరస్సులపై మార్జనముచేసుకొనవలెను.

సముద్రంవః ప్రహిణోమి స్వాంయోనిమపిగచ్ఛత । అచ్ఛిద్రః ప్రజయా భూయాసం మాపరాసే చిమత్పయః । అఞ్జలౌ పూర్ణ పాత్రమా నయతి ।

రేత ఏవాస్యాం ప్రజాం దధాతి । ప్రజయాహి మనుష్యః పూర్ణః । ముఖం విమృష్టే । అవభృథస్యైవ రూపం కృత్వోత్తిష్ఠతి ॥

యజమాని తనభార్యచేతియందుఉన్న అక్షతలనుతీసుకొని, తానుశిరస్సున ధరించి, తనభార్యకుధరింపచేయవలెను.

పిమ్మటయజమాని బ్రహ్మగారినిపూజించి కర్మసంపూర్ణతకొరకువారికి ఒక ఆవునుదానము ఈయవలెను. బ్రహ్మగారుదానిని స్వీకరించవలెను.

అక్షతాశ్శిరసి ధారయేత్ । బ్రహ్మాణం పూజయామి । బ్రహ్మన్ వరం తే దదామి । ప్రతిగృహ్ణామి ॥

పరిస్తరణ విమోకః

అగ్నికిచుట్టూఉన్న పరిస్తరణలనుతీసి అగ్నికిఉత్తరముగావేయవలెను.

అగ్నే స్తృణాన్యపచినోతి । తేజస్వీ యశస్వీ బ్రహ్మవర్చస్వీ భవతీతి విజ్ఞాయతే ప్రాగాదిపరిస్తరణ ముత్తరేవిసృజేత్ ॥

అగ్న్యలంకరణమ్

అగ్నికి ఎనిమిదిక్కులయందునూ అక్షతలుఅలంకరించి నమస్కరించవలెను.

అగ్నిమలఙ్కృత్య । నమస్కారం కుర్యాత్ ॥ ౧. అగ్నయేనమః । ౨. హుత వహాయనమః । ౩. హుతాశినేనమః । ౪. కృష్ణవర్త్మనే నమః । ౫. దేవముఖా యనమః । ౬. సప్తజిహ్వాయనమః । ౭. వైశ్వానరాయనమః । ౮. జాత వేదసేనమః ॥

అగ్ని ప్రదక్షిణమ్

యజమానులు ఫలదక్షిణతాంబూలములను చేతపట్టుకొని క్రిందిమంత్ర ములుపఠించుచూ మూడుమార్లుఅగ్నికిప్రదక్షిణముచేసి తమచేతనున్న ఫలదక్షిణ తాంబూలములు బ్రహ్మగారికిఈయవలెను.

అగ్నేనయేత్యాది ప్రదక్షిణ నమస్కారంకుర్యాత్ ॥

ఓంఅగ్నేనయ సుపథారాయేఅస్మాన్ విశ్వానిదేవ వయునాని విద్వాన్। యుయోధ్యస్మ జ్జుహురాణమేనో భూయిష్ఠాన్తే నమఉక్తింవిధేమ। ప్రవశ్శుక్రాయ భానవే భరధ్వగ్ం హవ్యంమతిం చాగ్నయే సుపూతమ్।యో దైవ్యాని మానుషాజనూగ్ ష్యన్తర్విశ్వాని విద్మనాజిగాతి। అచ్ఛాగిరో మతయో దేవయన్తీ రగ్నింయన్తి ద్రవిణం భిక్షమాణాః।సుసన్దృశగ్ం సుప్రతీ కగ్గ్ స్వఞ్చగ్ం హవ్యవాహ మరతింమానుషాణామ్। అగ్నేత్వమస్మ ద్యుయోధ్య మీవా అనగ్నిత్రా అభ్యమన్త కృష్టీః। పునరస్మభ్యగ్ం సువితాయ దేవక్షాం విశ్వేభిరజరేభిర్య జత్ర। అగ్నేత్వంపారయా నవ్యో అస్మాన్థ్స్వస్తి భిరతి దుర్గాణి విశ్వా। పూశ్చపృథ్వీబహులానఉర్వీ భవాతోకాయ తనయాయశంయోః। ప్రకారవో మననా వచ్యమానా దేవద్రీచీం నయథ దేవయన్తః। దక్షిణావా డ్వాజినీ ప్రాచ్యేతి హవిర్భరన్త్యగ్నయే ఘృతాచీ ॥

యాః ఫలినీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః।
బృహస్పతి ప్రసూతా స్తానోముఞ్చన్త్వగ్ం హసః ॥

శ్లో॥ ఫలం మనోరథఫలం పుత్ర పౌత్ర ప్రవర్ధనమ్।
యస్మాత్తస్మా చ్ఛివమ్మేస్యాదతశ్శాన్తిం ప్రయచ్ఛమే ॥
ఫలదాన కల్పోక్త సంపూర్ణ సకల ఫలావాప్తిరస్తు ॥

అగ్నిప్రార్థనా

యజమానులు క్రిందిమంత్ర, శ్లోకములనుచెప్పుచూ అగ్నికినమస్కరించవలెను.

సకృత్తే అగ్నేనమః। ద్విస్తేనమః। త్రిస్తేనమః। చతుస్తేనమః।

పఞ్చకృత్వస్తే నమః। దశ కృత్వస్తే నమః। శతకృత్వస్తే నమః। ఆసహస్ర కృత్వస్తే నమః। అపరిమితకృత్వస్తే నమః। నమస్తేఅస్తు మామాహిగ్ంసీః।

శ్లో॥ నమస్తే గార్హపత్యాయ నమస్తే దక్షిణాగ్నయే।
నమ ఆహవనీయాయ మహావేద్యై నమోనమః ॥

శ్లో॥ కాణ్డద్వయోమ పాద్యాయ కర్మబ్రహ్మ స్వరూపిణే।
స్వర్గాప వర్గరూపాయ యజ్ఞేశాయ నమోనమః ॥

శ్లో॥ యజ్ఞేశాచ్యుత గోవింద మాధవానంత కేశవ।
కృష్ణ విష్ణో హృషీకేశ వాసుదేవ నమోఽస్తుతే ॥

అహం పరస్తా దహమవస్తా దహంజ్యోతిషా వితమోవవార।యదన్త రిక్షం తదుమేపితాభూదహగ్ం సూర్యముభయతో దదర్శాహం భూయాస ముత్తమ స్సమానానామ్। యస్యకుర్మో హవిర్గృహే తమగ్నేవర్ధయాత్వమ్। తస్మైదేవా అధిబ్రువన్నయఞ్చ బ్రహ్మణస్పతిః ॥

శ్లో॥ మత్కర్మ కుర్వతాం పుంసాం కర్మలోపో భవేద్యది।
తత్కర్మ సఫలంకుర్యుః తిస్రః కోట్యో మహర్షయః ॥

శ్లో॥ అపరాధ సహస్రాణి క్రియన్తే ఽహర్నిశం మయా।
దాసోయమితిమాం మత్వా క్షమస్వ శ్రీహుతాశన ॥

యజమాని అక్షతోదకములను చేతపట్టి, క్రిందివాక్యములనుపలికి పిమ్మట ఆఅక్షతోదకములను హరివేణమునందు విడువవలెను.

అనేన **అముక** హోమేన భగవాన్ సర్వాత్మకః। సర్వం శ్రీయజ్ఞేశ్వర స్సుప్రీణాతు। సర్వం శ్రీయజ్ఞే శ్వరార్పణమస్తు ॥

యజమాని క్రిందిశ్లోకములనుపలికి, అగ్నినిప్రార్థించి, ఎడమచేతితో కుడి

చెవిని, కుడిచేతితోఎడమచెవిని, వ్యత్యస్తముగాపట్టుకొని, తనఋషి, గోత్ర, సూత్ర, వేదశాఖ, నామములుచెప్పి అభివాదముచేసి, పిమ్మటఆచమనముచేసి, కర్మసమాప్తి గావించవలెను.

స్వస్తి ॥ శ్లో ॥ శ్రద్ధాంమేధాం యశః ప్రజ్ఞాం విద్యాంబుద్ధిం శ్రియంబలమ్।
ఆయుష్యం తేజ ఆరోగ్యం దేహిమే హవ్యవాహన ॥
శ్రియం దేహిమే హవ్యవాహన ఓం నమ ఇతి ॥

శ్లో ॥ యస్యస్మృత్యాచ నామోక్త్యా తపో హోమ క్రియాదిషు ।
న్యూనం సమ్పూర్ణతాం యాతి సద్యో వన్దే తమచ్యుతమ్ ॥

శ్లో ॥ మన్త్రహీనం క్రియాహీనం భక్తిహీనం హుతాశన ।
యద్ధుతన్తు మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥

చతుస్సాగరపర్యన్తం గోబ్రాహ్మణేభ్య శ్శుభంభవతు । (కాశ్యపా వత్సార నైధ్రువ త్రయా) ఋషేయప్రవరాన్విత(కాశ్యపస)గోత్రః । అపస్తంబసూత్రః । కృష్ణయజుశ్శాఖాధ్యాయీ । (నారాయణ) శర్మ అహంభోఅభివాదయే॥

ఆచమ్య । ఓం కేశవాయస్వాహా । .... శ్రీకృష్ణాయనమః ॥

అగ్నిముఖప్రకరణం సమాప్తమ్.





ఔపాసనాగ్నిని పునరుద్ధరించుటకు చేయు కర్మయే

పునస్సన్ధానము

యజమాని పత్నీసహితముగా ఫలదక్షిణ తాంబూలములను చేతపుచ్చు కొని,మమాగ్నే అనువాకమును పఠించినపిమ్మట ఆసనములపైకూర్చొనగా,సభా సదులు యజమానులశిరస్సులపై అక్షతలువేయవలెను.

పిమ్మట యజమానులు తమచేతనున్న ఫల, దక్షిణ, తాంబూలములను బ్రహ్మగారికిఇచ్చి, ఆచమనముచేసి, పునస్సంధానమునకు సంకల్పించి, విఘ్నే శ్వరపూజ, పుణ్యాహవాచనములు చేయవలెను.

ఆచమ్య...యశ్శివోనామరూపాభ్యాం...ప్రాణానాయమ్య...శ్రీ పరమేశ్వరప్రీత్యర్థం ॥ అనుగతస్యాగ్నేః పునస్సంధానాఖ్యంకర్మ కరిష్య మాణస్తదఙ్గత్వేన తదాదౌశుద్ధ్యర్థం వృద్ధ్యర్థంశాంత్యర్థ మభ్యుదయార్థఙ్చ మహాజనైస్సహ స్వస్తిపుణ్యాహవాచనం కరిష్యే । ఆదౌనిర్విఘ్న పరిసమా ప్త్యర్థం శ్రీమహాగణాధిపతిపూజాంకరిష్యే ॥

గణపతిపూజాంకృత్వా । పుణ్యాహంవాచయిత్వా ॥

యజమాని క్రిందివిధముగా పరిషత్ప్రాయశ్చిత్తముకొరకు సంకల్పించి అక్షతోదకములను హరివేణమునందు విడువవలెను.

ప్రాణానాయమ్య.... శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మమౌపాసనాన్తరిత దినాదారభ్య ఏతత్క్షణపర్యన్తం ఔపాసనాతిక్రమణ దోషనివృత్యర్థం ఔపాస నానన్తరితే పునరౌపాసనాధికార సిద్ధ్యర్థమ్ । వైశ్వదేవాన్తరితే పునర్వైశ్వ దేవాధికారసిద్ధ్యర్థమ్ । ప్రతిపద్ధోమాన్తరితే పునఃప్రతిపద్ధోమాధికార సిద్ధ్యర్థమ్ । యథాశక్తి సమ్భవత్పరిషత్ప్రాయశ్చిత్తం కరిష్యే ॥

సభాదక్షిణనుతాంబూలముతో పళ్ళెములోఉంచుకొని క్రిందిశ్లోకముల నుచెప్పుచూ సభకు(సభకుబదులుఆత్మప్రదక్షిణముచేయుటఆచారముగాఉన్నది) మూడుమార్లు ప్రదక్షిణములుచేయవలెను.

పరిషద్దక్షిణాంగృహీత్వా । ఆత్మప్రదక్షిణత్రయం కృత్వా ॥

శ్లో॥ సమస్త సమ్పత్సమవాప్తి .... ఇవస్వీకృత్య ॥

ఈ శ్లోకములను 95వ పేజీలో చూడుడు.

యజమానిక్రిందివాక్యములను పలికినపిమ్మట అక్షతోదకములను హరి వేణమునందు విడువవలెను.

మమౌపాసనాన్తరిత, దినాదార్యభ్య ఏతత్క్షణ పర్యన్తమ్ । ఔపాస నాతిక్రమణ దోషనివృత్యర్థమ్ । ఔపాసనాన్తరితే పునరౌపాసనాధికార సిద్ధ్యర్థమ్ । వైశ్వ దేవాన్తరితే పునర్వైశ్వదేవాధికారసిద్ధ్యర్థమ్ । ప్రతిపద్ధోమా న్తరితే పునఃప్రతిపద్ధోమాధికార సిద్ధ్యర్థమ్ । పరిషత్ప్రాయశ్చిత్తముపదిశ్యా ను గృహ్ణాతు । మమౌపాసనాధికార సిద్ధిరస్త్వితి భవన్తోబ్రువన్తు। తవ ఔపాసనాధికార సిద్ధిరస్తు ॥

యజమాని కృచ్ఛ్రత్రయమునకుసంకల్పించి, కృచ్ఛ్రత్రయముఆచరించవలెను.

ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శరీరశుద్ధ్యర్థం స్వర్ణా జ్య ధాన్య కృచ్ఛ్రాణ్యాచరిష్యే । కృచ్ఛ్రత్రయంకృత్వా ॥ శరీరశుద్ధిరస్తు ॥

కృచ్ఛ్రత్రయము పేజీనెం 96 లో చూడుడు ॥

చతుష్పాత్ర ప్రయోగః

యజమాని పునస్సంధానముకొరకుసంకల్పించి అగ్నిప్రతిష్ఠాపనగావిం చి, చతుష్పాత్రవిధానముగా అగ్నిముఖమునుచేసి, పునస్సంధాన హోమములు చేయవలెను.

ప్రాణానాయమ్య ..... శ్రీపరమేశ్వరప్రీత్యర్థం అనుగతస్యాగ్నేః పునస్సన్ధాస్యే ॥

*యజమాని క్రిందివాక్యముపలికి అక్షతోదకములను హరివేణమునందు విడువవలెను. **స్థండిలకల్పన** మొదలు **ఆజ్యసంస్కారాంతము** చేయునది.*

చతుష్పాత్రప్రయోగముకొరకు పేజీనెం98లో చూడుడు.

ప్రయోగక్రియావివరణకొరకు అగ్నిముఖము పేజీ నెం33నుండిచూడుడు.

తదఙ్గ అగ్నిప్రతిష్ఠాపనం కరిష్యే॥

సూ॥ శ్వేతతన్దులచూర్ణేన.....దేవసవితః ప్రసువ ॥

శ్లో॥ నాఘారౌ నాజ్యభాగౌచ నచేధ్మం నజయాదయః ।

చతుష్పాత్ర ప్రయోగేతు నిశ్చిత్యోక్తం కపర్దినా ॥

చతుష్పాత్రప్రయోగమందు ఆఘారములున్ను, ఆజ్యభాగములును జయాదులు (పూర్ణ పాత్రయు) ఇధ్మమున్ను లేవని కపర్దిచే నిశ్చయింపబడినది.

పూర్వపరిషేచనము చేసి, స్రువముచేత స్రుక్కునందు నాలుగు (పంచా ఋషేయులు ఐదు) మార్లు ఆజ్యమును గ్రహించి హెూమములు చేయవలెను.

స్రువేణ చతుర్గృహీతమాజ్యం గృహీత్వా ॥

ఏకం । ద్వే । త్రీణి । చత్వారి । (పఞ్చ) ॥

హోమాః

౧. అయాశ్చాగ్నేస్య నభిశస్తీశ్చ సత్యమిత్వమయా అసి । అయసా మనసాధృతోయసా హవ్యమూహిషే యానోధేహిభేషజగ్గ్స్వాహా॥ **అయసేగ్నయఇదంనమమ** ॥ పునస్స్రువేణాజ్యమాదాయ ॥

క్రిందిహోమమువూత్రముస్రువముతో ఒక్కమారుఆజ్యముగ్రహించి చేయవలెను. మిగిలినహోమములునాలుగుమార్లుగ్రహించుచూచేయవలెను.

౨. ఓం భూర్భువస్సువస్స్వాహా ॥ **ప్రజాపతయఇదంనమమ** ॥

ఏకం । ద్వే । త్రీణి । చత్వారి । (పఞ్చ) ॥

౩. మహాహవిర్హోతా । సత్యహవిరధ్వర్యుః । అచ్యుతపాజా అగ్నీత్। అచ్యుతమనా ఉపవక్తా। అనాధృష్యశ్చా ప్రతిధృష్యశ్చ యజ్ఞస్యా భిగరౌ। అయాస్య ఉద్గాతా । వాచస్పతే హృద్విధేనామన్ । విధే మతే నామ। విధేస్య మస్మాకంనామ । వాచస్పతి స్సోమమపాత్। మాదైవ్య స్తన్తుశ్ఛేది మా మనుష్యః । నమోదివే । నమః పృథివ్యై స్వాహా ॥ **వాచస్పతయేబ్రహ్మాణఇదంనమమ** ॥

౪. మనోజ్యోతి ర్జుషతా మాజ్యం విచ్ఛిన్నం యజ్ఞగ్ం సమిమం దధాతు । యా ఇష్టా ఉషసో నిమ్రుచశ్చతా స్సన్దధామి హవిషా ఘృతేన స్వాహా ॥ **ఉషోనిమ్రుగ్భ్యఇదంనమమ** ॥

౫. యదస్మిన్ యజ్ఞే ఒన్తరగామ మన్త్రతః కర్మతోవా । అనయా హుత్యా తచ్ఛమయామి సర్వంతృప్యన్తు దేవా అవృధన్తాం ఘృతేన స్వాహా ॥ **దేవేభ్యఇదంనమమ** ॥

౬. త్రయస్త్రిగ్ం శత్తన్తవో యేవితత్నిరే యఇమం యజ్ఞగ్గ్ స్వధయా దదన్తే తేషాం ఛిన్నం ప్రత్యేతద్దధామి స్వాహాఘర్మో దేవాగ్ం అప్యేతు స్వాహా ॥ **దేవేభ్యఇదంనమమ** ॥

౭. తన్తుంతన్వన్ రజసో భానుమన్విహి జ్యోతిష్మతః పథోరక్ష ధియా కృతాన్ । అనుల్బణంవయత జోగువామపో మనుర్భవ జనయా దైవ్యం జనగ్గ్స్వాహా ॥ **అగ్నయేతన్తుమతఇదంనమమ** ॥

౮. ఉద్బుధ్యస్వాగ్నే ప్రతిజాగృహ్యేన మిష్టాపూర్తే సగ్ంసృజేథా మయఞ్చ । పునఃకృణ్వగ్గ్స్త్వా పితరం యువాన మన్వాతాగ్ంసీ త్వయి తన్తుమేతగ్గ్ స్వాహా ॥ **అగ్నయేతన్తుమతఇదంనమమ**॥

౯. ఉదుత్తమం వరుణపాశ మస్మదవాధమం విమధ్యమగ్గ్శ్రథా య। అథావయ మాదిత్య వ్రతేతవానాగసో అదితయే స్యామ స్వాహా ॥ **వరుణాయాదిత్యాయేదంనమమ** ॥

౧౦. ఉద్వయం తమసస్పరి పశ్యన్తో జ్యోతిరుత్తరమ్ । దేవందేవత్రా సూర్యమగన్మ జ్యోతిరుత్తమగ్గ్ స్వాహా ॥ **సూర్యాయేదంనమమ**॥

౧౧. ఉదుత్యం జాతవేదసం దేవం వహన్తి కేతవః। దృశే విశ్వాయ సూర్యగ్గ్ స్వాహా ॥ **సూర్యాయేదంనమమ** ॥

౧౨. చిత్రందేవానా ముదగాదనీకం చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేః। ఆప్రా ద్యావాపృథివీ అన్తరిక్షగ్ం సూర్యఆత్మా జగతస్తస్థుషశ్చస్వాహా॥
సూర్యాయేదంనమమ ॥

౧౩. అగ్నేభ్యా వర్తిన్నభిన ఆవర్తస్వాయుషా వర్చసా సన్యా మేధయా ప్రజయాధనేన స్వాహా ॥ అగ్నయేభ్యావర్తినఇదంనమమ ॥

౧౪. అగ్నే అఙ్గిరశ్శతన్తే సన్త్వావృత స్సహస్రన్త ఉపావృతః। తాసాం పోషస్య పోషేణ పునర్నో నష్టమాకృధి పునర్నో రయిమాకృధి స్వాహా ॥
అగ్నయేఙ్గిరసఇదంనమమ ॥

౧౫. పునరూర్జాని వర్తస్వ పునరగ్న ఇషాయుషా। పునర్నః పాహి విశ్వత స్వాహా ॥
అగ్నయఇదంనమమ ॥

౧౬. సహరయ్యా నివర్తస్వాగ్నే పిన్వస్వధారయా। విశ్వప్స్నియా విశ్వ తస్పరి స్వాహా ॥
అగ్నయఇదంనమమ ॥

క్రిందిహోమముమాత్రము సృవముతోఆజ్యమును ఒక్కమారుగ్రహించి చేయవలెను. సృవేణాజ్యమాదాయ ॥

౧౭. ఓం భూర్భువస్సువస్స్వాహా ॥ ప్రజాపతయఇదంనమమ ॥
ఏకం। ద్వే। త్రీణి। చత్వారి। (పఞ్చ) ॥

౧౮. సప్తతేఅగ్నే సమిధస్సప్తజిహ్వా స్సప్తఋషయ స్సప్తధామప్రియాణి। సప్తహోత్రా స్సప్తధాత్వా యజన్తి సప్తయోనీ రాపృణస్వా ఘృతేన స్వాహా॥
అగ్నయేసప్తవతఇదంనమమ ॥

అదితేఽన్వమగ్గ్స్థాః। అనుమతేఽన్వమగ్గ్స్థాః।
సరస్వతేఽన్వమగ్గ్స్థాః। దేవసవితః ప్రాసావీః ॥

అనేన పునస్సన్ధానహోమేన భగవాన్సర్వాత్మకః సర్వంశ్రీ యజ్ఞేశ్వరస్సుప్రీణాతు। సర్వం శ్రీయజ్ఞేశ్వరార్పణమస్తు ॥

హోమద్రవ్యదానమ్

యజమాని మరలప్రాణాయామముచేసి, హోమద్రవ్యదానమునకు సంకల్పించవలెను.

ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మమఅనేకౌపాసనాన్తరిత లోపప్రాయశ్చిత్తార్థం అన్తరితహోమద్రవ్యదానం కరిష్యే ॥

బ్రాహ్మణపూజకు సంకల్పించి, బ్రాహ్మణపూజచేసి, హోమద్రవ్యము (బియ్యము,ఆజ్యము)ను దానముచేసి, తగుదక్షిణనుకూడా ఈయవలెను.

తదఙ్గబ్రాహ్మణపూజాంకరిష్యే ॥ శ్రీమహావిష్ణుస్వరూపిణంబ్రాహ్మణముపకల్పయామి। ఉపకల్పితోస్మి। ఉభాభ్యామిదంవాం పాద్యమ్॥ నమోస్త్వనన్తాయ సహస్రమూర్తయే సహస్రపాదాక్షి శిరోరు బాహవే। సహస్రనామ్నే పురుషాయశాశ్వతే సహస్రకోటి యుగధారిణేనమః ॥

భాగశఃఅమీవోగన్ధాః। అలంకారార్థాఇమేఅక్షతాః। సన్త్వక్షతాః। సకలారాధనైశ్శోభనమస్తు। అస్మైబ్రాహ్మణాయ యజుశ్శాఖాధ్యాయినే, ...గోత్రాయ,....శర్మణే। ప్రతిగ్రహీత్రే। శ్రీమతః....గోత్రస్య ....నామధేయస్య, ధర్మపత్నీసమేతస్య। అన్తరిత హోమద్రవ్యం తుభ్యమహం సంప్రదదేనమమ। ఏతద్దానసాద్గుణ్యార్థం యథాశక్తిహిరణ్యం తుభ్యమహం సంప్రదదేనమమ॥

యజమాని మరలసంకల్పించి, క్రిందిహోమములను చేయవలెను.

ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం అనేకౌపాసనాన్తరిత లోపప్రాయశ్చిత్తార్థం పునరౌపాసనాధికారసిద్ధ్యర్థం సప్తహోతారం హోష్యామి॥

పూర్వపరిషేచనంకృత్వా । చతుర్గృహీతమాజ్యంగృహీత్వా॥

ఏకం । ద్వే । త్రీణి । చత్వారి । (పఞ్చ) ॥

మహా హవిర్హోతా । సత్యహవిరధ్వర్యుః । అచ్యుత పాజాఅగ్నీత్। అచ్యుతమనా ఉపవక్తా । అనాధృష్యశ్చా ప్రతిధృష్యశ్చ యజ్ఞస్యాభిగరౌ। అయాస్య ఉద్గాతా । వాచస్పతే హృద్విధేనామన్న్ । విధేమతే నామ। విధేస్త్వ మస్మాకంనామ । వాచస్పతి స్సోమ మపాత్ । మాదైవ్య స్తన్తుశ్ఛేది మా మనుష్యః । నమోదివే । నమః పృథివ్యై స్వాహా ॥

వాచస్పతయేబ్రహ్మణఇదంనమమ ॥

నానాప్రకారేణ సంభావిత సకలదోష నిర్హరణార్థం సర్వప్రాయశ్చిత్తం కరిష్యే॥

క్రిందిహోమముమాత్రము స్రువముతోఒకమారు ఆజ్యమును గ్రహించి చేయవలెను.

ఓం భూర్భువస్సువస్స్వాహా ॥ **ప్రజాపతయ ఇదంనమమ** ॥

పిమ్మట ఉత్తరపరిషేచనముచేసి, అభివాదనాంతముచేసి ఆచమనము చేయవలెను.

ఉత్తరపరిషేచనా ద్యభివాదనాన్తం కృత్వా ॥

అదితేన్వమగ్గ్‌స్థాః....అహంభోఅభివాదయే ॥ ఆచమ్య ॥

తన్తుమతీ స్థాలీపాకమ్

యజమాని మరలసంకల్పించి, అగ్నిదారుధ్యముకొరకు తన్తుమతీ స్థాలీపాకముచేసి ప్రాతరౌపాసనముచేయవలెను.

క్రియావివరణకొరకు స్థాలీపాకము పేజీనెం *341*చూడుడు.

ప్రాణానాయమ్య ..... శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం పునస్సన్ధానాజ్ఞత్వే నాగ్నిదార్ఢ్యార్థం తన్తుమతీస్థాలీపాకంకరిష్యే॥ పత్న్యవహన్తి చరుగ్గ్‌శ్రపయిత్వా। ప్రాచీనముదీచీనం వోద్వాస్య । ప్రతిష్ఠిత మభిఘార్య । అగ్నేరుపసమాధానాద్యాజ్యభాగాన్తే । దర్వ్యాముపస్తీర్య। చరుమధ్యాద్ద్విరవదాయ। అభిఘార్య । హవిః ప్రత్యభిఘాయతి ॥

౧. ఓం అగ్నయే స్వాహా ॥ **అగ్నయఇదంనమమ** ॥

పునర్దర్వ్యాముపస్తీర్య చరుమధ్యాద్ద్విరవదాయాఽభిఘార్య ।

హవిః ప్రత్యభిఘారయతి ॥

౨. అగ్నయే తన్తుమతే స్వాహా ॥ **అగ్నయేతన్తుమతఇదంనమమ** ॥

పునరుపస్తీర్య । ఉత్తరార్ధాత్స్విష్ట కృతేవదాయ ।

ద్విరభిఘార్య । నహవిః ప్రత్యభిఘారయతి ॥

3. అగ్నయే స్విష్టకృతేస్వాహా ॥ **అగ్నయేస్విష్టకృతఇదంనమమ** ॥

పైహోమములుచేసిన తరువాత మిగతాక్రియఅంతయూ స్థాలీపాకములో వలెనేచేయవలెను. **జయాదులు లేవు.**

ఇధ్మసన్నహనం జయాదిప్రతిపద్యతే బర్హిస్సమఞ్జనంకృత్వా ।

శమ్యుఆపోహ్య । అస్మిన్ప్రకృతే కర్మణి......అభివాదయే ॥

ఔపాసనమ్

యజమాని ఔపాసనమునకు సంకల్పించి, ప్రాతరౌపాసనము క్రింది విధముగా చేయవలెను.

ప్రాణానాయమ్య....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం ప్రాతరౌపాసనం తండులైర్హోష్యామి ॥

భూర్భువస్సువరోం నుండి **జాతవేదసేనమః** అనువరకుచేసి పూర్వపరిషేచనము చేయవలెను.

ఓంభూర్భువస్సువరోం....జాతవేదసేనమః ॥

పూర్వపరిషేచనం కృత్వా ॥ అదితేనుమన్యస్వ .... దేవసవితఃప్రసువ ॥

కుడిచేతితో కడుగుడుబియ్యమునుతీసి, ఎడమచేతియందువేసుకొని ఆజ్యమును అభిఘరించి, ఆబియ్యమును రెండుచేతులు వ్రేళ్ళమీద రెండుభాగములు చేసి అందుమొదటిమంత్రముచే కుడిచేతియందున్న బియ్యమును అగ్నిలోమధ్యనూ, పిమ్మట ఎడమచేతియందున్న బియ్యమును కుడిచేతిలోకి తీసుకొని రెండవ మంత్రముచే అగ్నిలోఈశాన్యముననూ హోమముచేయవలెను.

హస్తేతండులానాదాయ । అభిఘార్య । ద్వేధావిభజ్య ॥

హోమః

౧. సూర్యాయ స్వాహా ॥ **సూర్యాయేదంనమమ** ॥

౨. అగ్నయే స్విష్టకృతే స్వాహా ॥ **అగ్నయేస్విష్టకృతఇదంనమమ** ॥

క్రిందివాక్యమునుచెప్పి ఉదకమునుముట్టుకొని, ఒకసమిధనుఆజ్యముతో తడిపి క్రిందిమంత్రముచెప్పిఅగ్నిలోవేసి, దిగువత్యాగముచెప్పవలెను.

(సమిద్హోమమునకు స్వాహాకారము ఉండదు.)

ఆహుతి సంసర్గలోపప్రాయశ్చిత్తార్థం వనస్పతిహోమం కరిష్యే॥

యత్రవేత్థ వనస్పతే దేవానాంగుహ్యా నామాని । తత్రహవ్యాని గామయ॥

వనస్పతఇదంనమమ ॥

పూర్వపరిషేచనమువలెనే ఉత్తరపరిషేచనముచేసి ఉపస్థానమంత్రములు చెప్పుచూ అగ్నినిప్రార్థించవలెను.

ఉత్తరపరిషేచనంకృత్వా ॥ అదితేన్వ ....ప్రాసావీః ॥

ఉపస్థానమ్

అగ్నేత్వంనో అన్తమః। ఉతత్రాతా శివోభవవరూథ్యః। తంత్వాశోచిష్ఠ దీదివః । సుమ్నాయనూనమీమహే సఖిభ్యః । వసురగ్ని ర్వసుశ్రవాః । అచ్ఛానక్షి ద్యుమత్త మోరయిందాః । సనోబోధి శ్రుధీహవ మురుష్యాణో అఘాయత స్సమస్మాత్ ॥

క్రిందివాక్యముపలికి, అనాజ్ఞాతాదిమంత్రములను జపించవలెను.

హోమసాద్గుణ్యార్థం అనాజ్ఞాతత్రయమన్త్ర జపంకరిష్యే ॥

౧. ఓం అనాజ్ఞాతం యదాజ్ఞాతం యజ్ఞస్య క్రియతే మిథు ।
అగ్నే తదస్య కల్పయత్వగ్ంహివేత్థ యథా తథమ్ ॥

౨. పురుషసమ్మితో యజ్ఞో యజ్ఞః పురుష సమ్మితః ।
అగ్నే తదస్య కల్పయ త్వగ్ంహివేత్థ యథా తథమ్ ॥

౩. యత్పాకత్రా మనసా దీనదక్షాన యజ్ఞస్య మన్వతే మర్తాసః
అగ్నిష్టద్ధోతా క్రతువిద్విజానన్ యజిష్ఠోదేవాగ్ం ఋతుశోయజాతి॥

యజమానిక్రిందివాక్యముపలికి, అక్షతోదకములనుహరివేణమునందు విడిచి, అభివాదనాంతముచేసి, పిమ్మటఆచమనముచేయవలెను.

అనేన ప్రాతరౌపాసనహోమేన భగవాన్సర్వాత్మకః సర్వంశ్రీ యజ్ఞేశ్వరస్సుప్రీణాతు సర్వంశ్రీయజ్ఞేశ్వరార్పణమస్తు ॥

స్వస్తిశ్రద్ధామిత్యాదభివాదనాన్తం కుర్యాత్ ॥

స్వస్తి శ్రద్ధాం .... అభివాదయే ॥ ఆచమ్య ॥

తదుపరి నూతనవస్త్రప్రదానము, ఆశీర్వచనము, ఫలప్రదానములు, మంగళహారతి జరిపించవలెను.

చిట్టః అయాశ్చ భూర్భువస్సువ ర్మహాహవిర్హోతా మనోజ్యోతి ర్యదస్మిన్ త్రయస్త్రిగ్ంశ త్తన్తుంతన్వ న్నుద్బుధ్య స్వోదుత్తమ ముద్వయ ముదుత్యం చిత్రందేవానా మగ్నేభ్యా వర్తిన్నగ్నే అఙ్గిరః పునరూర్జా సహ రయ్యా భూర్భువస్సువ స్స్వతే అగ్నే ఇత్యష్టాదశ ॥

శ్లో॥ మాసత్రయేత్ కృఛ్రంస్యాత్ షణ్మాసే ద్విగుణం భవేత్ ।
త్రిగుణంసవమాసేతు పఞ్చకృఛ్రాణివత్సరే ॥

మూడుమాసములు ఔపాసనము విడిచినచో ఒకటి, ఆరుమాసములకు రెండు, తొమ్మిదిమాసములకు మూడు, సంవత్సరమునకు ఐదుకృఛ్రములు చేయవలెను.

శ్లో॥ షష్ఠప్రస్థమితంధాన్యం ప్రస్థత్రికమితంఘృతమ్ ।
ఔపాసనార్థమాఖ్యాతం వత్సరస్యమనీషిభిః ॥

అ॥ ఒకసంవత్సరము ఔపాసనమువిడచినచో ఆరుకుంచములధాన్యమున్ను మూడుకుంచములఆజ్యమునూ హోమద్రవ్యముగా దానముచేయవలెను.

పునస్సన్ధానం సమాప్తమ్.





గర్భాధానము

యజమాని పత్నీసహితముగా ఫలదక్షిణ తాంబూలములను చేతపుచ్చుకొని, మమాగ్నేఅనువాకమును పఠించినపిమ్మట ఆసనములపైకూర్చొనగా, సభాసదులు యజమానులశిరస్సులపై అక్షతలువేయవలెను.

పిమ్మట యజమానులు తమచేతనున్న ఫల, దక్షిణ, తాంబూలములను బ్రహ్మగారికిఇచ్చి, ఆచమనముచేసి, గర్భాధానమునకు సంకల్పముచేసి, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనములు చేయవలెను.

ఆచమ్య।కేశవాయస్వాహా ....యశ్శివోనామరూపాభ్యాం.. ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వరప్రీత్యర్థంమద్ధర్మపత్న్యాం ఋతుస్నాతాయాం భార్యాయాం గర్భాధానాఖ్యం కర్మకరిష్యమాణ స్తదఙ్గత్వేన తదాదౌ శుద్ధ్యర్థం వృద్ధ్యర్థం శాస్త్రర్థ మభ్యుదయార్థఞ్చ మహాజనైస్సహ స్వస్తి పుణ్యాహవాచనం కరిష్యే। ఆదౌ నిర్విఘ్నపరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతిపూజాం కరిష్యే॥

గణపతిపూజాంకృత్వా । పుణ్యాహంవాచయిత్వా ॥

నూతన వస్త్రప్రదానము

పిమ్మట వధూవరులకు నూతనవస్త్రములు వారివారి అత్తవారు ఈయవలెను.

అర్చత ప్రార్చత । యువం వస్త్రాణిపీవసావసా థేయువో రచ్ఛిద్రా
మన్తవో హసర్గాః। అవాతిరత మన్నృతాని విశ్వర్తేనమిత్రా వరుణా సచేథే॥

వేదమూర్తులైనబ్రహ్మశ్రీ / మహారాజశ్రీ ......గారు తమకుమార్తె గర్భాధాన మహోత్సవసమయమందు అల్లునిఆశీర్వదించి, నూతనవస్త్రములను సమర్పించడమైనది.

సుమఙ్గలీరియం వధూరిమాగ్ం సమేతపశ్యత ।
సౌభాగ్యమస్యైదత్వా యాథాస్తం విపరేతన॥

వేదమూర్తులైనబ్రహ్మశ్రీ / మహారాజశ్రీ......గారు తమకుమారుని గర్భాధానమహోత్సవ సమయమందు కోడలునిఆశీర్వదించి, నూతనవస్త్రములను సమర్పించడమైనది.

బ్రహ్మగ్రన్థిః

వధూవరులిద్దరూ ఆ నూతనవస్త్రములను కట్టుకొని ఆచమనముచేసి సభావందనము చేయవలెను.

పిమ్మట క్రిందిఅనువాకమునుచెప్పుచూ తాంబూలమునందు ఎండుఖర్జూరపుకాయ, దక్షిణఉంచి, వాటిని ముందువరునికందువాచివర, అట్లే వధువుచీర చెంగున ముడివేసికట్టి ఆరెండుచెంగులనుకలిపి బ్రహ్మగారు ముడివేయవలెను.

ధృత్వా । ఆచమ్య । సభాయైనమః ॥

యోగక్షేమస్య క్లప్త్యై। యుక్తంక్రియాతా ఆశీఃకామే యుజ్యాతాఇతి।

ఆశిషస్సమృద్ధ్యై। గ్రన్థింగ్రథ్నాతి। ఆశిషఏవాస్యాం పరిగృహ్ణాతి। పుమాన్వై గ్రన్థిః। స్త్రీపత్నీ। తన్మిథునమ్। మిథునమేవాస్య తద్యజ్ఞే కరోతి ప్రజననాయ। ప్రజాయతే ప్రజయాపశుభి ర్యజమానః। అథోఅర్ధోవా ఏషఆత్మనః। యత్పత్నీ। యజ్ఞస్యధృత్యా అశిథిలం భావాయ। సుప్రజసస్త్వా వయగ్ం సుపత్నీరుపసేదిమేత్యాహ । యజ్ఞమేవ తన్మిథునీ కరోతి । ఊనేఽతిరిక్తం ధీయాతా ఇతిప్రజాత్యై। మహీనాంపయోస్యోష ధీనాగ్ం రసఇత్యాహ। రూపమేవాస్యై తన్మహిమానం వ్యాచష్టే। తస్యతే ఽక్షీయమాణస్య నిర్వపామిదేవ యజ్యాయా ఇత్యాహ। ఆశిష మేవైతామాశాస్తే ॥

యోవైతాం బ్రహ్మణోవేద అమృతేనా వృతాంపురీమ్ ।
తస్మైబ్రహ్మాచ బ్రహ్మాచఆయుః కీర్తింప్రజాందదుః ॥

బ్రహ్మగ్రన్థి ముహూర్త స్సుముహూర్తోఽస్తు ॥

గర్భాధాన ఖండలు

వరుడుసంకల్పించిన పిమ్మట వధువునుతనకుకుడిప్రక్కన కూర్చుండజేసి, ఒకపళ్లెమునందురెండురవికెలబట్టలను, రెండుతాంబూలములను, వాటియందు రెండుకొబ్బరిబొండములను, ఒకఅరటిపండ్లఅత్తలమును, దక్షిణనుఉంచి, వధువుభుజముపైనుండి వరుడుచేయివేసి, వధూవరులుఇరువురూ వారిఇరువురిరెండుచేతులతోనూ ఆపళ్లెమునుపట్టుకొనియుండగా క్రిందిఅనువాకములను పఠించవలెను.

ఆచమ్య ॥ ప్రాణానాయమ్య ..... శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మద్ధర్మపత్న్యాం ఋతుస్నాతాయాం భార్యాయాం ప్రథమగర్భ సంస్కారద్వారా సర్వగర్భశుద్ధ్యర్థం గర్భాధానాఖ్యం కర్మకరిష్యే। ఉత్తరోవరః ॥

ఆరోహోరు ముపబర్హస్వ బాహుం పరిష్వజస్వ జాయాగ్ం సుమనస్య మానః । తస్యాం పుష్యతంమిథునౌసయోనీ బహ్వీంప్రజాఞ్జన యన్తౌసరేతసా । ఆర్ద్రయాఽరణ్యా యత్రామన్థత్పురుషం పురుషేణ శక్రః। తదేతామిథునౌ సయోనీప్రజయా ఽమృతేనేహగచ్ఛతమ్ । అహం గర్భమదధా మోషధీష్వహం విశ్వేషు భువనేష్వన్తః । అహం ప్రజాఅజన యం పితౄణామహం జనిభ్యో అపరీషు పుత్రాన్ । పుత్రిణేమా కుమారిణా విశ్వమాయు ర్వ్యశ్నుతమ్ । ఉభాహిరణ్య పేశసావీతిహోత్రా కృతద్వసూ। దశస్యంత్వా ఽమృతా యకగ్ంశమూథో రోమశగ్ంహథో దేవేషు కృణుతోదువః ॥౧॥

విష్ణుర్యోనిం కల్పయతు త్వష్టారూపాణి పిగ్ంశతు । ఆసిఞ్చతు ప్రజాపతిర్ధాతా గర్భందధాతుతే । గర్భంధేహి సినీవాలి గర్భంధేహి సరస్వతి । గర్భన్తేఅశ్వినౌ దేవావాధత్తాం (అశ్వినావుభా వాధత్తాం)పుష్కర స్రజా । హిరణ్యయీఅరణీ యంనిర్మన్థతోఅశ్వినా । తన్తేగర్భగ్ం హవామహే దశమే మాసిసూతవే । యథేయంపృథివీ మహీతిష్ఠన్తీగర్భ మాదధే। ఏవన్త్వం గర్భమాధత్స్వ దశమే మాసిసూతవే ॥ యథాపృథి వ్యగ్నిగర్భా ద్యౌర్యథేన్ద్రేణ గర్భిణీ । వాయుర్యథాదిశాంగర్భ ఏవంగర్భందధామితే। విష్ణోశ్రేష్ఠేన రూపేణాస్యాం నార్యాఙ్గవీన్యామ్ । పుమాగ్ంసం గర్భమాధేహి

దశమేమాసి సూతవే । నేజమేష పరాపత సపుత్రః పునరాపత । అస్యైమే పుత్రకామాయై గర్భమాధేహి యఃపుమాన్ । వ్యస్యయోనిం ప్రతిరేతో గృహాణ పుమాన్పుత్రోధీయతాం గర్భోఅన్తః । తంమాతా దశమాసోబిభర్తు సజాయతాం వీరతమస్స్వానామ్। ఆతేగర్భో యోనిమేతు పుమాన్‌బాణ ఇవేషుధిమ్ । ఆవీరోజాయతాం పుత్రస్తేదశమాస్యః ॥౨॥

కరోమితే ప్రాజాపత్య మాగర్భో యోనిమేతుతే । అనూనః పూర్ణో జాయతామశ్లోణో ఽపిశాచధీతః । పుమాగ్ంస్తే పుత్రోనారితం పుమానను జాయతామ్ । తాని భద్రాణి బీజాన్యృషభా జనయన్తునౌ। యాని భద్రాణి బీజాన్యృషభా జనయన్తినః। తై స్త్వం పుత్రాన్ విన్దస్వ సాప్రసూ ర్ధేనుకా భవ । కామస్సమృధ్యతాం మహ్య మపరాజితమేవమే । యంకామం కామయేదేవ తంమేవాయో సమర్ధయ ॥౩॥

పైఅనువాకములుచెప్పినతరువాత వధువులేచి, వరునకు ఎడమప్రక్కన కూర్చుండవలెను. పిదపసభాసదులు క్రిందివాక్యము పలికి దంపతులశిరస్సులపై అక్షతలువేయవలెను.

దక్షిణోవరః॥ గర్భాధానముహూర్త స్సుముహూర్తోఽస్తు ॥

పిమ్మటదంపతులు పళ్ళెములోఉన్న ఫలదక్షిణతాంబూలములు బ్రహ్మగారికి ఈయవలెను.

యాఃఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చ పుష్పిణీః ।

బృహస్పతి ప్రసూతాస్తానో ముఞ్చన్త్వగ్ంహసః ॥

శ్లో ॥ ఫలం మనోరథ ఫలం పుత్రపౌత్ర ప్రవర్ధనమ్ ।

యస్మా త్తస్మా చ్ఛివం మేస్యాదత శ్శాన్తిం ప్రయచ్ఛమే ॥

ఫలదాన కల్పోక్త సంపూర్ణ సకలఫలావాప్తిరస్తు ॥

పిమ్మట ఆభ్యుదయక, కర్మణః పుణ్యాహవాచనములు చేయవలెను.

ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం గర్భాధానాఙ్గభూత మాభ్యుదయకం కర్మకరిష్యే ॥ ఆభ్యుదయక .... సంప్రదదేనమమ॥

తదఙ్గ కర్మణఃపుణ్యాహం వాచయిష్యే ॥

సోదకంకలశం ..... పత్నీమార్జనాన్తం కుర్యాత్ ॥

ఆభ్యుదయక, కర్మణః పుణ్యాహము నామకరణములో పేజీ నెం. 119 చూడుడు.

పిమ్మట గౌరీపూజచేయవలెను. ఇదిఆచారము. తరువాత ఆశీర్వచనము, తరువాత ముత్తయిదువులు వధూవరులచే క్షీరాన్నము భుజింపచేసి, వధూవరులు ఇరువురనూ పాన్పుపై కూర్చుండచేసి, దంపతీ తాంబూలములు ఇప్పించెదరు. వధువుచెంగున వరునిచే బంగారువస్తువుకట్టింతురు.

గర్భాధానం సమాప్తమ్.





గర్భవతియైన స్త్రీకి పురుష సంతతి కలుగుటకు చేయు కర్మయే

పుగ్ం సువనమ్

భార్యగర్భవతియనిస్పష్టముకాగా పుష్యమీనక్షత్రమున పుంసువనము చేయదలిచినభర్త తూర్పుగాకాని, ఉత్తరముగాకానిప్రసరించిన రెండుజంట పండ్లుగల మఱ్ఱిచిగురును తేవలెను.

సూ॥ పుగ్ంసువనం వ్యక్తేగర్భేతిష్యేణ న్యగ్రోధస్యయా ప్రాచ్యుదీచీవా శాఖా తతస్సవృషణాగ్ం శుఙ్గామాహృత్య ॥

నిత్యకృత్యమగు ప్రాతరౌపాసనచేయవలెను.

ప్రాతరౌపాసనం కృత్వా ॥

పిమ్మట యజమానిపత్నీసహితముగా ఫలదక్షిణ తాంబూలములను చేత పుచ్చుకొని, మమాగ్నేఅనువాకమును పఠించినపిమ్మట ఆసనములపై కూర్చొనగా, సభాసదులు యజమానులశిరస్సులపై అక్షతలువేయవలెన్ను.

తదుపరి యజమానులు తమచేతనున్న ఫల, దక్షిణ, తాంబూలములను

బ్రహ్మగారికిఇచ్చి, ఆచమనముచేసి, పుంసవనమునకుసంకల్పముచేసి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనములు చేయవలెను.

సంకల్పః

ఆచమ్య .... ప్రీత్యర్థం మద్ధర్మపత్న్యాం ఉత్పత్స్యమానగర్భస్య గార్భిక బైజికదోష పరిహారద్వారా జ్ఞానోదయ ప్రతిరోధి పరిహారద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం పుగ్ంసువనాఖ్యం కర్మకరిష్యమాణ స్తదఙ్గత్వేన తదాదౌశుద్ధ్యర్థం వృద్ధ్యర్థం శాన్త్యర్థ మభ్యుదయార్థఞ్చ మహాజనైస్సహ స్వస్తి పుణ్యాహవాచనం కరిష్యే। ఆదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతిపూజాం కరిష్యే ॥

గణపతిపూజాంకృత్వా । పుణ్యాహంవాచయిత్వా ॥

యజమాని పుంసవనమునకు సంకల్పించి, అక్షతోదకములను హరివేణ మునందువిడచి, పిమ్మట రక్షాసూత్రపూజకుసంకల్పించి, పూజించవలెను.

రక్షాబన్ధనము

ప్రాణానాయమ్య.....ప్రీత్యర్థం మద్ధర్మపత్న్యాం ఉత్పత్స్యమాన గర్భస్య గార్భిక బైజికదోషపరిహారద్వారా జ్ఞానోదయప్రతిరోధిపరిహారద్వారా శ్రీ పరమేశ్వరప్రీత్యర్థం పుగ్ంసువనాఖ్యం కర్మకరిష్యే॥తదంగ ఆవయోఃరక్షార్థం రక్షాబన్ధనం కరిష్యే॥ రక్షాసూత్రపూజాం కృత్వా॥ ఆవయోఃరక్షాం బధ్వా॥

పిమ్మట యజమానికుడిచేతికి **విశ్వేత్తాతే** అనుమంత్రముచెప్పి బ్రహ్మగారు రక్షాబంధనముచేయవలెను. తరువాత యజమానిబృ**హత్సామ** అనుమంత్రము చెప్పి తనభార్యఎడమచేతికి రక్షాబంధనము చేయవలెను.

పిమ్మట బ్రహ్మగారు ఇరువురి శిరస్సులపైన అక్షతలువేయవలెను.

విశ్వేత్తాతే సవనేషు ప్రవాచ్యా యాచ్చ కర్థమఘవన్నిన్ద్ర సున్వతే।
పారావతం యత్పురుసం భృతం వస్వపావృణో శ్శరభాయ ఋషి బన్ధవే॥

బృహత్సామక్షత్ర భృద్వృద్ధ వృష్ణియం త్రిష్టుభౌజశ్శుభిత ముగ్ర వీరమ్। ఇన్ద్ర స్తోమేన పఞ్చదశేన మధ్యమిదం వాతేన సగరేణ రక్ష॥

రక్షాబంధన ముహూర్తస్సుముహూర్తో ఽస్తు॥

పుంసవన హోమః

యజమాని పుంసవనహోమమునకు సంకల్పించి, అక్షతోదకములను హరివేణమునందు విడువవలెను.

పిమ్మట తనభార్యను తనకుదక్షిణము వైపున కూర్చుండచేయవలెను.

ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మద్ధర్మపత్న్యాం ఉత్పత్స్య మాన గర్భస్య గార్భిక,బైజికదోషపరిహారద్వారాజ్ఞానోదయ ప్రతిరోధిపరిహార ద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం పుగ్ంసువన హోమాఖ్యంకర్మకరిష్యే ॥

ఉత్తరతో యజమానః॥

ఔపాసనాగ్నియందు **భూర్భువస్సువరోం**మొదలు షట్పాత్రాసాదన విధాన ముగా దేవపాత్రాసాదన **ఇధ్మమితరదర్వీం** వరకుచేసి, వాటికిఉత్తరమున దర్భ లను పరచి, వాటిపైక్రిందిమనుష్యపాత్రలనుకూడా ఒక్కమారుగాఆసాదన చేయ వలెను. భూర్భువస్సువరోమ్ ..... ఇధ్మమితర దర్వీమ్ ॥

శ్లో॥ ఫలద్వయేన సంయుతం వటాఙ్కురం దృషత్సుతౌ ॥
సుపాయనాయ వస్త్రకం క్షిపేత్సహైవపుంసువే ॥

పుంసవనమందు మనుష్యపాత్రలైన జంట పండ్లతోకూడినమఱ్ఱిచిగురు, కల్వము, పాత్రము, వడపోతకు వస్త్రమున్నూ, ఒక్కమారుగ ఉంచవలెను.

పవిత్రము కట్టుట మొదలు **సోమాయస్వాహా** వరకుచేసి **ధాతాదధాతు** మొదలుగాగల యెనిమిది హోమములు చేయవలెను. 151పేజీలోచూడుడు.)

సూ॥ అప్రచ్ఛిన్నాగ్రావనంతరగర్భౌ దర్భౌ ... **సోమాయేదంనమమ** ॥

ధాతాదధాతున ఇత్యష్టాజ్యాహుతీర్హుత్వా ॥

సూ॥ ఇధ్మసంనహనం జయాదిసౌవిష్టకృతగ్ం హుత్వా । ఇధ్మసన్నహనా న్యద్భిస్సగ్గ్స్పృశ్యాగ్నౌ ప్రహరతి ॥ **రుద్రాయతంతిచరాయేదంనమమ॥**

తదుపరి జయాదిహోమములు, యదస్యకర్మణో అనుమంత్రమును హోమముచేసి, పిమ్మటపరిధులను అగ్నియందుఉంచి, స్రుక్కుయందుస్రువముతో ఆజ్యమునుఒక్కమారుగ్రహించి, స్రుక్కుబిలమునందు స్రువమునుబోర్లించి, ఏకధారగా సంస్రావహోమమునుచేసి, పిమ్మట అనాజ్ఞాతాదిహోమములు, అభివాదనాంతము చేయవలెను.

యదస్య కర్మణో..... **అగ్నయేస్విష్టకృత ఇదంనమమ** ॥ శమ్య ఆపోహ్య తతః పరిధయః ఆఘార సమిధౌప్రహరతి దర్వ్యా మితర దర్వ్యగ్రమవదాయ సగ్గ్రావేణాభిజుహోతి । **వసుభ్యోరుద్రేభ్యఆదిత్యేభ్యస్సగ్గ్రావభాగేభ్యఇదం నమమ**...అస్మిన్‌పుంసవన హోమాఖ్యేకర్మణి అనాజ్ఞాతాది ప్రాయశ్చిత్త హోమాని కరిష్యే॥ అనాజ్ఞాతం .... అహంభోఅభివాదయే ॥

అనంతరము రజస్వలకాని కన్యచే కల్వమందు పాత్రముతో పాత్రాసాదనయందుంచిన జంటపండ్లమఱ్ఱికొనను నూరించి, నూతనవస్త్రముచే వడపోయించి, అగ్నికి పడమటగా యజమాని తన భార్యను (గర్భవతిని) తూర్పుశిరస్సుగా ముఖము పైకి ఉండునట్లు పరుండజేసి క్రిందియజస్సుచెప్పి, తన కుడిచేతి బ్రొటనవ్రేలితో ఆమెకుడిముక్కురంధ్రములో గర్భమునకుదిగునట్లు ఒక్కమారుగ ఆమఱ్ఱిపండ్లరసమును పిండవలెను. (ఆరసమును ఆమెఉమ్మరాదు.)

సూ॥ అనవస్నాతయాకుమార్యా దృషత్పుత్రే దృషత్పుత్రేణ ప్రేషయిత్వా। పరిప్లావ్య। అపరేణాగ్నిం ప్రాచీముత్తానాంనిపాత్య ఉత్తరేణ యజుషాఙ్గుష్ఠేన దక్షిణే నాసికాచ్ఛిద్రే పినయతి ॥

పుగ్ం సువనమసి । ఆభిష్ట్వాఽహందశభిరభిమృశామి దశమాస్యాయసూతవే । యథైవసోమః పవతే యథాసముద్ర ఏజతి । ఏవన్తే గర్భ

ఏజతు సహజరాయుణా నిష్క్రమ్య ప్రతితిష్ఠ త్వాయుషి బ్రహ్మవర్చసి యశసివీర్యేఽన్నాద్యే । దశమాసాఞ్ఛ శయానో ధాత్రాహి తథాకృతమ్। ఐతుగర్భో అక్షతో జీవో జీవన్త్యాః। ఆయమనీర్య మయత గర్భమాపో దేవీ స్సరస్వతీః। ఐతుగర్భో అక్షతో జీవో జీవన్త్యాః । తిలదేఽవ పద్యస్వ నమాగ్ం సమసి నోదలమ్ । స్థవిత్ర్యవ పద్యస్వ నమాగ్ంసేషు నస్నావసు నబద్ధమసి మజ్జసు । నిరైతుపృశ్ని శేవలగ్ం శునే జరాయ్వత్తవే ॥3॥

(అన్తేసకృత్) దంపతులు యథాప్రకారముగా కూర్చొన్న అనంతరము ఆశీర్వచనము, ఫలప్రదానములు, మంగళ హారతి జరిపించవలెను.

శ్లో॥ అన్వారభ్య వధూం పూర్వం హోమస్సీమన్త వద్భవేత్ ।
ప్రహారోపిచ సంస్రావో విశేష ఇతి సంస్మృతః ॥

వధువుకు సంబంధించిన కర్మగనుక, దక్షిణ వధువుగా సీమంతములో వలెనే హోమము చేయవలెను. కాని పరిధి ప్రహారము, సంస్రావ హోమము పుంసవనములో అధికములు.

శ్లో॥ సీమన్తోన్నయనం కర్మ యస్మిన్నేక దినే భవేత్ ।
తత్ర పుంసువనంచేత్తు పూర్వా పుంసువనక్రియా ॥

పుంసువన సీమంతములు రెండుఒక్కనాడు చేయవలనివచ్చినచో ముందు పుంసువనము చేసి తరువాత సీమంతము చేయవలెను.


శ్లో॥ ద్వితీయేచ తృతీయేచ మాసి పుంసువనం భవేత్ ।
వ్యక్తిగర్భే భవేత్కార్యం సీమన్తేన సహోథవా ॥

గర్భము స్థిరపడిన రెండుమూడు మాసములలోగాని సీమంతదివసమునగానీ పుంసువనము చేయవలెను.

<u>పుగ్ంసువనం సమాప్తమ్.</u>



గర్భవతియైన స్త్రీకి పాపిటను ఎగదువ్వుటకై చేయు కర్మయే



సీమంతోన్నయనముఅనుకర్మ తొలిచూలుననాలుగవనెలలో జరుపవలెను. ముందుగా ప్రాతరౌపాసనము చేయవలెను.

సూ॥ సీమన్తోన్నయనంప్రథమేగర్భేచతుర్థేమాసి । ప్రాతరౌపాసనంకృత్వా

పిమ్మట యజమానిపత్నీసహితముగా ఫలదక్షిణ తాంబూలములను చేత పుచ్చుకొని,**మమాగ్నే**అనువాకమును పఠించినపిమ్మట ఆసనములపై కూర్చొనగా, సభాసదులు యజమానులశిరస్సులపై అక్షతలువేయవలెను.

పిమ్మట యజమానులు తమచేతనున్న ఫల, దక్షిణ, తాంబూలాదులను బ్రహ్మగారికిఇచ్చి, ఆచమనముచేసి, సీమంతమునకు సంకల్పముచేసి, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనములు చేయవలెను.

<u>సంకల్పః</u>

ఆచమ్య ॥ ప్రాణానాయమ్య ..... శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మద్ధర్మపత్న్యాం సీమన్తోన్నయనాఖ్యం కర్మకరిష్యమాణస్తదఙ్గత్వేన తదాదౌ శుద్ధ్యర్థం వృద్ధ్యర్థం శాన్త్యర్థమభ్యుదయార్థఞ్చ మహాజనైస్సహస్వస్తి పుణ్యాహవాచనంకరిష్యే। ఆదౌ నిర్విఘ్నపరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతి పూజాం కరిష్యే ॥ గణపతిపూజాంకృత్వా । పుణ్యాహంవాచయిత్వా ॥

యజమాని సీమంతమునకు సంకల్పించి, రక్షాసూత్రములను పూజించి, పుంసవనములో వలెనే రక్షాసూత్రములను ఇరువురూ ధరించి, ఆభ్యుదయక కర్మణఃపుణ్యాహవాచనములనుచేసి సీమంతహోమములకు సంకల్పించవలెను.

ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వరప్రీత్యర్థంమద్ధర్మపత్న్యాం సీమన్తోన్నయనాఖ్యం కర్మకరిష్యే ॥ తదఙ్గత్వేనోభయోః రక్షార్థం రక్షాబన్ధనం కరిష్యే । పూజాంకృత్వా । ఆవయోః రక్షాంబధ్వా ॥

ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం సీమన్తోన్నయనాఙ్గత్వేన ఆభ్యుదయకం కర్మకరిష్యే ॥ ఆభ్యుదయక...సంప్రదదే నమమ॥

ఆభ్యుదయక కర్మణఃపుణ్యాహము పేజీ నెం. 119 చూడుడు.

తదఙ్గ కర్మణఃపుణ్యాహం వాచయిష్యే ॥

సోదకం కలశం....పత్నీ మార్జనాంతం కుర్యాత్ ॥

<u>సీమన్తోన్నయన హోమః</u>

పిమ్మట యజమానితనభార్యను తనకు కుడివైపున కూర్చుండచేసి, ఔపాసనాగ్నియందు **భూర్భువస్సువరోం**నుండి **ఇతరదర్వీం**వరకు షట్పాత్రాసాదన చేయవలెను. పిమ్మట దేవపాత్రలకుఉత్తరమున దర్భలనుపరచి, వాటిపై క్రింది మనుష్యపాత్రలను ఒక్కమారుగా ఆసాదన చేయవలెను.

ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మద్ధర్మపత్న్యాంప్రథమే గర్భేకర్తవ్య సీమన్తోన్నయనహోమాఖ్యం కర్మకరిష్యే ॥

ఉత్తరతో యజమానః॥

ఓం భూర్భువస్సువరోమ్..... ఇధ్మమితర దర్వీమ్ ॥

శ్లో॥ యవాన్విరూఢాన్ శలలీసపుంజాన్ గ్లప్సోయవానామపి బన్ధనఞ్చ।
ఏతాని సీమన్త విధౌప్రయుంజా త్పాత్రాణి సాకం ఖలు మానుషాణి ॥

సీమంతకర్మయందు మనుష్యపాత్రలైన మొలచిన ధాన్యమును, ఏదుపంది ముల్లును, మూడుబర్హిస్సు కట్టలును, మేడికాయలగుత్తియు, యవలనుదండగా గుచ్చుటకుదారమును ఒక్కమారుగా ఆసాదనచేయవలెను.

పవిత్రముకట్టుట మొదలు **సోమాయస్వాహా** వరకుచేసి **ధాతాదధాతు** మొదలుగాగల యెనిమిది హోమములు చేయవలెను. (151 పేజీలో చూడుడు.)

సూ॥ పవిత్రకరణాద్యాజ్య భాగాన్తేన్వారబ్ధాయా ముత్తర ఆహుతీర్హుత్వా।

సూ॥ అప్రచ్ఛిన్నాగ్రావనంతరగర్భౌ దర్భౌ ... **సోమాయేదంనమమ** ॥

ధాతాదధాతున ఇత్యష్టాజ్యాహుతీ ర్హుత్వా ॥

పిమ్మట ఇధ్మమునకుకట్టిన దర్భత్రాటినివిప్పి, జయాదిహోమములుచేసి, అభివాదనాంతము వరకు చేయవలెను.

జయాదిహోమములకు పేజీనెం 47లో చూడుడు.

సూ॥ ఇధ్మసంనహనం జయాది ప్రతిపద్యతే అభివాదనాన్తంకృత్వా।

ఇధ్మసన్నహనాన్యద్భి.....అహంభోఅభివాదయే ॥

సుముహూర్తము

తరువాత యజమాని సుముహూర్తమందు అగ్నికి పడమట తన భార్యను తూర్పు ముఖముగా కూర్చుండబెట్టి, మూడుతెల్లమచ్చలుగల ఏదుపందిముల్లు తోను, మూడుబరిహస్సుకట్టలతోను, బ్రహ్మమేడిపండ్లగుత్తితోను, అనగా ఇవి అన్నియూ కలిపికట్టిన కట్టకొనతో వధువునాభిప్రదేశము మొదలుకొని శిరస్సు యొక్క జుట్టునడుమనున్న పాపిడిపొడవునాతుడిచి ఆ కట్టను పడమట పారవైచి ఉదకమును ముట్టుకొనవలెను. పైక్రియ చేయునపుడు మూడువ్యాహృతులు

న్నూ క్రిందిరెండుమంత్రములునూ చెప్పవలెను.

తతస్సుముహూర్తే :సూ॥అపరేణాఽగ్నిం ప్రాచీముపవేశ్యత్రీణ్యా శలల్యా దర్భ పుఞ్జీలైశ్శలాలుగ్లప్సేనేతి ఊర్ధ్వం సీమన్తమున్నయతి ॥ తైరేవనాభి ప్రదేశమారభ్యోర్ధ్వం శిరః కేశమధ్యస్థ సీమన్త రేఖాన్తమున్న యత్పుఞ్జం ప్రతీచీనంనిరస్యాఽపఉపస్పృశ్య॥ వ్యాహృతీభి రుత్తరాభ్యాఞ్చ ॥

భూః । భువః । సువః । రాకా మహగ్ం సుహవాగ్ం సుష్టుతీ హువే శృణోతున స్సుభగా బోధతుత్మనా । సీవ్యత్వప స్సూచ్యాచ్ఛిద్య మానయా దదాతు వీరగ్ం శతదాయ ముక్థ్యమ్॥

యాస్తేరాకేసుమతయ స్సుపేశసో యాభిర్దదాసి దాసుషేవసూని।
తాభిర్నో అద్యసుమనా ఉపాగహిసహస్రపోషగ్ం సుభగేరరాణా ॥

క్రిందివాక్యముపలికి సభాసదులు, యజమానదంపతుల శిరస్సులపై అక్షతలు వేయవలెను.

సీమన్తోన్నయన ముహూర్తస్సుముహూర్తోఽస్తు ॥

దిగువమంత్రములలోని చరిత్రనుపాడుదు అనివైణికులకు ఆజ్ఞాపించవలెను.

సూ॥ గాయన్తం ఇతివీణాగాధినౌ సగ్ంశాస్తి । ఉత్తరయోః పూర్వ సాల్వానామ్ । బ్రాహ్మణానా మితరా ॥

౧. యౌగన్ధరి రేవనోరాజేతి సాల్వీరవాదిషుః ।
వివృత్తచక్రాఆసీనాస్తీ రేణ (గౌతమి) తవ ॥

౨. సోమ ఏవనోరాజేత్యాహుర్బ్రాహ్మణీః ప్రజాః ।
వివృత్త చక్రా ఆసీ నాస్తీరేణ (గౌతమి) తవ ॥

కుండలిలో ఏనదీతీరవాసులు ఆనదీనామమునే చేర్చవలెను.
ఇధ్మసన్నహనా న్యద్భిస్సగ్గ్ ....**రుద్రాయతన్తిచరాయేదంనమమ**॥

అపఉపస్పృశ్య । లేపయోః ప్రస్తర్వస్తూష్ణీం బర్హిరఙ్క్త్వాగ్నౌ ప్రహరతి ॥

ఇక్కడ జయాదులు చెప్పనక్కరలేదు.

వరుదు క్రిందివాక్యములుపలుకుచూ స్రుక్కుచేత పరిధులను మూడుమార్లు తుడువవలెను.

సూ॥ దర్వ్యాపరిధీ ననక్తి । దర్వ్యాపరిధీ ననక్తి । దర్వ్యాపరిధీ ననక్తి ॥

పిమ్మట వరుదు పాత్రాసాదనచేసిన దర్భలయొక్క కొసలను కుడిచేతితో పట్టుకొని, ఎడమచేతిలోగల స్రుక్కునందు నొక్కి సప్రదక్షిణముగా తుడవవలెను.

సూ॥ పాత్రప్రయుక్త దర్భాగ్రాణి దర్వ్యామభ్యజ్య ॥

పిమ్మట వరుదు స్రువమును ఎడమచేతితో ఎత్తిపట్టుకొని, పాత్రాసాదన దర్భలను మధ్యకుమడిచి స్రువముయొక్కబిలములో తుడిచి, పిమ్మట స్రువమును బోర్లించి, కుడిచేయి క్రిందకు ఉంచి, పాత్రాసాదనమొదళ్ళతో నొక్కితుడవవలెను. ఇట్లుమూడుసార్లుచేయవలెను.

స్రువేమధ్యమూలేఅనక్తి ॥ మూలాఞ్జనేదక్షిణంపాణిమధఃకుర్యాత్ । ఏవంత్రిః॥

స్రుక్స్రువములనుతుడిచిన దర్భలలో కొన్నిదర్భలను వరుదుజ్ఞాపకముగా వేరేఉంచి, మిగిలినదర్భలను తనరెండుచేతులతో తూర్పునకుకొసలుండునట్లు స్రుక్కుయందుఉంచి, ఇదివరలోహోమముచేసిన దేవతలనుఉద్దేశించి క్రిందిత్యాగ ములు ఒక్కొక్కటీపలుకుచూ ఒక్కొక్కదర్భను అగ్నియందువేయవలెను.

సూ॥ కిఞ్చిత్తృణ మపాదాయ ప్రజ్ఞాతం నిధాయ । పాణిభ్యాం దర్వ్యాం ప్రతిష్ఠాప్య । హుత దేవతా ఉద్దిస్యాగ్నౌ ప్రహరతి ॥

ప్రజాపతయఇదంనమమ। ఇన్ద్రాయేదంనమమ । అగ్నయఇదం నమమ। సోమాయేదంనమమ। అగ్నయేస్విష్టకృతఇదంనమమ॥

వరుదు ఇదివరలో జ్ఞాపకముగా దాచిన దర్భలను దోసిటితో మూడుసార్లు గెంటి ఆదర్భలను అగ్నిలో వేయవలెను.వరుదు తన కుడిచేతి చూపుడువ్రేలును అగ్నికి చూపించుచూ **ఏతత్**అని మూడుమార్లుఅనవలెను. పిమ్మట రెండుచేతులతో అగ్నిని అభిమంత్రించి, భూమిని ముట్టుకొనవలెను.

సూ॥ అఞ్జలినా త్రిరుద్రుత్య తృణంప్రహరతి । త్రిరఙ్గుళ్యా స్నిర్దిశ్య ॥

ఏతత్ ॥ ఏతత్ ॥ ఏతత్ ॥

ఏతత్, ఏతత్, ఏతత్ । అగ్నిమభిమన్త్ర్య । భూమిముప స్పృశేత్॥

వరుడుముందుగా అగ్నికిపడమటఉన్నపరిధిని అగ్నియందుపడవేసి, పిమ్మటదక్షిణ, ఉత్తరపరిధులను ఒక్కసారిగాపడవేయనిశ్చయించినవాడై ఆపరిధులయొక్క కొసలనునిప్పులయందుగ్రుచ్చి పరిధులనుఅభిమంత్రణచేయవలెను.

సూ॥ మధ్యమపరిధిం ప్రహృత్య॥ యుగపదితరౌ ప్రహరన్ ।
ఉత్తరార్ధస్యాగ్ర మఙ్గారేషూపోహతి । పరిధీనభిమన్త్ర్య ॥

పిమ్మట వరుడు తూర్పునఉంచిన ఆఘారసమిధలను అగ్నిలోవేయవలెను.

సూ॥ ఆఘార సమిధౌ ప్రహరతి ॥

వరుడు స్రుక్కుయందు స్రువముతోఆజ్యమును ఒక్కమారుగ్రహించి, స్రుక్కుబిలమునందు స్రువమునుబోర్లించి, ఏకధారగాసంస్రావహోమముచేసి, క్రిందిత్యాగముపలుకవలెను.

సూ॥ దర్వ్యామితర దర్వ్యాగ్రమవదాయ సగ్గ్ స్రావేణాఽభి జుహోతి ॥
వసుభ్యోరుద్రేభ్యఆదిత్యేభ్యస్సగ్గ్స్రావభాగేభ్యఇదంనమమ ॥

పిమ్మట వరుడుఅనాజ్ఞాతాదిహోమములుచేసి, ఉత్తరపరిషేచనము, పూర్ణపాత్రవిసర్జనముచేయవలెను. తరువాతనేతితోతడిపినహవిశ్శేషమును బ్రాహ్మణునకు భోజనముగాపెట్టవలెను.

సూ॥ అస్మిన్ప్రకృతే కర్మణేత్యాది సిద్ధముత్తరపరిషేచనం తతఃప్రణీతా విమోకోపితేనసర్పిష్మతా బ్రాహ్మణంభోజయేత్ ॥ అస్మిన్ప్రకృతే....అభివాదయే॥

వరుడు తనకు పూజ్యులైనవారికి ఎద్దును ఈయవలెను.

సూ॥ యోస్యాపచితస్తస్మా ఋషభందదాతి॥ <u>ఆగ్నేయస్థాలీపాకం సమాప్తమ్</u>

పౌర్ణమాస్య స్థాలీపాకమ్

ఆగ్నేయస్థాలీపాకమైన తరువాత నాలుగుఔపాసనహోమములకు పూర్వము పౌర్ణమాస్యవచ్చినచో ఆపౌర్ణమాస్యరోజునే స్థాలీపాకముప్రారంభము.

సూ॥ ఆగ్నేయస్థాలీ పాకాదూర్ధ్వం యత్పర్వాగచ్ఛతి తస్మిన్నుపక్రమః ॥

పౌర్ణమాస్యయందు అనగా శుద్ధపాడ్యమినుండి పదునైదవరోజున ప్రాతరౌపాసనానంతరము ఆచమనముమొదలుసంకల్పమంతయుచేసి పౌర్ణమాస్యకు సంబంధించిచేయదగిన అగ్నిదేవతాకమైనస్థాలీపాకమును రేపుఉదయమునచేయుచున్నాను, అనిసంకల్పముచేయవలెను.

పౌర్ణిమాస్యామేవ పంచదస్యా ప్రాతఃకాలే । కృత ప్రాణాయామః దేశకాలౌ సంకీర్త్య । పౌర్ణమాసే నాగ్నేయేనస్థాలీపాకేన శ్వోయాజయిష్యే । ఇతి సంకల్ప్య ॥

తంత్రముఅంతయు స్థాలీపాకములోవలెనేచేయవలెను. వృషభదానము చేయనక్కరలేదు. పూర్ణపాత్రయేదక్షిణయని కొందరిమతము.

సర్వమాగ్నేయ స్థాలీపాకవత్ ॥ వృషభదానం నాస్తి । పూర్ణపాత్రస్తు దక్షిణేత్యేకే॥



నాన్దీబ్రాహ్మణ సమారాధనమ్

కన్యాదాత ఆచమనముచేసి, నాందీబ్రాహ్మణ సమారాధనకు సంకల్పించి బ్రాహ్మణులను గంధాదులచేపూజించి, దక్షిణా,వస్త్రములను సమర్పించి, భోజన కాలమందు హస్తోదకమును ఇవ్వవలెను. పిమ్మటఅక్షతోదకములను హరివేణము నందు విడువవలెను.

కన్యాదాతా ప్రాణానాయమ్య....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మమ కుమార్యాః పాణిగ్రహణాఙ్గత్వేన నాన్దీశోభనదేవతా బ్రాహ్మణ సమారాధనం కరిష్యే॥ నాన్దీశోభన దేవతాస్స్వరూపాబ్రాహ్మణాః యథాభాగశః అమీవో గన్ధాః। సుగన్ధాః॥ అలఙ్కారార్థాఇమే అక్షతాః। సన్త్వక్షతాః॥ సకలారాధనై శ్శోభనమస్తు॥ నాన్దీశోభన దేవతాస్స్వరూపా బ్రాహ్మణాః అమృతమస్తు॥ నాన్దీశోభనదేవతా స్సుప్రీతా స్సుప్రసన్నా వరదాభవన్తు॥

గన్ధర్వ స్థాపనమ్

వరుడుఆచమనముచేసి గంధర్వస్థాపనకైసంకల్పించి, పిమ్మటఒకదండ మునకు వస్త్రముగాని, సూత్రముగానికట్టి ప్రాణప్రతిష్ఠచేసి, గంధాదులచేఅలంక రించి, షోడశోపచారములచే పూజించవలెను.

ప్రాణానాయమ్య....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం స్థాలీపాకాదూర్ధ్వం గన్ధర్వస్థాపనం కరిష్యే॥

సూ॥ స్థాలీపాకాదూర్ధ్వం గన్ధర్వస్థాపనం తయోశ్శయ్యా మన్త్రేణ దణ్డో గన్ధలిప్తో వాససా సూత్రేణవా పరివీతస్తిష్ఠతి॥

విశ్వావసుగన్ధర్వరాజాయనమః ధ్యానావాహనాది షోడశోపచారైరభ్యర్చ్య॥

వధూవరులు క్రిందిశ్లోకమునుచెప్పి పైదండమును దంపతులనడుమ ఉంచుకొని మూడుఅహోరాత్రములు అగ్నితోపాటు పూజించుచుండవలెను.

శ్లో॥ విశ్వావసో ఽత్ర గన్ధర్వ దణ్డే రాత్రిత్రయం వసన్।
ఆవయోః ప్రీతి ముత్పాద్య రక్షమాం శుభలక్షణ॥
గన్ధర్వ స్థాపనముహూర్త స్సుముహూర్తో ఽస్తు॥

స్థాలీపాకముమొదలు మూడుపగళ్ళు, మూడురాత్రులు నూతనదంపతులు అధశ్శయనమును, బ్రహ్మచర్యమును, ఉప్పు,కారములేనిభోజనము చేయుచుండ వలెను.

సూ॥ యదహర్భ్యార్యామావహతే త్రిరాత్రముభయోరధశ్శయ్యా బ్రహ్మ చర్యం క్షారలవణవర్జనంచ॥

ఔపాసనమ్

స్థాలీపాకానంతరము తొమ్మిదిఘడియలకులోపల వరుడుసాయమౌపాస నము ప్రారంభించి, అక్కడనుండిప్రతిరోజూరెండుపూటలా,చేతితోఈఔపాసనాహు తులను బియ్యముతోగాని, యవలతోగానిచేయుచుండవలెను.

సూ॥ సాయం ప్రాతరత ఊర్ధ్వగ్ం హస్తేనైతే ఆహుతీ స్తండులై ర్యవైర్వా జుహుయాత్॥

స్థాలీపాకములోవలెనే మొదటి హోమము అగ్నిదేవతగా అగ్నికిమధ్యనూ, రెండవహోమము స్విష్టకృత్తుగా అగ్నిలోఈశాన్యముననూ చేయవలెను. ప్రాతః కాలమున మాత్రము అగ్నయేస్వాహాకు బదులుగా మొదటి హోమము సూర్యాయ స్వాహా॥ అనిచేయవలెను.

సూ॥ స్థాలీపాకవ ద్దైవతమ్ ॥ సౌరీ పూర్వాహుతిః ప్రాతరిత్యేకే॥

పూర్వోత్తర పరిషేచనములు స్థాలీపాకములోవలెనే చేయవలెను.

సూ॥ ఉభయతః పరిషేచనం యథాపురస్తాత్ ॥

సంకల్పః

వరుడు ఔపాసనకుసంకల్పముచేసి అక్షతోదకములను వధువుదోసిలిలో విడువగా, వాటినిఆమె హరివేణమునందు విడువవలెను.

సూ ॥ ఔపాసనమారప్స్యే। తేనయావజ్జీవం హోష్యామి ॥ ఇత్యుభయో స్సంకల్పః ॥

ప్రాణానాయమ్య.... శ్రీపరమేశ్వరప్రీత్యర్థం సాయమౌపాసనం తండులైర్హోష్యామి ॥

పిమ్మట వరుడు **భూర్భువస్సువరోం**నుండి **దేవసవితఃప్రసువ**అనువరకు చేయవలెను.

భూర్భువస్సువరోమిత్యాది పూర్వపరిషేచనాన్తం కృత్వా॥

ఓం భూర్భువస్సువరోం .... దేవసవితః ప్రసువ ॥

వరుడు కుడిచేతితో కడుగుడుబియ్యమునుతీసి, ఎడమచేతిలోపోసుకొని, ఆబియ్యముపై ఆజ్యమునుఅభిఘరించి, అందుసగభాగము కుడిచేతిలో వేసుకొని, క్రిందిమంత్రముచెప్పిఅగ్నికిమధ్యన హోమముచేసి, త్యాగము చెప్పవలెను.

సూ॥ హస్తే తండులానాదాయ । అభిఘార్య । ద్వేధా విభజ్య ॥

౧. అగ్నయే స్వాహా ॥ **అగ్నయఇదంనమమ** ॥

పిమ్మటవరుడు తనఎడమచేతిలోమిగిలినబియ్యమును, కుడిచేతిలో వేసుకొని, క్రిందిమంత్రముచెప్పిఅగ్నియందుఈశాన్యభాగమునహోమముచేయవలెను.

౨. అగ్నయే స్విష్టకృతే స్వాహా ॥ **అగ్నయే స్విష్టకృతఇదంనమమ** ॥

ఆహుతి సంసర్గలోపప్రాయశ్చిత్తార్థం వనస్పతిహోమం కరిష్యే॥

పిమ్మట వరుడు ఒకసమిధను ఆజ్యములోతడిపి క్రింది మంత్రము చెప్పి మంత్రాంతమందు ఆసమిధను అగ్నియందువేసి, త్యాగముచెప్పవలెను.

యత్రవేత్థ వనస్పతే దేవానాంగుహ్యా నామాని ।

తత్రహవ్యాని గామయ॥ వనస్పతఇదంనమమ ॥

తదుపరి ఉత్తర పరిషేచనము చేయవలెను.

ఉత్తరపరిషేచనం కృత్వా ॥ అదితేఽన్వమగ్గ్స్థాః ..... ప్రాసావీః॥

ఉపస్థానమ్

పిమ్మటవరుడు క్రిందిమంత్రములుచెప్పుచూఅగ్నికినమస్కరించవలెను.

అగ్నేత్వంనో అన్తమః। ఉతత్రాతా శివోభవ వరూథ్యః। తంత్వాశోచిష్ఠ దీదివః । సుమ్నాయనూనమీమహే సఖిభ్యః ॥ వసురగ్ని ర్వసుశ్రవాః । అచ్ఛానక్షి ద్యుమత్త మోరయిందాః । సనోబోధి శ్రుధీహవ మురుష్యాణో అఘాయత స్సమస్మాత్ ॥

వరుడు క్రిందివాక్యముపలికి, ఉదకముముట్టుకొని, అనాజ్ఞాతాది మూడు మంత్రములను జపించవలెను.

హోమసాద్గుణ్యార్థం అనాజ్ఞాతత్రయమన్త్రజపం కరిష్యే ॥

౧. ఓం అనాజ్ఞాతం యదాజ్ఞాతం యజ్ఞస్య క్రియతే మిథు ।

అగ్నే తదస్య కల్పయత్వగ్ంహివేత్థ యథా తథమ్ ॥

౨. పురుషసమ్మితో యజ్ఞో యజ్ఞః పురుష సమ్మితః ।

పునఃపతిభ్యో జాయాన్దా అగ్నే ప్రజయాసహ ॥

౨. పునఃపత్నీ మగ్నిరదా దాయుషా సహవర్చసా।

దీర్ఘాయురస్యాయః పతిస్సఏతు శరదశ్శతమ్ ॥

౩. విశ్వా ఉతత్వయా వయంధారా ఉదన్యాఇవ ।

అతిగాహే మహిద్విషః ॥

అతిష్ఠేమ మశ్మాన మశ్మేవ త్వగ్గ్ స్థిరాభవ ।

అభితిష్ఠ పృతన్యత స్సహస్వ పృతనాయతః ॥

క్రిందిమంత్రమునుచెప్పి పేలాలనుపూర్వమువలెనేగ్రహించి లాజ హోమమునూ, మునుపటివలెనే ప్రదక్షిణముచేసి వరునికి ఎడమప్రక్కన కూర్చొనవలెను.

సూ॥ హోమశ్చోత్తరయా పునః పరిక్రమణమ్॥

సూ॥ వధ్వఞ్జలావుపస్తీర్య ద్విర్లాజానోప్యాభిఘారయతి॥

3) త్వమర్యమా భవసి యత్కనీనాం నామస్వధా వధ్వర్యం బిభర్షి।

అఞ్జన్తి వృక్షగ్ం సుధితం నగోభి ర్యద్దమ్పతీ సమనసా కృణోషిస్వాహా॥

అర్యమ్ణఇదంనమమ ॥

౧. తుభ్యమగ్రే పర్యవహన్త్సూర్యాం వహతునా సహ।

పునఃపతిభ్యో జాయాన్దా అగ్నే ప్రజయాసహ ॥

౨. పునఃపత్నీ మగ్నిరదా దాయుషా సహవర్చసా।

దీర్ఘాయురస్యాయః పతిస్సఏతు శరదశ్శతమ్ ॥

౩. విశ్వా ఉతత్వయా వయంధారా ఉదన్యాఇవ ।

అతిగాహే మహిద్విషః ॥

లాజకట్నముగా వరుడు తనబావమరిదికి నూతనవస్త్రములను ఈయవలెను.

పిమ్మట వరుడు **ఇధ్మ సన్నహనము** మొదలుకొని **అహంభో అభివాదయే** వరకును తంత్రముఅంతయూచేసి పిదప ఆచమనముచేయవలెను.

సూ॥ ఇధ్మసన్నహనం జయాదిప్రతిపద్యతే.......అభివాదనాన్తంకృత్వా॥

ఇధ్మసన్నహనాన్యధ్విస్సగ్గ్ ..... అభివాదయే ॥ ఆచమ్య ॥

వరుడు క్రిందిరెండుమంత్రములుచెప్పి, ఇదివరలో వధువుమొలకు కట్టిన దర్భత్రాడు ముడినివిప్పవలెను.

సూ॥ ఉత్తరాభ్యాం యోక్త్రం విముచ్యతి ॥

౧. ప్రత్వాముఞ్చామి వరుణస్య పాశాద్యేనత్వా ఒబధ్నా త్సవితా సుకేతః।

ధాతుశ్చయోనౌ సుకృతస్యలోకే స్యోనంతే సహపత్యా కరోమి॥

౨. ఇమంవిష్యామి వరుణస్యపాశం యమ బధ్నీత సవితా సుశేవః।

ధాతుశ్చయోనౌ సుకృతస్య లోకేఒరిష్టాన్త్వా సహపత్యా కృణోమి॥

ప్రయాణ తంత్రమున్ను, యదృదాది హోమాదులున్ను, వధూ ప్రవేశమున్ను ప్రస్తుతము ఆచారమందులేదు కావున వ్రాయుటలేదు.

- ప్రధాన హోమముల చిట్ట -

సోమాయ గన్ధర్వా యాగ్నయే కన్యలాపితృభ్యః ప్రేతోముఞ్చా తీమాన్త్స మగ్నిరై త్విమామగ్ని ర్మాతేగృహే ద్యౌస్తేపృష్ఠ మప్రజస్తా మిమమ్మే వరుణ తత్వాయామి,త్వన్నోఅగ్నే సత్వన్నోఅగ్నే త్వమగ్నే ఇతి షోడశ ॥౧౬॥



ప్రవేశ హోమమ్

వధువుతోసహావరుడు గృహప్రవేశహోమమునకై సంకల్పించి, ఉత్తరవరుడై భూర్భువస్సువరోంమొదలు సోమాయేదంవరకుచేసి వధువుతనను తాకుచుండగా క్రింది పదమూడుమంత్రములుచెప్పుచూ, ప్రతీమంత్రముకూ నాలుగుమార్లు స్రువముతో స్రుక్కునందు ఆజ్యమునుగ్రహించుచూ, హోమములుచేయవలెను.

ప్రాణానాయమ్య....శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం అనయా నవోఢయా వధ్వాసహ వివాహ గృహప్రవేశహోమం కరిష్యే॥ ఉత్తరోవరః॥

సూ॥ అగ్నేరుప సమాధానాద్యాజ్యభాగాన్తే ఽన్వారబ్ధాయా ముత్తర ఆహుతీర్హుత్వా॥ ఆగన్గోష్ఠమితి త్రయోదశా జ్యాహుతీర్హుత్వా ॥

ఏకం । ద్వే । త్రీణి । చత్వారి । (పంచ) ॥

౧. ఆగన్గోష్ఠం మహిషీ గోభిరశ్వైరాయుష్మత్పత్నీ ప్రజయా స్వర్విత్ । బహ్వీం ప్రజాంజనయన్తీ సురత్నే మమగ్నిగ్ం శతహిమా స్సపర్యాథ్స్వాహా॥
అగ్నయఇదంనమమ॥

౨. అయమగ్నిర్గృహపతి స్సుసగ్ం సత్పుష్టివర్ధనః । యథాభగ స్యాభ్యాం దధద్రయిం పుష్టిమథో ప్రజాగ్స్వాహా ॥
అగ్నయేగృహపతఇదంనమమ ॥

౩. ప్రజాయా ఆభ్యాం ప్రజాపత ఇన్ద్రాగ్నీ శర్మయచ్ఛతమ్ । యథైనయోర్న

ప్రమీయాతా ఉభయోర్జీవతోః ప్రజాస్స్వాహా ॥
ఇన్ద్రాగ్నిభ్యామిదంనమమ ॥

౪. తేనభూతేన హవిషా ఽయ మాప్యాయతాం పునః । జాయాంయా మస్మా ఆవాక్షుస్తాగ్ం రసేనాభివర్ధతాగ్ స్వాహా ॥
ఇన్ద్రాగ్నిభ్యామిదంనమమ ॥

౫. అభివర్ధతాం పయసాఽభి రాష్ట్రేణ వర్ధతామ్ । రయ్యా సహస్ర పోషసేమౌస్తా మనపేక్షితౌ స్వాహా॥ ఇన్ద్రాగ్నిభ్యామిదంనమమ॥

౬. ఇహైవస్తం మావియోష్టం విశ్వమాయుర్వ్యశ్నుతమ్। మహ్యాఇన్ద్ర స్వస్తయే స్వాహా॥
ఇన్ద్రాయేదంనమమ॥

౭. ధ్రువైధిపోష్యా మయిమహ్యంత్వా ఽదాద్బృహస్పతిః। మయాపత్యా ప్రజావతీ సంజీవశరద శ్శతగ్స్వాహా ॥ బృహస్పతఇదంనమమ॥

౮. త్వష్టాజాయా మజనయ త్త్వష్టాఽస్యైత్వాంపతిమ్ । త్వష్టా సహస్రమాయూగ్ంషి దీర్ఘమాయుః కృణోతువాగ్ స్వాహా ॥ త్వష్ట్ర ఇదంనమమ॥

౯. ఇమంమే వరుణ శ్రుధీహవమద్యాచ మృడయ ।త్వామ వస్యురాచకే స్వాహా ॥
వరుణాయేదంనమమ ॥

౧౦. తత్త్వాయామి బ్రహ్మణా వన్దమానస్తదాశాస్తే యజమానోహవిర్భిః అహేడమానో వరుణేహ బోధ్యురుశగ్ం సమానఆయుః ప్రమోషీ స్వాహా॥
వరుణాయేదంనమమ॥

౧౧. త్వన్నోఅగ్నే వరుణస్య విద్వాన్ దేవస్య హేడోవయాసిసీష్ఠాః యజిష్ఠో వహ్నితమ శ్శోశుచానోవిశ్వా ద్వేషాగ్ంసి ప్రముముగ్ధ్యస్మథ్స్వాహా॥

అగ్నీవరుణాభ్యామిదంనమమ ॥

౧౨. సత్వన్నో అగ్నే వమోభవోతీ నేదిష్ఠోఅస్యా ఉషసోవ్యుష్టౌ। అవయక్ష్వనో వరుణగ్ంరరాణో వీహి మృడీకగ్ం సుహవోనఏధి స్వాహా॥

అగ్నీ వరుణాభ్యామిదంనమమ ॥

౧౩. త్వమగ్నే అయాఽస్యయాస న్మనసాహితః। అయాసన్ హవ్యమూహిషేఽయానోధేహి భేషజగ్ం స్వాహా॥ **అయసేఽగ్నయఇదంనమమ॥**

పిమ్మట వరుడు వధువునుతనఎడమవైపునకూర్చుండచేసి, ఇధ్మ సన్నహనమునుండి **అభివాదనాంతము**వరకుచేసి ఆచమనముచేయవలెను.

సూ॥ ఇధ్మసన్నహనం జయాది ప్రతిపద్యతే అభివాదనాన్తం కృత్వా ॥

ఇధ్మసన్నహనాన్యద్ధ్వ ......అహంభోఅభివాదయే ॥ ఆచమ్య ॥

పిమ్మట వరుడు క్రింది మంత్రముచెప్పి ఇదివరకే పరచియుంచిన ఎద్దు చర్మముపై ఉత్తరవరుడుగా వధూవరులుఇరువురూ కూర్చుండవలెను.

(ఎద్దుచర్మము వాడుట ఆచారములేదు. చాపపైననే కూర్చొనుచున్నారు.)

సూ ॥ ఉత్తరయాచర్మణ్యు పవిశత ఉత్తరోవరః ॥

ఇహగావః ప్రజాయధ్వ మిహాశ్వా ఇహపూరుషాః ।

ఇహోసహస్ర దక్షిణో రాయస్పోషో నిషీదతు ॥

పిమ్మట పురుషసంతానమునుమాత్రమేకని పిల్లలందరూక్షేమముగాఉన్న ఒకఇల్లాలి కుమారుని వరుడుక్రింది మంత్రముచెప్పి వధువుతొడమీద కూర్చుండబెట్టవలెను.

సూ॥ అథాస్యాః పుగ్ంస్వోర్జీవ పుత్రాయాః పుత్రమఙ్క ఉత్తరయోపవేశ్య ॥

సోమేనాదిత్యా బలినస్సోమేన పృథివీదృఢా ।

అథో నక్షత్రాణామేషా ముపస్థే సోమ ఆధితః ॥

వరుడు క్రిందిమంత్రముచెప్పి, ఆపిల్లవానికి ఫలప్రదానము ఈయవలెను.

సూ ॥ తస్మైఫలాన్యుత్తరేణ యజుషా ప్రదాయ ॥

ప్రస్వస్థః ప్రేయం ప్రజయా భువనే సోచేష్ట ॥

పిమ్మట క్రిందిరెండుమంత్రములు వరుడుజపించవలెను.

సూ॥ ఉత్తరేజపిత్వా ॥

ఇహప్రియం ప్రజయాతే సమృధ్యతా మస్మిన్ గృహేగార్హపత్యాయ జాగృహి। ఏనాపత్యా తన్వగ్ంసగ్ం సృజస్వాథా జీవ్రీవిదథ మావదాసి ॥

సుమఙ్గలీరియం వధూరిమాగ్ం సమేత పశ్యత।

సౌభాగ్యమస్యై దత్వాయా థాస్తం విపరేతన ॥

పిమ్మట నక్షత్రదర్శనముఅగునంతవరకు వధూవరులుఇరువురూ మౌనముగాఉండి నక్షత్రదర్శనమైనపిమ్మట, తూర్పునకుగాని ఉత్తరమునకుగాని బయలుదేరి మొదటిమంత్రముచే వరుడు ధ్రువుని, రెండవమంత్రముచే వధువు **అరుంధ**తిని దర్శించవలెను.

సూ॥ వాచం యచ్ఛత్యా నక్షతేభ్యః ॥ ఉదితేషు నక్షత్రేషు ప్రాచీముదీచీంవా దిశముపనిష్క్రమ్యోత్తరాభ్యాం యథాలిఙ్గం ధ్రువ మరున్ధతీంచ దర్శయతి॥

* ధ్రువదర్శనమ్ *

ధ్రువక్షితి ర్ధ్రువయోని ర్ధ్రువమసి ధ్రువత స్థితమ్ ।

త్వంనక్షత్రాణాం మేధ్యసి సమాపాహి పృతన్యతః॥

ఇతివరం ధ్రువందర్శయతి ॥

* అరున్ధతీ దర్శనమ్ *

సప్తఋషయః ప్రథమాం కృత్తికానా మరున్ధతీం యద్ధ్రువతాగ్ం హనిన్యుః। షట్కృత్తికా ముఖ్యయోగం వహన్తీ యమస్మాకమేధ త్వష్టమీ ॥

ఇతివధూం అరున్ధతీంచదర్శయతి ॥

అర్ఘ్యప్రదానమ్

వధూవరులుఇరువురూ అక్షతోదకములను తమ ఇరువురి దోసిలియందు పట్టుకొని, ఉత్తరదిక్కునకుతిరిగి సప్తఋషులకునూ, అరుంధతికినీ సప్తర్షిమండలమును చూచుచూ క్రిందిశ్లోకములను అనుసరించి అర్ఘ్యములు విడువవలెను.

శ్లో॥ కశ్యపోఽ త్రి ర్భరద్వాజో విశ్వామిత్రోఽ థ గౌతమః ।
వశిష్ఠో జమదగ్నిశ్చ సప్తైతే ఋషయ స్తథా ॥

పత్నీసహిత సప్తఋషిభ్యోనమః ఇదమర్ఘ్యంసమర్పయామి॥

శ్లో॥ అరున్ధతి మహాదేవి వసిష్ఠ ప్రియభామినీ ।
దంపత్యో రక్షణార్థాయ ఇదమర్ఘ్యం దదామ్యహమ్ ॥

అరున్ధతీదేవ్యైనమః ఇదమర్ఘ్యంసమర్పయామి ॥

ప్రవేశహోమముల చిట్ట

ఆగన్గోష్ఠ మయమగ్నిః ప్రజాయా స్తేనభూతేనా భివర్ధతా మిహైవస్తం ధ్రువైధిపోష్యా త్వష్టాజాయా మిమంమేవరుణతత్వాయామి త్వన్నోఅగ్నే సత్వన్నో అగ్నే త్వమగ్నే ఇతి త్రయోదశ ॥౧౩॥





స్థాలీపాకమ్

వధువుతోసహా వరుడుకూర్చుండి, ప్రాణాయామముచేసి, స్థాలీపాకమునకు సంకల్పించి, వధువును తనకుడివైపున కూర్చుండచేయవలెను.

ప్రాణానాయమ్య....శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం ఏనాం వధూం ఆగ్నేయేన స్థాలీపాకేన యాజయిష్యే ॥

తరువాత వధువుచేత స్థాలీపాకము చేయించవలెను. **స్థాలీపాకము అనగా నూతన వధువుచే మొదటిసారిగా అన్నము వండించి, దానిని దేవతలకు హోమము చేయుట.** నూతనవధువుచే వంటచేయించుటకు ధాన్యముదంపించి, దానిని చెరిగించి, కొత్తగిన్నెలో ఆబియ్యమునుపోసి కడిగించగా, వరుడు హోమాగ్నియందు అన్నమువండవలెను.

వండినఅన్నమును అగ్నికితూర్పునగాని, ఉత్తరమునగాని సౌకర్యమైన చోటదింపి, ఆజ్యమునుఅభిఘరించవలెను.

సూ॥ అథైనా మాగ్నేయేన స్థాలీపాకేన యాజయతి । పత్న్యవహన్తి చరుగ్గ్ శ్రపయిత్వా ఽ భిఘార్య ప్రాచీన ముదీచీనం వోద్వాస్య ప్రతిష్ఠిత మభిఘార్య॥

పిమ్మటవరుడు **భూర్భువస్సువరోంనుండి సోమాయేదంనమమవరకు** అగ్నిముఖముచేసి, భార్యతననుతాకుచుండగా హవిస్సు హోమము చేయవలెను.

సూ॥ అగ్నేరుప సమాధానా ద్యాజ్య భాగాన్తే ఉ న్వారబ్ధాయాగ్ స్థాలీపాకా జ్జుహోతి ॥ ఓం భూర్భువస్సువరోమ్ ..... **సోమాయేదంనమమ** ॥

వరుదు సృవముతో స్రుక్కుయందు ఆజ్యమునుఅభిఘరించి, గిన్నెమధ్య లోనిఅన్నమును రెండుమార్లుస్రుక్కుయందుఉంచి, పిమ్మట సృవముతోరెండుమార్లు ఆజ్యమునుఅభిఘరించి, క్రిందిహోమముచేసి, త్యాగముచెప్పవలెను.

హోమముచేయునిమిత్తము అన్నముగ్రహించునపుదు పంచార్షేయులు మొదటిరెండుమార్లు అన్నమును గిన్నెమధ్యభాగమునుండి గ్రహించి ,మూడవ మారుమాత్రము గిన్నెలోపదమరనుంచి, అన్నమునుగ్రహించవలెను.

సూ॥ దర్వ్యాముపస్తీర్య । చరుమధ్యాద్విరవదాయ । అభిఘార్య ॥

అగ్నయే స్వాహా ॥ **అగ్నయఇదంనమమ** ॥

మరల వరుదుసృవముతో స్రుక్కుయందుఆజ్యమునుఅభిఘరించి, గిన్నె లోని అన్నములోఉత్తరమునుండి ఒకమారుఅన్నముతీసి, స్రుక్కుయందుఉంచి, రెండుమార్లు ఆజ్యమునుఅభిఘరించి, క్రిందిమంత్రముచెప్పి, హోమముచేసి, పిమ్మట త్యాగముచెప్పవలెను. పంచార్షేయులు అన్నముగ్రహించుట, అభిఘారము చేయుట రెండుమార్లు చేయవలెను.

పునః దర్వ్యాముపస్తీర్య ఉత్తరార్ధాత్సకృ త్స్విష్టకృతే వదాయ । ద్విరభిఘార్య ॥

అగ్నయేస్విష్ట కృతేస్వాహా ॥ **అగ్నయే స్విష్టకృత ఇదంనమమ** ॥

వరుదు ఇధ్మరజ్జువునువిప్పి, ఉదకముతోతుడిచి, అగ్నియందుఉంచి,ఉద కముముట్టుకొనవలెను. స్రుక్సృవములకుఅంటుకొన్న అన్నశేషమును పాత్రాసాద నచేసినదర్భలచేసమంత్రకముగాముట్టించి, ఆదర్భలనుఅగ్నియందువేయవలెను.

ఇధ్మసన్నహనా న్యద్భిస్సగ్గ్ ....**రుద్రాయతన్తిచరాయేదంనమమ**॥ అపఉపస్పృశ్య । లేపయోః ప్రస్తర్వస్తూష్ణీం బర్హిరజ్యాగ్నౌ ప్రహరతి ॥

ఇక్కడ జయాదులు చెప్పనక్కరలేదు.

వరుదు క్రిందివాక్యములుపలుకుచూ స్రుక్కుచేత పరిధులను మూడుమార్లు తుదువవలెను.

సూ॥ దర్వ్యాపరిధీ ననక్తి । దర్వ్యాపరిధీ ననక్తి । దర్వ్యాపరిధీ ననక్తి ॥

పిమ్మట వరుదు పాత్రాసాదనచేసిన దర్భలయొక్క కొసలను కుడిచేతితో పట్టుకొని, ఎడమచేతిలోగల స్రుక్కునందు నొక్కి సప్రదక్షిణముగా తుదవవలెను.

సూ॥ పాత్రప్రయుక్త దర్భాగ్రాణి దర్వ్యామభ్యజ్య ॥

పిమ్మట వరుదు సృవమును ఎడమచేతితో ఎత్తిపట్టుకొని, పాత్రాసాదన దర్భలను మధ్యకుమడిచి సృవముయొక్కబిలములో తుడిచి, పిమ్మట సృవమును బోర్లించి, కుడిచేయి క్రిందకు ఉంచి, పాత్రాసాదనమొదళ్ళతో నొక్కితుడవవలెను. ఇట్లుమూడుసార్లుచేయవలెను.

స్రువేమధ్యమూలేఅనక్తి ॥ మూలాఞ్జనేదక్షిణంపాణిమధఃకుర్యాత్ । ఏవంత్రిః॥

స్రుక్సృవములనుతుడిచిన దర్భలలో కొన్నిదర్భలను వరుదుజ్ఞాపకముగా వేరేఉంచి, మిగిలినదర్భలను తనరెండుచేతులతో తూర్పునకుకొసలుండునట్లు స్రుక్కుయందుఉంచి, ఇదివరలోహోమముచేసిన దేవతలనుఉద్దేశించి క్రిందిత్యాగ ములు ఒక్కొక్కటీపలుకుచూ ఒక్కొక్కదర్భను అగ్నియందువేయవలెను.

సూ॥ కిఞ్చిత్తృణ మపాదాయ ప్రజ్ఞాతం నిధాయ । పాణిభ్యాం దర్వ్యాం ప్రతిష్ఠాప్య । హుత దేవతా ఉద్దిస్యాగ్నౌ ప్రహరతి ॥

ప్రజాపతయఇదంనమమ। ఇన్ద్రాయేదంనమమ । అగ్నయఇదం నమమ। సోమాయేదంనమమ। అగ్నయేస్విష్టకృతఇదంనమమ॥

వరుదు ఇదివరలో జ్ఞాపకముగా దాచిన దర్భలను దోసిటితో మూడుసార్లు గెంటి ఆదర్భలను అగ్నిలో వేయవలెను. వరుదు తన కుడిచేతి చూపుడువ్రేలును అగ్నికి చూపించుచూ **ఏతత్**అని మూడుమార్లుఅనవలెను. పిమ్మట రెండుచేతులతో అగ్నిని అభిమంత్రించి, భూమిని ముట్టుకొనవలెను.

సూ॥ అఞ్జలినా త్రిరుద్రుత్య తృణంప్రహరతి । త్రిరఙ్గుళ్యా న్నిర్దిశ్య ॥





ఏతత్ ॥ ఏతత్ ॥ ఏతత్ ॥

ఏతత్, ఏతత్, ఏతత్ । అగ్నిమభిమన్త్ర్య । భూమిముప స్పృశేత్॥

వరుడుముందుగా అగ్నికిపడమటఉన్నపరిధిని అగ్నియందుపడవేసి, పిమ్మటదక్షిణ, ఉత్తరపరిధులను ఒక్కసారిగాపడవేయనిశ్చయించినవాడై ఆపరిధులయొక్క కొసలనునిప్పులయందుగ్రుచ్చి పరిధులనుఅభిమంత్రణచేయవలెను.

సూ॥ మధ్యమపరిధిం ప్రహృత్య। యుగపదితరౌ ప్రహరన్న్ ।
ఉత్తరార్ధస్యాగ్ర మఙ్గారేషూపోహతి । పరిధీనభిమన్త్ర్య ॥

పిమ్మట వరుడు తూర్పునఉంచిన ఆఘారసమిధలను అగ్నిలోవేయవలెను.

సూ॥ ఆఘార సమిధౌ ప్రహరతి ॥

వరుడు స్రుక్కుయందు స్రువముతోఆజ్యమును ఒక్కమారుగ్రహించి, స్రుక్కుబిలమునందు స్రువమునుబోర్లించి, ఏకధారగాసంస్రావహోమముచేసి, క్రిందిత్యాగముపలుకవలెను.

సూ॥ దర్వ్యామితర దర్వ్యాగ్రమవదాయ సగ్గ్ స్రావేణాఽభి జుహోతి ॥
వసుభ్యోరుద్రేభ్యఆదిత్యేభ్యస్సగ్గ్స్రావభాగేభ్యఇదంనమమ ॥

పిమ్మట వరుడుఅనాజ్ఞాతాదిహోమములుచేసి, ఉత్తరపరిషేచనము, పూర్ణపాత్రవిసర్జనముచేయవలెను. తరువాతనేతితోతడిపినహవిశ్శేషమును బ్రాహ్మణునకు భోజనముగాపెట్టవలెను.

సూ॥ అస్మిన్ప్రకృతే కర్మణేత్యాది సిద్ధముత్తరపరిషేచనం తతఃప్రణీతా విమోకోపితేనసర్పిష్మతా బ్రాహ్మణంభోజయేత్ ॥ అస్మిన్ప్రకృతే.... అభివాదయే॥

వరుడు తనకు పూజ్యులైనవారికి ఎద్దును ఈయవలెను.

సూ॥ యోస్యాపచితస్తస్మా ఋషభందదాతి॥ <u>ఆగ్నేయస్థాలీపాకం సమాప్తమ్</u>

పౌర్ణమాస్య స్థాలీపాకమ్

ఆగ్నేయస్థాలీపాకమైన తరువాత నాలుగుఔపాసనహోమములకు పూర్వము పౌర్ణమాస్యవచ్చినచో ఆపౌర్ణమాస్యరోజునే స్థాలీపాకముప్రారంభము.

సూ॥ ఆగ్నేయస్థాలీ పాకాదూర్ధ్వం యత్పర్వాగచ్ఛతి తస్మిన్నుపక్రమః ॥

పౌర్ణమాస్యయందు అనగా శుద్ధపాడ్యమినుండి పదునైదవరోజున ప్రాతరౌపాసనానంతరము ఆచమనముమొదలుసంకల్పమంతయుచేసి పౌర్ణమాస్యకు సంబంధించిచేయదగిన అగ్నిదేవతాకమైనస్థాలీపాకమును రేపుఉదయమునచేయుచున్నాను, అనిసంకల్పముచేయవలెను.

పౌర్ణిమాస్యామేవ పంచదస్యా ప్రాతఃకాలే । కృత ప్రాణాయామః దేశకాలౌ సంకీర్త్య। పౌర్ణమాసే నాగ్నేయేనస్థాలీపాకేన శ్వోయాజయిష్యే । ఇతి సంకల్ప్య ॥

తంత్రముఅంతయు స్థాలీపాకములోవలెనేచేయవలెను. వృషభదానము చేయనక్కరలేదు. పూర్ణపాత్రయేదక్షిణయని కొందరిమతము.

సర్వమాగ్నేయ స్థాలీపాకవత్ ॥ వృషభదానం నాస్తి। పూర్ణపాత్రస్తు దక్షిణేత్యేకే॥



నాన్దీబ్రాహ్మణ సమారాధనమ్

కన్యాదాత ఆచమనముచేసి, నాందీబ్రాహ్మణ సమారాధనకు సంకల్పించి బ్రాహ్మణులను గంధాదులచేపూజించి, దక్షిణా,వస్త్రములను సమర్పించి, భోజన కాలమందు హస్తోదకమును ఇవ్వవలెను. పిమ్మటఅక్షతోదకములను హరివేణము నందు విడువవలెను.

కన్యాదాతా ప్రాణానాయమ్య....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మమ కుమార్యాః పాణిగ్రహణాఙ్గత్వేన నాన్దీశోభనదేవతా బ్రాహ్మణ సమారాధనం కరిష్యే॥ నాన్దీశోభన దేవతాస్స్వరూపాబ్రాహ్మణాః యథాభాగశః అమీవో గన్ధాః। సుగన్ధాః॥ అలఙ్కారార్థాఇమే అక్షతాః। సన్త్వక్షతాః॥ సకలారాధనై శ్స్వర్చితమస్తు॥ నాన్దీశోభన దేవతాస్స్వరూపా బ్రాహ్మణాః అమృతమస్తు॥ నాన్దీశోభనదేవతా స్సుప్రీతా స్సుప్రసన్నా వరదాభవన్తు॥

గన్ధర్వ స్థాపనమ్

వరుడుఆచమనముచేసి గంధర్వస్థాపనకైసంకల్పించి, పిమ్మటఒకదండ మునకు వస్త్రముగాని, సూత్రముగానికట్టి ప్రాణప్రతిష్ఠచేసి, గంధాదులచేఅలంక రించి, షోడశోపచారములచే పూజించవలెను.

ప్రాణానాయమ్య....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం స్థాలీపాకాదూర్ధ్వం గన్ధర్వస్థాపనం కరిష్యే॥

సూ॥ స్థాలీపాకాదూర్ధ్వం గన్ధర్వస్థాపనం తయోశ్శయ్యా మన్త్రేణ దణ్డో గన్ధలిప్తో వాససా సూత్రేణవా పరివీతస్తిష్ఠతి॥

విశ్వావసుగన్ధర్వరాజాయనమః ధ్యానావాహనాది షోడశోపచారైరభ్యర్చ్య॥

వధూవరులు క్రిందిశ్లోకమునుచెప్పి పైదండమును దంపతులనడుమ ఉంచుకొని మూడుఅహోరాత్రములు అగ్నితోపాటు పూజించుచుండవలెను.

శ్లో॥ విశ్వావసో ఽత్ర గన్ధర్వ దణ్డే రాత్రిత్రయం వసన్।
ఆవయోః ప్రీతి ముత్పాద్య రక్షమాం శుభలక్షణ॥
గన్ధర్వ స్థాపనముహూర్త స్సుముహూర్తో ఽస్తు॥

స్థాలీపాకముమొదలు మూడుపగళ్ళు, మూడురాత్రులు నూతనదంపతులు అధశ్శయనమును, బ్రహ్మచర్యమును, ఉప్పు,కారములేనిభోజనము చేయుచుండ వలెను.

సూ॥ యదహర్భార్యామావహతే త్రిరాత్రముభయోరధశ్శయ్యా బ్రహ్మ చర్యం క్షారలవణవర్జనంచ॥

ఔపాసనమ్

స్థాలీపాకానంతరము తొమ్మిదిఘడియలకులోపల వరుడుసాయమౌపాస నము ప్రారంభించి, అక్కడనుండిప్రతిరోజూరెండుపూటలా,చేతితోఈఔపాసనాహు తులను బియ్యముతోగాని, యవలతోగానిచేయుచుండవలెను.

సూ॥ సాయం ప్రాతరత ఊర్ధ్వగ్ం హస్తేనైతే ఆహుతీ స్తండులై ర్యవైర్వా జుహుయాత్॥

స్థాలీపాకములోవలెనే మొదటి హోమము అగ్నిదేవతగా అగ్నికిమధ్యనూ, రెండవహోమము స్విష్టకృత్తుగా అగ్నిలోఈశాన్యముననూ చేయవలెను. ప్రాతః కాలమున మాత్రము అగ్నయేస్వాహాకు బదులుగా మొదటిహోమము సూర్యాయ స్వాహా॥ అనిచేయవలెను.

సూ॥ స్థాలీపాకవ ద్దైవతమ్ ॥ సౌరీ పూర్వాహుతిః ప్రాతరిత్యేకే॥

పూర్వోత్తర పరిషేచనములు స్థాలీపాకములోవలెనే చేయవలెను.

సూ॥ ఉభయతః పరిషేచనం యథాపురస్తాత్ ॥

<u>సంకల్పః</u>

వరుడు ఔపాసనకుసంకల్పముచేసి అక్షతోదకములను వధువుదోసిలిలో విడువగా, వాటినిఆమె హరివేణమునందు విడువవలెను.

సూ ॥ ఔపాసనమారప్స్యే। తేనయావజ్జీవం హోష్యామి ॥ ఇత్యుభయో స్సంకల్పః ॥

ప్రాణానాయమ్య....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం సాయమౌపాసనం తండులైర్హోష్యామి ॥

పిమ్మట వరుడు **భూర్భువస్సువరోంనుండి దేవసవితఃప్రసువఅనువరకు** చేయవలెను.

భూర్భువస్సువరోమిత్యాది పూర్వపరిషేచనాన్తం కృత్వా॥

ఓం భూర్భువస్సువరోం .... దేవసవితః ప్రసువ ॥

వరుడు కుడిచేతితో కడుగుడుబియ్యమునుతీసి, ఎడమచేతిలోపోసుకొని, ఆబియ్యముపై ఆజ్యమునుఅభిఘరించి, అందుసగభాగము కుడిచేతిలో వేసుకొని, క్రిందిమంత్రముచెప్పిఅగ్నికిమధ్యన హోమముచేసి, త్యాగము చెప్పవలెను.

సూ॥ హస్తే తండులానాదాయ । అభిఘార్య । ద్వేధా విభజ్య ॥

౧. అగ్నయే స్వాహా ॥ **అగ్నయఇదంనమమ** ॥

పిమ్మటవరుడు తనఎడమచేతిలోమిగిలినబియ్యమును, కుడిచేతిలో వేసుకొని, క్రిందిమంత్రముచెప్పిఅగ్నియందుఈశాన్యభాగమునహోమముచేయవలెను.

౨. అగ్నయే స్విష్టకృతే స్వాహా ॥ **అగ్నయే స్విష్టకృతఇదంనమమ** ॥

ఆహుతి సంసర్గలోపప్రాయశ్చిత్తార్థం వనస్పతిహోమం కరిష్యే॥

పిమ్మట వరుడు ఒకసమిధను ఆజ్యములోతడిపి క్రింది మంత్రము చెప్పి మంత్రాంతమందు ఆసమిధను అగ్నియందువేసి, త్యాగముచెప్పవలెను.

యత్రవేత్థ వనస్పతే దేవానాంగుహ్యా నామాని ।

తత్రహవ్యాని గామయ॥ **వనస్పతఇదంనమమ** ॥

తదుపరి ఉత్తర పరిషేచనము చేయవలెను.

ఉత్తరపరిషేచనం కృత్వా ॥ అదితేఽన్వమగ్గ్స్థాః ..... ప్రాసావీః॥

<u>**ఉపస్థానమ్**</u>

పిమ్మటవరుడు క్రిందిమంత్రములుచెప్పుచూఅగ్నికినమస్కరించవలెను.

అగ్నేత్వంనో అన్తమః। ఉతత్రాతా శివోభవవరూథ్యః। తంత్వాశోచిష్ఠ దీదివః । సుమ్నాయనూనమీమహే సఖిభ్యః ॥ వసురగ్ని ర్వసుశ్రవాః । అచ్ఛానక్షి ద్యుమత్త మోరయిందాః । సనోబోధి శ్రుధీహవ మురుష్యాణో అఘాయత స్సమస్మాత్ ॥

వరుడు క్రిందివాక్యముపలికి, ఉదకముముట్టుకొని, అనాజ్ఞాతాది మూడు మంత్రములను జపించవలెను.

హోమసాద్గుణ్యార్థం అనాజ్ఞాతత్రయమన్త్రజపం కరిష్యే ॥

౧. ఓం అనాజ్ఞాతం యదాజ్ఞాతం యజ్ఞస్య క్రియతే మిథు ।

అగ్నే తదస్య కల్పయత్వగ్ంహివేత్థ యథా తథమ్ ॥

౨. పురుషసమ్మితో యజ్ఞో యజ్ఞః పురుష సమ్మితః ।

అగ్నే తదస్య కల్పయ త్వగ్ంహివేత్థ యథా తథమ్ ॥

3. యత్పాకత్రా మనసా దీనదక్షాన యజ్ఞస్య మన్వతే మర్తాసః।

అగ్నిష్టద్ధోతా క్రతువిద్విజానన్ యజిష్ఠోదేవాగ్ం ఋతుశోయజాతి॥

వరుడు క్రిందివాక్యమును పలికి, అక్షతోదకములను హరివేణమునందు విడచి, స్వస్తిశ్రద్ధాంమొదలు అభివాదనాంతముచేసి, ఆచమనముచేయవలెను.

అనేన సాయమౌపాసన హెూమేనభగవాన్సర్వాత్మకః సర్వంశ్రీయజ్ఞేశ్వరస్సుప్రీణాతు సర్వంశ్రీయజ్ఞేశ్వరార్పణమస్తు ॥స్వస్తిశ్రద్ధామిత్యాద్యభివాదనాన్తం కుర్యాత్ ॥ స్వస్తి శ్రద్ధాం ..... అభివాదయే ॥ ఆచమ్య ॥

ఔపాసనం సమాప్తమ్



సదస్యమ్
(మహదాశీర్వచనమ్)



వివాహమైన మూడవ దినమందు మహదాశీర్వచనము జరిగించవలెను.

సూ॥ వివాహ తృతీయ దివసే కేచిన్మహదాశీర్వచనం ప్రవర్తయన్తి ॥

సంకల్పః

వరుడు ప్రాతరౌపాసనముచేసి వధువుతోసహా మరలఆచమనముచేసి, మహదాశీర్వచనమునకు సంకల్పించి, అక్షతోదకములను హరివేణమునందు విడువవలెను.

వరఃప్రాతరౌపాసనం హుత్వా ॥ వధ్వాసహ ప్రాణానాయమ్య....శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం వివాహమహదాశీర్వచన సమయే ఇన్ద్రాద్యష్టదిక్పాలక సహిత సరస్వతీదేవతాపూజాంకరిష్యే॥

మంటపారాధనమ్

విఘ్నేశ్వరపూజనుచేసి, ఒకనూతన వస్త్రమునుపరిచి, దానిపై బియ్యము పోసి, ఆబియ్యముసమముగాసర్ది అందుఅష్టదళ పద్మమునులిఖించి, ఆమంటప మునందు పత్నీసహిత బ్రహ్మ విష్ణు మహేశ్వరులను ఇన్ద్రాద్యష్ట దిక్పాలకులను ఆవాహనచేసి, షోడశోపచారములచే పూజించవలెను.

నూతనవస్త్రాదిభిరలఙ్కృతేపీఠే ఆదౌ గణపతి మభ్యర్చ్య ॥ తతస్సరస్వతీసహితంబ్రహ్మాణం, లక్ష్మీసహితంవిష్ణుం, గౌరీసహితంశివం, ఇన్ద్రాద్యష్ట దిక్పాలకాంశ్చ తత్తన్మన్త్రైరావాహ్య । షోడశోపచారైరభ్యర్చ్య ॥

నూతనవస్త్ర ప్రదానమ్

పిమ్మట వధూవరులకు వారివారిఅత్తవార్లు నూతనవస్త్రములనుఈయవలెను.

అర్చత ప్రార్చత । యువంవస్త్రాణి.....సచేథే ॥

వేదమూర్తులైన బ్రహ్మశ్రీ.....శర్మగారు తమకుమార్తె, అల్లుడు వివాహమహదాశీర్వచనసమయమందు తమఅల్లునిఆశీర్వదించి, నూతన వస్త్ర సువర్ణాభరణములనుఇచ్చి గౌరవించదమైనది.

సుమఙ్గలీరియం.... విపరేతన ॥

వేదమూర్తులైన బ్రహ్మశ్రీ.....శర్మగారు తమకుమారుడు, కోడలు వివాహమహదాశీర్వచనసమయమందు తమకోడలునిఆశీర్వదించి,నూతన వస్త్ర సువర్ణాభరణములనుఇచ్చి గౌరవించదమైనది.

సభాసత్కారమ్

పిమ్మటవధూవరులు ఆవస్త్రములనుధరించి ఆచమనముచేసి, క్రిందివాక్యముపలికి, ఉదకముముట్టుకొనవలెను.

ఆవయోస్సకల శ్రేయోభివృద్ధ్యర్థం మహదాశీర్వచనాఖ్యం కర్మ కరిష్యే॥

వరుడు ఒకపళ్ళెమునందు సభవారికి ఇవ్వదలచిన ఫల,దక్షిణ,తాంబూలములనుఉంచుకొని, సభవారినిఉద్దేశించి, క్రిందివాక్యములుపలుకవలెను. సభాసదులు క్రిందివిధముగా ప్రతివాక్యములను పలుకవలెను.

వరః	సభాసదః
సర్వేషాం మహాజనానాంశ్రీమహావిష్ణు స్వరూపాణాం బ్రహ్మణానాం సర్వత్ర ఇమాన్యాసనాని !	సుఖాసనాని !!
సర్వైర్దై వేక్షణః క్రియతామ్ !	ఓంతథా ॥
ప్రాప్నువన్తు భవన్త ః !	ప్రాప్నువామ ॥

బ్రహ్మగారు క్రిందిమంత్రముచెప్పి, పిమ్మట క్రిందివచనమును పలుకవలెను.

హిరణ్యరూపస్సహిరణ్య సందృగపాన్న పాథ్సేదు హిరణ్యవర్ణః।
హిరణ్యయా త్పరియోనే ర్నిషద్యా హిరణ్యదా దదత్యన్న మస్మై॥

వేదమూర్తులైనబ్రహ్మశ్రీ...... శర్మగారుతనకుమారుని వివాహమహదాశీర్వచన సమయమందు అత్రస్థితానేక విద్వన్మహాజనులకు అనేకవేల దివ్యసువర్ణమన్త్రపుష్పములు సమర్పించడమైనది.

తరువాత పెండ్లికుమారునితండ్రి సభాపతిగారిని చందనసుగంధాదులచే పూజించి సభాకట్నమునుఈయవలెను. పిమ్మట ఉభయపురోహితులకు అన్యోన్య సత్కారములు, వేదస్వస్తులు, విద్యాప్రసంగములు, పండితసత్కారములు మహదాశీర్వాదము ఫలప్రదానములు, మంగళహారతి.

తరువాత వధూవరులుఇరువురూ పీటలమీదనుండిలేచినిలబడి, క్రింది మంత్రముపలికి, సభావందనముచేయవలెను.

నమో మహద్భ్యో నమో అర్భకేభ్యో నమోయువభ్యో నమ ఆశినేభ్యః।
యజామ దేవాన్యది శక్నవామ మమాజ్యాయసశ్యం సమావృక్షిదేవాః॥
సభాయైనమః॥

సదస్యం సమాప్తమ్

గన్ధర్వోత్థాపనమ్

వధూవరులుఇరువురూ మరలపీటలమీదకూర్చొని, ఆచమనముచేసి ఇదివరలోతమమధ్యనఉంచిన దండరూపమున ఉన్నగంధర్వుని నాలుగవరోజు రాత్రి రెండుయామములు దాటినపిమ్మట క్రిందిమంత్రముచెప్పి, దండమునకు కట్టిన త్రాడునువిప్పి, విడిచిపెట్టవలెను.

సూ॥ తం చతుర్థ్యా ఊ పరరాత్ర ఉత్తరాభ్యాముత్థాప్య । ప్రక్షాళ్య నిధాయ॥

౧. ఉదీర్ష్వాతో విశ్వావసో నమసేడా మహేత్వా ।
అన్యామిచ్ఛ ప్రఫర్వ్యగ్ం సంజాయాం పత్యాసృజ ॥

౨. ఉదీర్ష్వాతః పతివతి హ్యేషా విశ్వావసుం నమసా గీర్భిరీట్టే ।
అన్యామిచ్ఛ పితృషదంవ్యక్తాగ్ం సతేభాగో జనుషాతస్యవిద్ధి ॥

గన్ధర్వం ప్రక్షాళ్య । శయనాదన్యత్ర నిదధాతి ॥



శేషహోమమ్

వధువుతోసహావరుడు శేషహోమమునకై సంకల్పించి, ఉత్తరవరుడై **భూర్భువస్సువరోం**మొదలు **సోమాయేదంనమమ**వరకుచేసి వధువుతనను తాకు చుండగా, ప్రతీమంత్రమునకూనాలుగుమార్లు సృవముతోస్రుక్కునందు ఆజ్యమును గ్రహించుచూ, క్రింది ఏడుమంత్రములుచెప్పుచూ హోమములనుచేయవలెను.

ప్రాణానాయమ్య....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం అనయానవోఢయావధ్వా సహ వివాహశేషహోమంకరిష్యే॥ ఉత్తరోవరః ॥అగ్నేరుపసమాధానాద్యా జభాగాన్తే ఉ న్వారబ్ధయా ముత్తరాహుతీర్హుత్వా ॥ చతుర్గృహీతంగృహీత్వా॥

ఓం భూర్భువస్సువరోమ్ ..... **సోమాయేదం నమమ** ॥

౧. అగ్నేప్రాయశ్చిత్తేత్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథ కామఃప్రపద్యే యాఽస్యాంపతిఘ్నీ తనూఃప్రజాఘ్నీ పశుఘ్నీ లక్ష్మిఘ్నీ జారఘ్నీ మస్యైతాం కృణోమిస్వాహా॥ **అగ్నయఇదంనమమ**॥

౨. వాయోప్రాయశ్చిత్తేత్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథకామః ప్రపద్యే యాఽస్యాం పతిఘ్నీ తనూః ప్రజాఘ్నీ పశుఘ్నీ లక్ష్మిఘ్నీ జారఘ్నీ మస్యైతాం కృణోమిస్వాహా ॥

వాయవఇదంనమమ ॥

౩. ఆదిత్య ప్రాయశ్చిత్తేత్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథ కామః ప్రపద్యే యాఽస్యాం పతిఘ్నీ తనూః ప్రజాఘ్నీ పశుఘ్నీ లక్ష్మిఘ్నీ జారఘ్నీ మస్యైతాం కృణోమిస్వాహా ॥

ఆదిత్యాయేదంనమమ ॥

౪. ప్రజాపతే ప్రాయశ్చిత్తేత్వం దేవానాం ప్రాయశ్చిత్తిరసి బ్రాహ్మణస్త్వా నాథ కామః ప్రపద్యే యాఽస్యాం పతిఘ్నీ తనూః ప్రజాఘ్నీ పశుఘ్నీ లక్ష్మిఘ్నీ జారఘ్నీ మస్యైతాం కృణోమిస్వాహా ॥

ప్రజాపతయఇదంనమమ ॥

౫. ప్రసవశ్చోపయామశ్చ కాటశ్చార్ణవశ్చ ధర్ణసిశ్చ ద్రవిణంచభగశ్చాన్త రిక్షంచసిన్ధుశ్చ సముద్రశ్చ సరస్వాగ్‌శ్చ విశ్వవ్యచాశ్చ తేయంద్విష్మో యశ్చనో ద్వేష్టి తమేషాం జమ్భేదధ్మ స్స్వాహా ॥

ప్రస్వాదిభ్యోదేవతాభ్యఇదంనమమ ॥

౬. మధుశ్చ మాధవశ్చ శుక్రశ్చ శుచిశ్చ నభశ్చ నభస్యశ్చేష శ్చోర్జశ్చ సహశ్చ సహస్యశ్చ తపశ్చ తపస్యశ్చ తేయంద్విష్మోయశ్చనో ద్వేష్టి తమేషాం జమ్భేదధ్మస్స్వాహా ॥ **మధ్వాదిభ్యోదేవతాభ్యఇదంనమమ**॥

౭. చిత్తంచ చిత్తి శ్చాకూతం చాకూతి శ్చాధీతం చాధీతిశ్చ విజ్ఞాతంచ విజ్ఞానంచ నామచక్రతుశ్చ దర్‌శశ్చపూర్ణమాసశ్చ తేయంద్విష్మో యశ్చనో ద్వేష్టి తమేషాంజమ్భే దధ్మస్స్వాహా ॥ **చిత్తాదిభ్యోదేవతాభ్యఇదంనమమ**॥

ఇధ్మసన్నహనముమొదలు **అభివాదనాంతము**చేసి, ఆచమనముచేయవలెను.

ఇధ్మసన్నహనం జయాది ప్రతిపద్యతే అభివాదనాన్తం కృత్వా ॥

ఇధ్మసన్నహనాన్యద్భిస్సగ్గ్ స్పృశ్యాగ్నౌ....అహంభోఅభివాదయే॥

పిమ్మట అగ్నికిపడమట వధువునుతూర్పుముఖముగా కూర్చుండచేసి వరుడుపశ్చిమముఖముగా వధువుకుఎదురుగానిలబడి హోమశేషమైన ఆజ్య

ములోకొంచెము చేతితోపుచ్చుకొని మూడువ్యాహృతులున్నూ, తరువాత ఓంకారము ను స్వాహాకారముతో క్రిందివిధముగాఉచ్చరించి, పిమ్మట ఆజ్యమును వధువు శిరస్సున పాపిటిలో ఒక్కమారుగాఉంచవలెను.

కొందరు ప్రతిమంత్రమునకు చివరఆజ్యమును ఉంచవలెనని అందురు.

సూ॥ అపరేణాగ్నిం ప్రాచీముపవేశ్య । తస్యాశ్శిర స్యాజ్యశేషాత్ వ్యాహృతిభి రోంకార చతుర్థాభిరానీయ । ఆజ్యశేషాత్కించి ద్ధస్తేనాదాయ ॥

భూస్స్వాహా ॥ భువస్స్వాహా ॥ సువస్స్వాహా ॥ ఓగ్‌స్వాహా ॥

సూ ॥ సర్వేషామన్తే సకృదానయతి । కేచిత్ప్రతి మన్త్రమ్ ॥

క్రిందిరెండు మంత్రములనుచెప్పి మంత్రలింగములను అనుసరించి వధూవరులు పరస్పరముచూచుకొనవలెను.

సూ॥ ఉత్తరాభ్యాం యథాలిఙ్గ మిథస్సమీక్ష్య ॥

క్రింది మంత్రముచెప్పినపిమ్మట వధువు వరునిచూడవలెను.

అపశ్యంత్వా మనసా చేకితానం తపసోజాతం తపసో విభూతమ్।
ఇహప్రజా మిహరయిగ్ం రరాణఃప్రజాయస్వ ప్రజయాపుత్రకామ॥
వధూర్వర మీక్షేత ॥

క్రిందిమంత్రము చెప్పినపిమ్మట వరుడువధువునుచూడవలెను.

అపశ్యన్త్వా మనసాదీధ్యానాగ్ స్వాయాంతనూగ్ం ఋత్వియేనాథమానామ్।
ఉపమాముచ్చా యువతిర్బభూయాః ప్రజాయస్వ ప్రజయా పుత్రకామే ॥
వరోవధూమీక్షేత ॥

క్రిందిమంత్రముచెప్పి వరుడుతన కుడిచేతిబొటనవ్రేలు, ఉంగరపువ్రేళ్ళను హోమముచేయగామిగిలిన ఆజ్యములోముంచి వధువుతనవైపుకు తిరిగిఉండగా, ఆబొటనవ్రేలిని తనహృదయముపై ఉంచుకొని, ఉంగరపువ్రేలితో వధువు హృదయ

మునుతాకుచూ, వ్రేళ్ళకుఅంటినఆజ్యముతో తమరెండుహృదయములనూ ఒక్కమారుగాతుడువవలెను.

సూ॥ ఉత్తరయాజ్యశేషేణ హృదయదేశౌ సంమృజ్య ॥
వరః యుగప దంగుష్ఠ విస్రంసి నీభ్యాం సమనక్తి ॥
సమఞ్జన్తు విశ్వేదేవా స్సమాపో హృదయానినౌ ।
సంమాతరిశ్వా సంధాతా సముదేష్ట్రీ దిదేష్టునౌ ॥

పిమ్మట వరుడు క్రిందిమూడుమంత్రములనూ చెప్పవలెను.

సూ॥ ఉత్తరా స్తిస్రో జపిత్వా ॥

౧. ప్రజాపతే తన్వం మేజుషస్వ త్వష్టర్దేవేభి స్సహ సామఇన్ద్ర ।
విశ్వైర్దేవై రాతిభిస్సగ్ం రరాణః పుగ్ంసాంబహూనాం మాతర స్స్యామ ॥

౨. ఆనఃప్రజాం జనయతు ప్రజాపతి రాజ రసాయ సమనక్త్వర్యమా।
అదుర్మంగలీఃపతి లోకమావిశ శంనోభవ ద్విపదే శంచతుష్పదే ॥

౩. తాంపూషఞ్ఛివతమా మేరయస్వ యస్యాంబీజం మనుష్యా వపన్తి।
యానఊరూ ఉశతీ విస్రయాతైయస్యా ముశన్తః ప్రహరేమ శేఫమ్॥



సమావేశనమ్

వరుడు మరలఆచమనముచేసి, సమావేశనమునకుసంకల్పించి, వధువును తనకుడిచేతివైపునకూర్చుండచేసి, మిగిలిన **ఆరోహోరుం**అను అనువాకము ను జపించవలెను.

సూ॥ శేషగ్ం సమావేశనే జపేత్ ॥

ఆచమ్య....శుభతిథౌ శ్రీమాన్....గోత్రః....నామధేయః ధర్మపత్నీ సమేతోహం శ్రీమతః....గోత్రస్య....నామధేయస్య ధర్మపత్నీసమేతస్య మమోపాత్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం వివాహాఙ్గత్వేన సమావేశన మహా మన్త్రజపం కరిష్యే । ఉత్తరోవరః ॥

ఒక పళ్ళెమందు ఫలదక్షిణ తాంబూలమును ఉంచి దంపతులు ఇరువురూ పట్టుకొని, క్రిందిఅనువాకమును చెప్పవలెను.

ఆరోహోరు ముపబర్హస్వ....కృణుతోదువః॥ పేజీ నెం: 80

పెద్దలు క్రిందివాక్యమునుపలికి, వధూవరులశిరస్సులపై అక్షతలువేయవలెను.

సమావేశన ముహూర్తస్సుముహూర్తో ఽస్తు ॥

కన్యాదాత **దొంగమేలిమి** వెండిగిన్నె, అరిసె, మిఠాయి వరునకుఇవ్వవలెను.

తరువాత **కంకణవిమోచనము, అభ్యుదయకము, కర్మణఃపుణ్యాహ వాచనము** చేయవలెను.కంకణవిమోచనము విడిదిగృహప్రవేశమందుచేయుటఆచారము.

తతఃకంకణవిమోచనం, అభ్యుదయకం, కర్మణఃపుణ్యాహంచ కుర్యాత్॥





పాకెనతగవు


ఆడపెళ్ళివారు సదస్యముజరిగినతరువాత మంగళవాద్యములతో ఫలహారవస్తువులు బూరెలుపళ్ళెం, అరిసెలు, మినపసున్ని, మిఠాయి, అటుకులు పసుపు, కుంకుమవగైరాలను విడిదెకుతీసుకువెళ్ళి మగపెళ్ళివార్కి ఇవ్వవలెను.




చతురత తగవు

నాలుగవరోజుసాయంత్రమున మంగళధ్వనులతో ఆడపెళ్ళివారు అభ్యంగనసామాగ్రి కుంకుడుకాయులు, పసుపు, కుంకుమ, సున్నిపిండి, అత్తగారికి, ఆడపడుచుకి చీర, రవికెలబట్టలను విడిదెకు తీసుకువెళ్ళి మగపెళ్ళివార్కి ఇవ్వవలెను.

ప్రస్తుతము పాకెనతగవు, చతురతతగవులలో ఇచ్చుసామగ్రి హోమములు అయినపిమ్మట అచ్చటనే ఒకేసారిగా ఇచ్చుచున్నారు.



కంథ తగవు



ఇది నాలుగవరోజున మగపెళ్ళివారు ఆడపెళ్ళివార్కి మంగళవాద్య పురస్సరముగా, పనసపండ్లు, అరటిపండ్లగెల, మిరియాలు, జీలకర్ర, శొంఠి, గుమ్మడిపండు, చీర, రవికెలబట్ట ఇవ్వవలెను.

ప్రస్తుతము హోమములు పూర్తిఅయినపిమ్మట వధువుచేత వధువు తల్లికి చీర, రవికెలబట్ట ఇచ్చి, శొంఠి, మిరియాలు, జీలకర్ర తల్లిచీరచెంగులో వేయించుచున్నారు.



కొట్నాలు



ఐదవరోజున తెల్లవారుజామున రెండుబుట్టలతోధాన్యమును వధూవరులముందుఉంచి ముత్తయిదువులువడ్లుదంచి ఆపూకనువధూవరుల శిరస్సుపై పడునట్లు పళ్ళెములతోచెరుగుదురు. తరువాతవధూవరుల తలలకు చమురుపెట్టి అభ్యంగనస్నానము (తలంటు) చేయించవలెను. మధుపర్కములను చాకలికివేసి శీఘ్రముగా ఆరవేసి తెచ్చునటుల ఏర్పాటుచేయవలెను.

అభ్యంగనస్నానమైన తరువాత వధూవరులు నూతనవస్త్రములను ధరించి ప్రాతరౌపాసనము చేసి **అగ్నేనయేత్యాది** ప్రదక్షిణ నమస్కారములను చేయవలెను.

పైతంతు ఒకేరోజుజరుగు పెళ్ళిలోజరుపుటలేదు.



అలకపాన్పు


తరువాత విడిదికివెళ్ళి ఆరనిచ్చితెచ్చిన మధుపర్కములను వధూవరులు ధరించి మంచముపైన కొత్తదుప్పటినివేసి అలుకసాగించవలెను. ఈఅలుక సమయములో అల్లుడుకోరినకానుక మామగారుఇచ్చుటఆచారము.

తరువాత వరుడు తనతోడల్లునకు **మరదలుమాడకట్నము** ఈయవలెను.

ప్రస్తుతము అలుకపాన్పు పెళ్ళిపీటలమీదనేదుప్పటివేసి, జరుపుచున్నారు.

నాకబలిః

నాకబలి పుష్పరాకృతి రంగవల్లిక పటము



వివాహముజరిగిన ఐదవరోజు ఉదయమున అభ్యంగన స్నానమైన పిదపవధూవరులు నిత్యౌపాసనహెూమమును చేయవలెను. పిమ్మట ముత్తయిదువులు నాలుగుఅడుగులు చదరముఉండునట్లు భూమినిగోమయముతో అలుకవలెను. దానిపై చతురస్రముగా నాకబలిముగ్గును పుష్కరాకారముగా నలుపు, తెలుపు, ఎరుపు, పసుపు, ఆకుపచ్చరంగులు కలిపిన బియ్యపుపిండితో పటములో చూపిన విధముగా రంగవల్లినిపెట్టవలెను.

అథాతో నాకబలిం విధింవ్యాఖ్యాస్యామః ॥ చతుర్థ(శేష) హెూమా నన్తరం పఞ్చమేఽ హని అభ్యఙ్గస్నానంకృత్వా। తతఃనిత్యోపాసన హెూమా నన్తరం హస్తద్వయమాత్ర ప్రమాణేన భూమిం గోమయేనానులిప్య। పఞ్చ వర్ణతన్దులచూర్ణైః చతురస్రం పుష్కరాకారం లిఖిత్వా ॥

ఆముగ్గుమధ్యలో రెండుఏనుగులను ఒకదానికొకటి ఎదురెదురుగా ఉండునట్లులిఖించి, దక్షిణమునగలఏనుగునుఉప్పుతోను, ఉత్తరమునగలఏను గునుపప్పుతోను, అలంకరించవలెను. దక్షిణమునగలఏనుగుపైఇంద్రాణిని, ఉత్తరమునగల ఏనుగుపై గౌరీదేవిని ఆవాహనము చేయవలెను.

పుష్కరమధ్యే దక్షిణోత్తరయోర్లవణ ఖల్వైర్గజౌ లిఖిత్వా।
దక్షిణతః ఇన్ద్రాణీం తదుత్తరతో గౌరీంచ ప్రతిష్ఠాప్య॥

ఆఏనుగులతూర్పుభాగమున ఉదకముతోనింపిన రెండుపెద్ద కలశలను ఉంచవలెను, తూర్పునుండిమొదలుగా నాలుగుదిక్కులానాలుగు నాకబలిమట్టి పాత్రలనుఉంచవలెను. బ్రహ్మగారుదారముతో తొమ్మిదిపోచలుఉండునట్లు ఈశాన్యమునఆరంభించి ఈశాన్యమునసమాప్తి అగునట్లు కలశములపైనుండి దారము చుట్టవలెను. ముగ్గుకుతూర్పున కత్తినిఉంచవలెను. నాకబలిముగ్గునే **ప్రోలు** అందురు. ఇట్లు ప్రోలును ముత్తయిదువులుముందుగా సిద్ధముచేసి ఉంచవలెను.

జలపూర్ణ కలశద్వయం ప్రాగ్భాగే నిధాయ। ఈశాన్యాదిచతుష్కోణేషు చతురః కలశాన్ సంస్థాప్య। ఈశానాదారభ్య ఈశానాన్తం నవసంఖ్యాకై స్తన్తుభి ర్వేష్టయిత్వా। ప్రాగాది చతుర్దిక్షు నాకబలి మృణ్మయపాత్రాణి నిధాయ। ఆయుధం ప్రాగ్భాగేనిధాయ ॥

<u>రంగవల్లి ప్రదక్షిణమ్</u>

సిద్ధపరచినప్రోలువద్దకు ముప్పదిమూడుదీపములను రెండుపళ్ళెముల

లోసర్ది వాటినిఇద్దరిద్దరు ముత్తయిదువలుపట్టుకొనినడచుచుండగా వారికంటే ముందుగా ఒకపెద్దముత్తయిదువ నీళ్ళబిందెనుపట్టుకొని, నడచుచుండగా బంధుగణ ములతోసహా వధూవరులనువెంటబెట్టుకొని పురోహితులు మమాగ్నే అనువాక మునుచెప్పుచూ పుష్కరాకారముగాఉన్న ఆప్రోలును సమీపించి, ఆప్రోలుచుట్టూ మూడుమార్లు ప్రదక్షిణము చేయవలెను.

తతః సువాసిన్యౌ త్రయస్త్రింశద్దీప సహిత పాత్రద్వయం గృహీత్వా।
తత్పురతో వృద్ధసువాసిన్యా ఉదకుంభంగ్రాహయిత్వా॥
అనన్తరం దంపతీ,పురోహిత,బన్ధుగణైస్సహ రఙ్గవల్లీసమీపంగత్వా।
మమాగ్నే ఇత్యనువాకేన రఙ్గవల్యాః పరితస్త్రిః ప్రదక్షిణంకృత్వా ॥

ముత్తయిదువులు ముగ్గుకునాలుగుమూలలా ఈశానాదిగానాలుగు కోణములయందున్న కలశలచుట్టుఉన్న ఎనిమిదిగళ్ళలో ఎనిమిదిదీపముల చొప్పున దీపములనుఉంచి మిగిలినఒకదీపమును ప్రోలుమధ్యనఉంచవలెను. ముప్పదిమూడుదీపములవద్ద ముప్పదిమూడుకోట్లదేవతలనుఉద్దేశించి, అన్న కబళములనుఉంచి, వసంతోదకమును విడువవలెను.

కోణేషు దీపాన్నిధాయ। చతుర్దిక్షు ఇన్ద్రాది త్రయస్త్రింశత్కోటి నాకదేవతాభ్యో బలిం వసంతోదక పురస్సరం విసృజేత్ ॥

<u>అర్ఘ్యప్రదానమ్</u>

పిమ్మట దంపతులుఇరువురూ ప్రోలుకుపడమరదిక్కున తూర్పుముఖము గా నిలచి క్రిందిమంత్రముచెప్పిముప్పదిమూడుకోట్ల నాకదేవతలకు వసంతము తో కూడినఅర్ఘ్యమును ప్రోలునందుమూడుమార్లువిడువవలెను. పిమ్మట దంపతులు కాళ్ళు, చేతులుకడుగుకొనవలెను.

నాకదేవతాభ్యః వసన్తోదకేన అర్ఘ్యందద్యాత్॥ (పాణీపాదౌప్రక్షాళ్య॥)

అగ్నిర్దేవతా వాతోదేవతా సూర్యోదేవతా చన్ద్రమాదేవతా వసవోదేవతా రుద్రాదేవతాఽఽదిత్యాదేవతా విశ్వేదేవాదేవతా మరుతోదేవతా బృహస్పతి ర్దేవతేన్ద్రోదేవతా వరుణోదేవతా మూర్ధాఽసిరాడ్ధ్రువాఽసి ధరుణా యన్త్ర్యసి యమిత్రీషేత్వోర్జేత్వా కృష్యైత్వా క్షేమాయత్వా యన్త్రీరాడ్ధ్రువాసి ధరణీ ధర్త్ర్యసి ధరిత్ర్యాయుషేత్వా వర్చసేత్వౌజసేత్వా బలాయత్వా ॥ఇన్ద్రాది త్రయస్త్రింశత్కోటి నాకదేవతాభ్యోనమః ఇదమర్ఘ్యంసమర్పయామి॥

పుష్కర ప్రవేశమ్

తూర్పునఉంచినకత్తిని వరుడుచేతితోపట్టుకొని ప్రోలునకుపడమరకు వచ్చి, తూర్పుముఖముగానిలచి, కలశములకుచుట్టిన పశ్చిమభాగమునగల దారమునుకత్తితోకోసి, వధూవరులుఇరువురూ ముగ్గుమధ్యలోనికి ప్రవేశించవలెను.

సూ ॥ వరః ఆయుధం గృహీత్వా । పశ్చిమతన్తూ నాయుధేన ఛిత్వా । పుష్కరం ప్రవిశ్య ॥

దంపతులిరువురూప్రోలునందు పెండ్లిపీటపైనతూర్పుముఖముగా కూర్చుని, నల్లపూసలుగుచ్చిన కుత్తిగంటుకు, నీలలోహిత గౌరీపూజను చేయవలెను. నివేదనకాలమందు కుసలాన్నము(పులగము)నివేదన చేయవలెను.

ప్రాఙ్ముఖస్సన్ రంగవల్ల్యోపర్యుపవిశ్య। నీలలో ం కుర్యాత్ ॥ నైవేద్యకాలే కుసలాన్నం నివేదయామి ॥

నీలలోహిత ధారణమ్

ప్రాణానాయమ్య....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మమవివాహాఙ్గత్వేన

సత్సంతాన దీర్ఘ సౌమఙ్గల్య సిద్ధ్యర్థం నీలలోహిత గౌరీపూజనంచ కరిష్యే॥

నీలలోహిత గౌరీదేవతాభ్యోనమఃధ్యానావాహనాది షోడశోపచారైరభ్యర్చ్య । వధూకంఠేసువర్ణ రత్న గ్రథిత నీలలోహితసూత్రం బధ్నీయాత్॥

పూజచేసినతరువాత వరుడుక్రిందిమంత్రముచెప్పి, వధువువైపుతిరిగి నల్లపూసల కుత్తిగంటును వధువు కంఠమందు కట్టవలెను.

నీలలోహితే భవతః కృత్యాసక్తి ర్వ్యజ్యతే ।
ఏధన్తే ఽస్యా జ్ఞాతయః పతిర్బన్ధేషు బధ్యతే ॥

పిమ్మట క్రిందివాక్యమునుపలికి, పెద్దలు వధూవరుల శిరస్సులపై అక్షతలు వేయవలెను.

నీలలోహితధారణ ముహూర్తస్సుముహూర్తో ఽస్తు ॥

నీలలోహితధారణసమయమందు వధూవరులకు వారివారిఅత్తవారు పట్టు వస్త్రములను ఈయవలెను. పిమ్మట వధూవరులు ఇరువురూ బ్రాహ్మణులకూ, సువాసినీస్త్రీలకూ దక్షిణతాంబూలసహితముగా ఫలదానములను ఈయవలెను.

సత్సంతాన సౌభాగ్య ఫలావాప్త్యర్థం ఫలప్రదానంచ కరిష్యే ॥
బ్రాహ్మణేభ్యః సువాసినీభ్యశ్చ ఫలాదికందత్వా ॥

పిమ్మటవధూవరులుఇరువురూ క్రిందిశ్లోకముచెప్పి ఇంద్రాణీదేవికి నమస్కరించి ముత్తయిదువుల, బ్రాహ్మణుల ఆశీస్సులు పొందవలెను.

ఇన్ద్రాణీం నమస్కృత్య ॥ ఆశిషో గృహ్ణీయాత్ ॥

శ్లో॥ దేవీంద్రాణి నమస్తుభ్యం దేవేన్ద్ర ప్రియభామినీ ।
ఐశ్వర్యం ధనమారోగ్యం పుత్రలాభఞ్చదేహిమే ॥ ఇతిసంప్రార్థ్య॥

తరువాత దక్షిణమునఉన్నఏనుగుపైన వధువూ, ఉత్తరమువైపు ఉన్న

ఏనుగుపైన వరుడూకూర్చుండి క్రిందిమంత్రముజపించవలెను.

అథ దక్షిణగజస్యోపరివధూః ఉత్తరగజస్యోపరి వరశ్చోపవిశ్య ॥

ఇన్ద్రాయరాజ్ఞే సూకరో వరుణాయరాజ్ఞే కృష్ణోయమాయరాజ్ఞ ఋశ్య ఋషభాయ రాజ్ఞే గవయ శ్శార్దూలాయరాజ్ఞే గౌరః పురుషరాజాయ మర్కటః క్షిప్రశ్యేనస్య వర్తికా నీలజ్గోః క్రిమిస్సోమస్య రాజ్ఞఃకులుజ్గ స్సిన్ధోశ్శిగ్ంశు మారోహి మవతోహస్తీ ॥ ఇతిజపిత్వా ॥

దేవింపులు

తరువాత వధూవరులు యథాప్రకారముగా పెళ్ళిపీటలపై కూర్చుండవలెను. బ్రహ్మగారు వరునివద్దనుండి బంగారు ఉంగరమును, వధువు వద్దనుండి వెండిచుట్టును తీసుకొని, ఆరెండింటినీ వధూవరులకు ఎదురుగాఉన్న రెండు నీళ్ళబిందెలలో ఒకదానియందుఉంచి దంపతులిద్దరినీ వారిచేతికి అందిన వస్తువును ఒకమారుగా తీయమనవలెను. ఆతీసిన వస్తువులను బ్రహ్మగారు పుచ్చుకొని క్రింది చెప్పబోవు మంత్రములచేత, ఆవస్తువులకు అంటిన ఉదకమును దంపతులపై చల్లవలెను. ఇట్లు మూడుమార్లు చేయవలెను.

ఇయంవై రజతా। అసౌహరిణీ। యద్రుక్మో భవతః। ఆభ్యామేవైన ముభయతః పరిగృహ్ణాతి। వరుణస్యవా అభిషిచ్య మానస్యాపః। ఇన్ద్రియం వీర్యం నిరఘ్నన్। తథ్సువర్ణగ్ం హిరణ్యమభవత్। యద్రుక్మ మన్తర్దధాతి। ఇన్ద్రియస్య వీర్యస్యాని ర్ఘాతాయ । శతమానోభవతి శతక్షరః । శతాయుః పురుష శ్శతేన్ద్రియః। ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి । ఆయుర్వై హిరణ్యమ్। ఆయుష్యా ఏవైన మభ్యతిక్షరన్తి। తేజోవై హిరణ్యమ్। తేజస్యా ఏవైన మభ్యతి క్షరన్తి।

వర్చోవై హిరణ్యమ్। వర్చస్యాఏవైన మభ్యతిక్షరన్తి। శతమానంభవతి శతాయుః పురుషశ్శతేన్ద్రియ ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి ॥

ఉయ్యాల వేడుక

కొత్తచీరను ఉయ్యాలగాముడివేసి దానియందు ఒకబొమ్మను పరుండబెట్టి ఆడపడచు ఆఉయ్యాలలో వసంతము పోసి, ఆవసంతము వధూవరుల ఇరువురి శిరస్సులపైపడునట్లు ఉయ్యాలఊపవలెను. పిమ్మట బొమ్మనువధువుకుఇవ్వగా ఆమె పూజచేసుకొనుచున్నాను అనిచెప్పి వరుని ఎత్తుకొమ్మని వరునకు బొమ్మను ఈయవలెను. వరుడు జపముచేసుకొనవలెననిచెప్పి వధువును ఎత్తుకొమ్మని బొమ్మను వధువకు ఈయవలెను. ఇట్లు మరొక రెండుమార్లు చేసిన పిమ్మట, ఆఉయ్యాలచీర, జాకెట్టు, బొమ్మ వధువుఆడపడుచుకు ఈయవలెను.

మిథున విడియములు

వధూవరులు క్రిందిమంత్రము చెప్పచూ దంపతులకు ఫలదక్షిణ తాంబూలములను ఈయవలెను.

తతోన దేతాన్ ద్వన్ద్వమిన్ద్రేణ దేవతాశ్శస్యన్తే। ద్వన్ద్వంవై మిథునం తస్మాద్ద్వన్ద్వాన్మిథునం ప్రజాయతే। ప్రజాత్యైప్రజాయతే । ప్రజయా పశుభి ర్యఏవంవేద ॥

దండాడింపు

పూర్వకాలము బాల్యములోనే వివాహములు చేసెడివారు. వధూవరులను వారితరపు పెద్దలుఎత్తుకొని, వధూవరులచేత ఒకరిపైఒకరికి రంగులు జల్లించెడివారు. బంధుగణము కూడా వేడుకగా ఒకరిపై ఒకరు రంగులుచల్లుకొనెడివారు. ఇదియే **దండాడింపు.**

ప్రస్తుతము పెళ్లిపీటలమీదనే వధూవరులచే పరస్పరమురంగులు చల్లించుట పానకమునుత్రాగించుట, తాంబూలముతినిపించుట, చేయుచున్నారు.

అప్పగింతలు

బ్రహ్మగారు వధూవరులకుకట్టిన బ్రహ్మముడినివిప్పి వరుని పశ్చిమ ముఖముగా వధువుకు ఎదురుగా కూర్చుండబెట్టవలెను. వధువుకు కుడివైపున కన్యాదాతలు కూర్చుండి, కొత్తపళ్ళెములో పాలుపోసి, వధువు రెండు చేతులనూ బోర్లించి, పాలలో తడిపి, వరుని దోసిలియందు మూడుమార్లు అద్దవలెను. దీనినే అప్పగించుటఅందురు. పిమ్మట వరునికుటుంబమువారికి ఇట్లే అప్పగించి, అప్పగించినవారందరికీ కన్యాదాత తనశక్త్యానుసారము నూతనవస్త్రములను ఈయవలెను.

అభీనమన్త్రః

శ్లో॥ అష్టవర్షా భవేత్కన్యా పుత్రవత్పాలితామయా ।

ఇదానీం తవదాస్యామి దత్తాస్నేహేన పాల్యతామ్॥

తవ పుత్రస్య, తవచభ్రాతుః, తవపౌత్రస్య.

అని సందర్భానుసారముగా అప్పగించవలెను.

అప్పగించిన పిమ్మటవధువును స్వల్పముగాభుజింపచేసి, వధువుకు ఒక కొత్తచీరయందు బియ్యమును కందదుంపను వెండిగిన్నెను ఉంచి, ముడివేసి, ఆచీరను వధువునడుముకు వడికట్టు కట్టవలెను. కాళ్ళుకడుగు పళ్ళెమునందు వడికట్టుమూట ఉండునటుల వధువును పట్టుకొనమని చెప్పి వధూవరులిద్దరినీ, ఆడపెళ్ళివారు సాగనంపవలెను.

విడిది గృహప్రవేశమ్

పిమ్మట వధూవరులుఇరువురూ బంధుగణముతోసహా మంగళ వాద్యములతో విడిదిగృహములోప్రవేశించి, వధువుకుకట్టిన వడికట్టునుఆడపడచుచేత విప్పించి, దంపతులుఇరువురూవిఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, గౌరీపూజ, కంకణవిమోచన, బ్రహ్మసత్కారములనుచేసి, బ్రాహ్మణఆశీర్వాదముపొంది, మంగళహారతితీసుకొని, పీటలపైనుండిలేచి, పెద్దలందరికీనమస్కరించి, వారిఆశీస్సులు పొందవలెను.

ప్రాణానాయమ్య.... శ్రీపరమేశ్వరప్రీత్యర్థం వివాహాఙ్గత్వేన నూతన వధూగృహప్రవేశాఖ్యం కర్మకరిష్యమాణస్తదఙ్గత్వేన తదాదౌశుద్ధ్యర్థం వృద్ధ్యర్థం శాన్త్యర్థ మభ్యుదయార్థంచమహాజనైస్సహ స్వస్తిపుణ్యాహవాచనం కరిష్యే। ఆదౌనిర్విఘ్న పరిసమాప్త్యర్థంశ్రీమహాగణపతి పూజాం కరిష్యే॥ గణపతి పూజాం కృత్వా। పుణ్యాహం వాచయిత్వా॥

ప్రాణానాయమ్య....ప్రీత్యర్థం నూతనవధూ గృహప్రవేశాఙ్గత్వేన గౌరీపూజాంకరిష్యే॥ గౌరీపూజాం కృత్వా॥ తతఃకంకణ విమోచనం కుర్యాత్॥

కంకతోన కంకతోథో సతీన కంకతః।

ద్వావితి ప్లుషీ ఇతిన్య ం అదృష్టా అలిప్సత ॥


శ్లో॥ కంకణం మోచయామ్యద్య రక్షాన్తున కదాచన ।

మయి రక్షాంస్థిరాం బధ్వా దేవత్వం గచ్ఛ కంకణ ॥

కంకణ విమోచన ముహూర్తస్సుముహూర్తో ఽస్తు ॥

వివాహప్రకరణం సమాప్తమ్

పరిశిష్టమ్



అక్షర స్వీకారమ్

శిశువుకుఐద(మూడ)వసంవత్సరము ప్రవేశించినపిమ్మట ఉత్తరాయణములో శుభదినమున శుభలగ్నమందు అక్షరస్వీకారము జరుపవలెను.

సూ॥ జన్మనోఽ ధిపంచమేవర్షే ఉత్తరాయణకాలే శుభదినే శుభేలగ్నే అక్షరస్వీకారం కారయిత్వా ॥

యజమాని భార్యాపుత్ర/పుత్రికతోకూడి తూర్పుముఖముగా కూర్చుండి, ఆచమన, ప్రాణాయామములను చేసి, దేశకాలములను ఉచ్చరించి అక్షరస్వీకారముకైసంకల్పించి, విఘ్నేశ్వరపూజచేయవలెను.

ఆచమ్య॥ ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మమ కుమారస్య / కుమార్యాః ఆయుష్యాభివృద్ధ్యర్థం అక్షరస్వీకారాఖ్యేకర్మణి ఆదౌ నిర్విఘ్నపరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతిపూజాంకరిష్యే ॥

గణపతిపూజాంకృత్వా ॥

మరల ప్రాణాయామముచేసి, సరస్వతీపూజకుసంకల్పించి, పలక, బలపములను పసుసు, కుంకుమలతోఅలంకరించి, బాల/బాలికచే సరస్వతీపూజ చేయించి, నివేదనకాలమున అటుకులు, శెనగపప్పు, బెల్లము, కొబ్బరిముక్కలు కలిపిన పప్పుబెల్లములను నివేదనచేయవలెను.

ప్రాణానాయమ్య.....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మమకుమారస్య/కుమార్యాః ఆయుష్యాభివృద్ధ్యర్థం అక్షరస్వీకారాఖ్యం కర్మకరిష్యే ॥

తదంగ సరస్వతీపూజాంకరిష్యే ॥

ప్రణోదేవీ సరస్వతీ వాజేభిర్వాజినీవతి । ధీనామవిత్ర్యవత్ ॥

లేఖనఫలకే సరస్వతీం సాంగాం సాయుధాం సవాహనాం సశక్తి పతిపుత్ర పరివారసమేతాం సరస్వతీమావాహయామి స్థాపయామి పూజయామి ॥ సరస్వతీదేవ్యైనమః ధ్యానావాహనాదిషోడశోపచారైరభ్యర్చ్య॥ నైవేద్యకాలే గుడసహిత పృథుక, చణకసూప, నారికేళ మిశ్రమంనివేదనం సమర్పయామి ॥

పిమ్మటసరస్వతీ ప్రార్థనచేయించి, అక్షరస్వీకారము చేయించవలెను.

పూజాన్తే సరస్వతీప్రార్థనం కుర్యాత్ ॥

శ్లో ॥ సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే సదా ॥
పద్మపత్ర విశాలాక్షి పద్మకేసర వర్ణనీ ।
నిత్యం పద్మాలయాదేవీ సామాం పాతు సరస్వతీ ॥

పద్యము : తొండమునేకదంతమున్ దోరపుబొజ్జయు వామహస్తమున్
మెండుగమ్రోయుగజ్జెలు మెల్లనిచూపులు మందహాసమున్ ।
కోరినవిద్యలకెల్ల నొజ్జయైనట్టి ఓయిగణాధిపా నీకు మ్రొక్కెదన్ ॥

తల్లీ నిన్నుతలంచి పుస్తకము చేతన్పూనితిన్ ।
నీవునాయుల్లంబందున నిల్చి జృంభణముగానుక్తుల్ ।
సుశబ్దంబు శోభిల్లంబల్కుమి నాదువాక్కునన్ సంప్రీతిన్ ।
జగన్మోహిని పుల్లాబ్జాక్షి భగవతీ భారతీ నిశ్శేష జాడ్యాపహే ॥ ఇతి సరస్వతీం సంప్రార్థ్య ॥ సుముహూర్తకాలే అక్షరస్వీకారం కుర్యాత్ ॥

అక్షరస్వీకార మంత్రః

పిమ్మట క్రిందివాక్యము పలకపైవ్రాసి సుముహూర్తకాలమున బాల/బాలిక చే మూడుమార్లు దిద్దించవలెను. ఆశీర్వచనము జరిగించవలెను. పిమ్మట ఇతర బాల/బాలికలకు పలక, బలపములను, పప్పుబెల్లములను పంచవలెను.

ఓం నమశ్శివాయః సిద్ధం నమః ॥

ఇతి ఫలకే లిఖిత్వా ॥ త్రివార మభ్యాసం కుర్యాత్ ॥ అనంతరం ఆశీర్వచనం కుర్యాత్ ॥ బాలబాలికేభ్యః లేఖినీఫలకానిచ పూర్వనివేదిత ప్రసాదానిచ దత్వా ॥



దత్తపుత్ర స్వీకారః



జనకతండ్రి చేయవలసిన పుత్రదానక్రమము

దాత పుత్రదానముఇచ్చునపుడు దానముఇచ్చుదంపతులు పుత్రసహిత ముగా ఫలదక్షిణతాంబూలములతో పీటలపైతూర్పుముఖముగా కూర్చుండి, ముందుగావిఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనములనుచేసి పుత్రదానము చేయుటకు మరల సంకల్పించవలెను.

పుత్రదాతా ఆచమ్య॥ ప్రాణానాయమ్య .... శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం మమపితౄణాం శాశ్వతపుణ్యలోక ఫలావాప్తి ద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం పుత్రదానాఖ్యం కర్మకరిష్యమాణస్తదఙ్గత్వేన తదాదౌశుద్ధ్యర్థంవృద్ధ్యర్థంశాస్త్రార్థ మభ్యుదయార్థంచ మహాజనైస్సహస్వస్తిపుణ్యాహవాచనం కరిష్యే॥ ఆదౌనిర్వి ఘ్న పరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతిపూజాం కరిష్యే॥

గణపతిపూజాంకృత్వా। పుణ్యాహంవాచయిత్వా।

పునఃప్రాణానాయమ్య....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మమపితౄణాశాశ్వ తపుణ్యలోకఫలావాప్తిద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం పుత్రదానాఖ్యంకర్మ కరిష్యే ॥

పుత్ర స్వీకరణమ్

ప్రతిగ్రహీత (దత్తతతండ్రి) చేయు పుత్రస్వీకార క్రమము

పుత్రదానముపుచ్చుకొనుదంపతులు ఫలదక్షిణతాంబూలములతో పుత్ర దాతల ఎడమప్రక్కనపీటలపై తూర్పుముఖముగా కూర్చుండి, ముందుగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనములనుచేయవలెను.

పుత్రప్రతిగ్రహణవిధిః- పుత్రప్రతిగ్రహీతా ఆచమ్య॥ ప్రాణానాయమ్య .... శ్రీపరమేశ్వరప్రీత్యర్థం మమపితౄణాం శాశ్వతపుణ్యలోక ఫలావాప్తి ద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం అపుత్రస్యమేపుత్రత్వసిద్ధ్యర్థం పుత్రస్వీకరణాఖ్యంకర్మ కరిష్యమాణ స్తదఙ్గత్వేన తదాదౌశుద్ధ్యర్థంవృద్ధ్యర్థం శాన్త్యర్థమభ్యుదయార్థంచ మహాజనైస్సహ స్వస్తిపుణ్యాహవాచనంకరిష్యే॥

ఆదౌనిర్విఘ్న పరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతిపూజాంకరిష్యే॥

గణపతిపూజాంకృత్వా। పుణ్యాహంవాచయిత్వా ॥

పుత్రదానమ్

పిమ్మట మరల పుత్రప్రతిగ్రహణమునకు సంకల్పించి, పుత్రదాతలకు ఎదురుగా పశ్చిమముఖముగా కూర్చుండి, క్రిందివిధముగా దాతనుఅడుగవలెను.

ఆచమ్య॥ ప్రాణానాయమ్య....శ్రీపరమేశ్వరప్రీత్యర్థం అపుత్రస్యమే పుత్రత్వసిద్ధ్యర్థం పుత్రస్వీకరణంకరిష్యే ॥

శ్లో॥ తవబీజ సముత్పన్నం సర్వాలంకార సంయుతమ్ ।
ఐహికా ముష్మికార్థాయ పుత్రందేహి వరంమమ ॥

పిమ్మట పుత్రదాత క్రింది విధముగా పలుకవలెను.

శ్లో॥ మమబీజ సముత్పన్నం సర్వాలంకార సంయుతమ్ ।
ఐహికా ముష్మికార్థాయ తుభ్యందత్తో మయాసుతః ॥

శ్లో॥ ఇంద్రాగ్నీ యమనైర్ఋత్యౌ వరుణావ నిల యక్షరాట్ ।
ఈశానో బ్రహ్మ విష్ణూచ సాక్షిణో భాస్కరాదయః ॥

శ్లో॥ విశ్వంభర స్సర్వభూతా స్సాక్షిణ్య స్సర్వదేవతాః ।
ఇమంపుత్రం ప్రదాస్యామి పితౄణాం తారణాయావై ॥

పిమ్మట పుత్రదాత క్రిందివాక్యముపలికి, అక్షతోదకములు ప్రతిగ్రహీత చేతియందు విడువవలెను.

